

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 271 పేజీలు: 12 వెల: 8.00


## వాయు కాలుష్యానికి 17 లక్షలమంది బలి

9లో

## భారత్‌కు మూడు గిన్నిస్ రికార్డులు

ప్రపంచ పర్యాటకంలో

# ఎపిని నిలబెడతాం



## 4 నుంచి 6 దాకా లండన్‌లో మంత్రి దుర్గేష్ పర్యటన

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ పర్యాటక యవనికపై ఏపీని నిలబెడుతామని మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రసాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేయడంతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి కందుల దుర్గేష్ నవంబర్ 4 నుండి 6 వరకు లండన్ లో పర్యటించనున్నారు. సుస్థిర పర్యాటక రంగ వృద్ధి, డిజిటలైజేషన్ చేయడం, ఇన్ బౌండ్ టూరిజంను మెరుగుపరిచే ఉద్దేశంతో మూడు రోజులపాటు లండన్ దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)2025 సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా లండన్ లో 30 మంది ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకానికి ప్రమోషన్ కల్పించనున్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, విప్లవాత్మక నిర్ణయాలను వెల్లడించి అక్కడికి వచ్చే ఇన్వెస్టర్లను ఆకర్షించనున్నారు.వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా ఏపీ స్టాల్ ను ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అద్భుతమైన సహజ సిద్ధ ప్రదేశాలు, చరిత్ర, వారసత్వ సంపదను ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిపేలా ప్రచారం చేయనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాల ఛాయాచిత్రాల ప్రదర్శనను ప్రదర్శించనున్నారు. అంతేగాక ఏపీ బృందంతో పాటు ప్రఖ్యాత స్టేక్ హోల్డర్స్ ను, ట్రావెల్ ఆపరేటర్లను తీసుకెళ్లనున్నారు. అక్కడికి వచ్చే ప్రతినిధులకు కూచిపూడి నృత్యంతో స్వాగతం పలికి, అరకు కాఫీని, ఆంధ్రా ఫేమస్ పూతరేకుల రుచి చూపించడంతో పాటు జీఐ ట్యాగ్ పొందిన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలను బహుమతిగా అందించనున్నారు. లండన్ పర్యటనలో భాగంగా పలు దేశాల్లో పర్యాటక రంగం ఎలా అభివృద్ధి చెందుతున్నదో అధ్యయనం చేసి ఏపీ పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఏపీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి >>2

## ఆలయంలో విషాదం

### మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం

2లో

కేంద్రసాయం రూ.2లక్షలు

క్షతగాత్రులకు రూ.3 లక్షలు

నిర్మాణ లోపాలు, నిర్వాహకుల వైఫల్యమే కారణం: మంత్రి లోకేష్



శనివారం కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట జరిగిన దృశ్యం



ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి లోకేష్

# తొక్కిసలాటలో 9 మంది దుర్మరణం

కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దుర్ఘటన

40మందికి గాయాలు, నలుగురి పరిస్థితి విషమం

క్యూలైన్ రెయిలింగ్ ఊడిపడడమే కారణం!

ఏకాదశి కావడంతో పోటెత్తిన భక్తులు

ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ఘటనా స్థలానికి వెళ్లిన మంత్రులు, లోకేష్, అనిత, శ్రీనివాస్, అచ్చెన్నాయుడు

**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 1 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కాశీబుగ్గలో ఉన్న విజయ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట జరిగింది. 9మంది భక్తులు చనిపోగా పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్ని వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. కార్తీక మాసం, ఏకాదశి శనివారం కావడంతో వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి కావ డంతో వెంకటేశ్వర స్వామి ఆలయానికి భారీగా వచ్చిన భక్తులు తరలి వచ్చారు. అయితే మృతుల >>2



శనివారం కాశీబుగ్గ ఆలయంలో క్యూలైన్ రెయిలింగ్ కూలిపోయిన దృశ్యం

## భిక్షాటన నివారణ చట్టం అమలులోకి

### సమగ్ర పునరావాసం కల్పించేలా చర్యలు

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భిక్షాటన నివారణ (సవరణ) చట్టం-2025అధికారికంగా అమలులోకి వచ్చింది. ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా భిక్షాటనను పూర్తిగా నిషేధించేందుకు ఈ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. వ్యవస్థీకృత భిక్షాటన మాఫియాను గుర్తించి నిర్మూలించడంతో పాటు, సమగ్ర పునరావాసం కల్పించేలా చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టానికి గవర్నర్ అక్టోబర్ 15న ఆమోదముద్ర వేశారు. అక్టోబర్ 27న ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించారు. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ 58ను విడుదల చేశారు. ఈ చట్టం 1959లో ఇప్పటికే ఉన్న భిక్షాటన నివారణ చట్టంకు సవరణలు తీసుకొచ్చి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్చారు. ముఖ్యంగా, పేదలు, వికలాంగులు, మహమ్మారులతో >>2

# మొంథా బాధితులను ఆదుకొంటాం

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు పెన్షన్ అందించేందుకై తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 50,764 కోట్లు ఖర్చు పెట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామంలోశనివారం రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ దేశంలోనే ఒక రికార్డు అని, అతిపెద్ద డీబీటీ కార్యక్రమం అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పెద్ద పీట వేయటంతో పాటు సుప రిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమిని గెలిపించి అధికారం అప్పగించారనీ, అందుకే నిత్యం ప్రజల గురించే మా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రతీ నెలా మీ అందరినీ కలిసేందుకు మీ దగ్గరకే వస్తున్నానని, గత పాల కుల్లా బటన్ నొక్కొచ్చు, పరదాలు కట్టుకుని రావచ్చు, ఇంట్లోనే కూర్చొవచ్చు కానీ, ప్రజల మనిషిని కాబట్టే మీ ఇంటికి వచ్చి మీ దగ్గరకే వచ్చి పెన్షన్ ఇస్తున్నామన్నారు. గతంలో హెలికాప్టర్ లో వచ్చినా కింద చెట్లు నరికేసిన పరిస్థితి ఉండేదన్నారు. ఒక్క పెన్షన్ ఇవ్వడానికే 2.65 లక్షల మంది వాలంటీర్లను పెట్టారనీ, దానికంటే మెరుగ్గా ఇప్పుడు మూడు గంటల్లోనే పెన్షన్ ఇస్తున్నామన్నారు. మొంథా తుపాను వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిందనీ, టెక్నాలజీ సాయంతో ముందస్తుగా హెచ్చరికలు ఇచ్చామన్నారు. తుపాను వల్ల నష్ట పోయిన ప్రతీ ఒక్కరినీ ఆదుకునేందుకు ప్రయత్నిస్తామని, తుపాను వల్ల రూ.5,244 కోట్ల ఆస్తి నష్టం రాష్ట్రంలో జరిగిందన్నారు. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారన్నారు.తనతోపాటు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ లు ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయికి ఎప్పటికప్పుడు ఆదేశాలిచ్చామని, తుపాను వల్ల రూ.5244 కోట్ల మేర నష్టం జరిగిందని సహకారం అందించాలని కేంద్రానికి నివేదిక పంపించామన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం అంతా సమర్థంగా పనిచేసి సేవలు అందిస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంపై నమ్మకంతోనే గూగుల్ సంస్థ విశాఖలో రూ.1.33లక్షలకోట్లతో డేటా సెంటర్ పెడుతోందనీ, గతంలో టీడీపీ ప్రభుత్వంపై విశ్వాసంతోనే కియా >>2

### పింఛన్ల పంపిణిలో దేశంలోనే కొత్త రికార్డు

తుఫాను వల్ల 5,244కోట్ల ఆస్తి నష్టం

కాశీబుగ్గలో తొక్కిసలాట బాధాకరం

సత్యసాయిజిల్లా పర్యటనలో సిఎం చంద్రబాబు




శనివారం శ్రీసత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లి గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు



గృహమంత్రి దక్షిత పురస్కారానికి ఫణిభూషణ్ ఎంపిక

## ఫోరెన్సిక్ అధికారికి కేంద్ర పురస్కారం

**విజయవాడ. నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక 'కేంద్రీయ గృహమంత్రి దక్షిత'పతకం 2025 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఏపీఎఫ్ఎస్ఎల్) డీఎన్ఏ విభాగంలో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న బొమ్మకంటి ఫణిభూషణ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఫణిభూషన్ ను అభినందిస్తూ ఫణిభూషణ్ ఎంపిక రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఆయన అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం "గృహమంత్రి దక్షిత" పతకాన్ని ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఫోరెన్సిక్ విభాగంలో ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక సంస్కరణలు, నిధులు, శాస్త్రీయ పరికరాల లభ్యత, నేరస్థల పరిశీలన, మార్గదర్శకాలు, త్వరితగతిన నేరస్థల సందర్శన, నైపుణ్యసహిత నివేదికలు, దీర్ఘకాలిక జాప్య నివేదికలను తక్షణమే >>2



## నా కుటుంబాన్ని టార్గెట్ చేసిన గత ప్రభుత్వం

### మాజీ సిజెఐ ఎన్వీరమణ సంచలన ఆరోపణలు

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వం తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడిందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ సంచలన వ్యాఖ్యలు చేసారు.ఫ్యామిలీపై క్రిమినల్ కేసులు పెట్టారని ఆరోపించారు. శనివారం వీఐటీ యూనివర్సిటీలో 5వ స్నాతకోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ రమణ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని క్రిమినల్ కేసులు >>2

## రాష్ట్రంలో 21 మంది ఐపిఎస్‌ల బదలీ

2లో




మొంథా ఫైటర్లతో సీఎం చంద్రబాబు నాయుడు

## మొంథా తుఫాన్ ఫైటర్లకు ధన్యవాదాలు

### ఉత్తమ సేవకులను అభినందించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపత్కాలంలో ప్రాణాలకు తెగించి యుద్ధయోధుల్లా తుఫాన్ సహాయక చర్యల్లో పనిచేసిన అధికార యంత్రాంగం,సిబ్బంది సేవలు మరువలేనివన్నారు.ఎదుటి వారిని ఇబ్బందులనుంచి బయటకు తీసుకుని రావాలనే తపన మానవత్వానికి ప్రతిరూపమన్నారు.వారందరితో కలిసి పనిచేసాన్న ఆనందం తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు.మొంథా తుఫాన్‌ను టీమ్ స్పిరిట్‌తో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపైనా ఇదే స్ఫూర్తి కొనసాగించాలన్నారు. సైక్లోన్ మొంథా ఫైటర్ల అభినందన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తాను మంచి సంకల్పంతో చేపట్టే పనికి ఇందరి అండ ఉంటుందని స్వయంగా చూసి ఎంతో సంతోషిస్తున్నా అన్నారు.ప్రకృతి వైపరీత్యాలను మనమంతా కలిసి ఎదుర్కొందమన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మొంథా తుఫాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం అందించారు. ప్రతీ సంక్షోభం మనకు ఒక అవకాశం. ఈసారి తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. ఈ సైక్లోన్ అనుభవాన్ని ముమ్ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయపరుచుకుంటూ ముందుకెళ్తుందనే దానికి ఫలితంగానే మొంథా తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు. ఒకటి రాయలసీమకు కరువు, రెండోది కోస్తాంధ్రకు తుఫాన్లు. సమర్థ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో ఈరోజు రాయలసీమలో కరువు అనేది లేకుండా చేశాం. గతంలో హరికేన్ వచ్చింది...ఉభయ గోదావరి జిల్లాల్లో అప్పుడు వారం నుంచి 10 రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకురాగలిగాం.ఈసారి మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధంచేశాం. వారంతా అద్భుతంగా పనిచేశారు. వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం,రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్,నార్మల్సీ ఇలా 5 పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించాం. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశాం అని ముఖ్యమంత్రి అన్నారు.

# తిరుమలలో కొనుగోళ్ల కుంభకోణం

విజిలెన్స్‌వింగ్ ఎవిఎస్‌ఒపై బదిలీవేటు

శాలువాలతో కదులుతున్న అవినీతి డొంక

కొందరు అధికారులపైనా చర్యలు?



**తిరుమల,నవంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో నిజాయితీతో,భక్తిభావంతో విధులు నిర్వహించాల్సిన కొందరు అధికారులు కమీషన్ల కోసం కక్కుర్తిపడి పలు రకాలుగా దేవుని ఆదాయాన్ని అప్పనంగా అందినకాడికి దోచేయడం ఇప్పుడు పెద్దదుమారం రేపుతోంది. ఏకంగా టిటిడిలో కొనుగోళ్ళలో 50కోట్ల రూపాయలు మేరకు అవినీతి జరిగిందనే ఉదంతం ఇటీవల టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలో ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆధారాలతో అధికారులను అడగడం సంచలనంగా మారింది. టిటిడి కొనుగోళ్ళ విభాగంలో గత ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు అక్రమాలకు పాల్పడి ఏకంగా శాలువాలను ఒక్కక్కటి 350 రూపాయల వరకు ధర ఉండగా 1,300 రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారనే వివరాల రికార్డులు పరిశీలించారు. వాటిని ధర్మకర్తలమండలి సమక్షంలో చర్చించడంతో ఇప్పుడు అవినీతి ఏమేరకు జరిగిందనేది సర్వత్రా టిటిడి వర్గాల్లో భయపెడుతోంది. కొనుగోళ్ల విభాగంలో భారీగా అవినీతి అక్రమాలు జరిగినట్లు గుర్తించామని, దీనిపై విచారణ చేపడుతున్నట్లు గత మంగళవారం ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియాకు వెల్లడించారు. శనివారం ఈ అక్రమాల డొంకలో ఏకంగా ఉద్యోగుల నుండి మామూళ్ళు డిమాండ్ చేశారనే ఆరోపణలపై తిరుపతిలోని విజిలెన్స్ వింగ్ ఏవిఎస్ఒ కళావతిపై బదిలీ వేటు వేశారు. ఆమెను టిటిడి నుండి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె మాతృసంస్థలో డిజి వద్ద రిపోర్ట్ చేసుకోవాలని అందులో పేర్కొన్నారు. టిటిడిలో దేవుని సొమ్ముకు కాపలాదారులుగా ఉండాల్సిన నిఘాభద్రత విభాగం అధికారులు అక్రమార్కుల నుండి మామూళ్ళు డిమాండ్ చేయడం గుప్పుమనింది. అవినీతికి పాల్పడిన ఉద్యోగుల నుండి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఇప్పటికే బోర్డుకు చేరడంతో తాజాగా వింగ్ ఏవిఎస్ఒ బదిలీ అనివార్యమైంది. కంచే చేనుమేసిన చందంగా అక్రమాలను,అవినీతిని కట్టడిచేసి ఉద్యోగులపై చర్యలకు సిఫార్సు చేయాల్సిన విజిలెన్స్ వింగ్ ఏవిఎస్ఒ అక్రమాలకు పాల్పడటం టిటిడి అధికారులకు మింగుడుపడలేదు.పైగా ముక్కుసూటితనంతో, నిక్కచ్చిగా నిర్మొహమాటంగా మాట్లాడే టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ కొనుగోళ్ళకమిటీ అవినీతిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహంచెందారు. ఇప్పుడు తొలివికెట్‌గా వింగ్ ఏవిఎస్ ఒపై బదిలీ వేటువేశారు. మరీ సోమవారం(రేపు)ఈ కమిటీలో >>2

# నేడు నింగిలోకి జిశాట్-7ఆర్

### ఆదివారం సాయంత్రం గం.5.26కు ముహూర్తం

**సూళ్లూరుపేట, నవంబరు 1 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం అంతరిక్ష రంగంలో మరో చారిత్రాత్మకమైన ఘట్టానికి సిద్ధమైంది. అత్యంత బరువైన ఉపగ్రహాలను అవలీలగా కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం ఉన్న ఎల్‌విఎం3-ఎం5 రాకెట్ ద్వారా జిశాట్-7ఆర్ (సిఎంఎస్03) ఉపగ్రహాన్ని నింగిలోకి పంపనున్నారు. ఇందుకు సంబంధించి శనివారం సాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. 24 గంటల పాటు ఈ కౌంట్‌డౌన్ కొనసాగుతుంది. భారత భూభాగంలో విస్తృత సముద్ర ప్రాంతాల్లో పరిశోధన సమాచారం. సైనిక అవసరాలకోసం >>2

2-11pg2exHMNWJQE 2_2-11pg2exHMNWJQE.qxd 02/Nov/25 12:29 AM Page 1





శనివారం కాశీబుగ్గ ఆలయ దుర్ఘటనపై ఆరా తీస్తున్న పోలీసులు, చిత్రంలో మంత్రి శ్రీనివాస్



శనివారం ఆలయంలో పరిశీలిస్తున్న మంత్రులు రామ్మోహన్ నాయుడు, లోకేష్, అనిత తదితరులు



క్షతగాత్రులను అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

# తొక్కిసలాటలో 9 మంది మృతి

>> సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఏకాదశి కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా వచ్చారని స్థానికులు చెబుతున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసి క్యూలైన్లకు సంబంధించిన రెయిలింగ్ ఊడి పడటంతో భక్తులు కిందపడిపోవడంతో తొక్కిసలాట జరిగినట్లు చెబుతున్నారు. ఆలయానికి వచ్చిన వారిలో ఎక్కువమంది మహిళా భక్తులు ఉన్నారని చెబుతున్నారు. ఈ ఆలయాన్ని 12 ఎకరాల్లో నిర్మించినట్లు చెబుతున్నారు. ఓ భక్తుడు తిరుమల శ్రీవారి ఆలయంలో దర్శనం దక్కలేదని కాశీబుగ్గలో నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. 12 ఎకరాల్లో రూ.10 కోట్లతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఏకాదశి రోజు ఇంతమంది భక్తులు వస్తారని అంచనా వేయకపోవడంతోనే ఈ ఘటన జరిగిందంటున్నారు. ఇది ఒక ప్రైవేటు వ్యక్తి నిర్మించిన దేవస్థానం. పలాసలో స్థిరపడిన ఒడిశా రాజ కుటుంబానికి చెందిన హరిముకుంద పండా ఈ ఆలయాన్ని నిర్మించారు. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో కాశీబుగ్గ పెట్రోలు బంకు వెనుక ఉన్న పండా తోటల్లో సువిశాలమైన శ్రీ విజయ వేంకటేశ్వర స్వామి ఆలయం రూపుదిద్దుకుంది. హరిముకుంద పండా కుటుంబానికి కాశీబుగ్గలో సుమారు వందెకరాల భూమి ఉంది. ఈ 100 ఎకరాల్లో ఉండే పండాగారి కొబ్బరిఏకాదశి కావడం అందులోనూ శ్రీవారికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో భక్తులు పోటెత్తారు. ఆలయ సామర్థ్యం దాదాపు 3 వేల మంది అయితే 25 వేల వరకు భక్తులు వచ్చినట్టు సమాచారం. తోటలకు సుదీర్ఘ చరిత్ర ఉంది. అయితే, 12 ఎకరాల 40 సెంట్ల విస్తీర్ణంలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పండా నిర్మించారు. ఈ ఆలయాన్ని 2023 ఆగస్టులో ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. అప్పటి నుంచీ ఈ ఆలయాన్ని జంట పట్టణాల్లోని భక్తులు తరలివస్తున్నారు. శనివారంశ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరినట్లు చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇటు దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, జిల్లాకు చెందిన మంత్రి అచ్చెన్నాయుడు అధికారుల్ని అడిగి మరిన్ని వివరాలు తెలుసుకుంటున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పలాస మాజీ శాసనసభ్యుడు సీదిరి అప్పలరాజు ఘటనాస్థలికి వెళ్లారు. ఆయన స్వతహాగా డాక్టర్ కావడంతో అపస్మారక స్థితిలో ఉన్న కొంతమంది భక్తులకు సీపీఆర్ చేశారు. ఈ విపత్కర పరిస్థితిలో తన వంతు సాయం చేయడానికి ప్రయత్నించారు. అలాగే, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీషలు ఘటనాస్థలిని పరిశీలించారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల నష్ట పరిహారం

**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 1 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటన జరిగిన వెంటనే హుటాహుటిన శనివారం సాయంత్రం పలాస ఆసుపత్రికి చేరుకున్న ఆయన, సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రభుత్వం, పార్టీ తరఫున అందించే తక్షణ సహాయాన్ని ప్రకటించారు. కాశీబుగ్గ తొక్కిసలాట దుర్ఘటనలో మృతి చెందిన 9 మంది భక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు కలిపి మొత్తం రూ.17 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని మంత్రి లోకేష్ ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్రం నుంచి రూ.3 లక్షలు, కేంద్రం నుంచి రూ.50 వేలు కలిపి మొత్తం రూ.3.5 లక్షలు ఇస్తారు. మృతుల కుటుంబాలకు మట్టి ఖర్చుల కింద తక్షణ సహాయంగా రూ.పదివేలు పరిహారం లభిస్తుంది. అంతేకాక, మృతుల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరపున బీమా కింద ఒక్కొక్కరికి అదనంగా రూ.5 లక్షల చొప్పున సాయం అందుతుందని మంత్రి తెలిపారు.

**గుడి నిర్మాణంలో లోపాలపై దృష్టి :** ఈ ఘటనలో మొత్తం 16 మంది క్షతగాత్రులు కాగా, వారిలో ముగ్గురు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నారని మంత్రి తెలిపారు. ఆలయం నిర్మించి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ, ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారనే విషయాన్ని నిర్వాహకులు పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. దశల వారీగా గుడి నిర్మాణం జరిగింది. భారీ గేట్లు వేశారు కానీ, ఫౌండేషన్ (పునాది) బలంగా లేకపోవడం ప్రమాద తీవ్రతను పెంచింది. గుడి నిర్మాణంలో జరిగిన లోపాలపై పై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరుపుతారని లోకేష్ వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు పూర్తి స్థాయిలో వైద్యంతో పాటు ఇతర సహకారం అందిస్తామని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎప్పుడెప్పుడు ఏయే కట్టేరో అన్న వివరాలు తెలుసుకుంటామని, ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సహా ఎమ్మెల్యేలు గౌతు శిరీష, మామిడి గోవిందరావు, గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తదితర ప్రముఖులు లోకేష్‌తో పాటు పర్యటించిన వారిలో ఉన్నారు. డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి వంటి ఉన్నతాధికారులు కూడా మంత్రితో పాటు ఉన్నారు.

## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, నవంబరు 1:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడం విచారకరమని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరం. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలు కోవాలని ప్రార్థిస్తున్నా అని మోడీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా అందచేస్తామని పిఎంఒ కార్యాలయం ప్రకటించింది. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అని విచారం వ్యక్తం చేశారు. ఏకాదశి సందర్భంగా శనివారం వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురుభక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలుకోల్పోయారు. మృతుల్లో ఎక్కువమంది మహిళలుఉన్నారని తెలుస్తోంది. సుమారు 20మంది గాయపడినట్లు సమాచారం.

## కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట విషాదకరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయవాడ ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువరించారు కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట మూలంగా తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేయడమైంది. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొంటుంది. ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతుంది. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవా దాయ శాఖ అధి కారులకు సూచి స్తున్నాను. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి. భక్తుల రద్దీ ఎక్కువగాఉంటుందన్నారు.

## ప్రపంచ పర్యాటకంలో ఎపిని నిలబెడతాం

>> కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి తీసుకుంటున్న చర్యలను వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా వినిపించి ఏపీ పర్యాటక రంగాన్ని సరికొత్తగా పరిచయం చేస్తామన్నారు. ఏపీ పర్యాటక రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడం వల్ల విదేశీ పర్యాటకుల తాకిడి పెరిగి పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, తద్వారా రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతాయని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ పాల్గొననున్నారు. మంత్రి కందుల దుర్గేష్ ను వరల్డ్ ట్రావెల్ మార్కెట్ 2025లో పాల్గొనేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో నవంబర్ 2వ తేదీన లండన్ పర్యటనకు బయలుదేరనున్నారు.

## కాశీబుగ్గ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం శనివారం ప్రకటన చేసింది. నేడు ఆలయానికి 15వేల మంది ప్రజలు వచ్చారని అధికారులు వెల్లడించారు. రెయిలింగ్ ఊడి పడటంతో తొక్కిసలాట చోటు చేసుకుందని, ఘటనా స్థలంలో ఏడుగురు, పలాస ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.

## రాష్ట్రంలో 21 మంది ఐపిఎస్‌ల బదలీ

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 21మంది ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ శనివారం బాగా పొద్దుపోయిన తరువాత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ నగర డిప్యూటీ కమీషనర్‌గా మణికంఠ చందోలు, విజయవాడ డిప్యూటీ కమీషనర్‌గా కృష్ణకాంత్ పటేల్, సైబర్ క్రైమ్ సీఐడీ ఎస్పీగా ఆదిరాజ్ సింగ్ రాణా, ఇంటెలిజెన్స్ ఎస్పీగా కె.శ్రీనివాస రావు, ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ఈజీ అశోక్ కుమార్ నియమితులయ్యారు. మిగిలిన బదిలీల వివరాలు తెలియవలసి ఉంది.

## వారం - వర్జ్యం

**02-11-2025, ఆదివారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**కార్తీకమాసం, దక్షిణాయణం**
**శరద్ ఋతువు, శుక్లపక్షం**
ఏకాదశి ఉ.7.32, ద్వాదశి తె.5.07
పూర్వాభాద్ర సా.5.39, స్వాతి కార్తె
వర్జ్యం : రా.7.00-9.13
దు.సా.4.01-4.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** దూర ప్రయాణాలలో తొందర పాటు వద్దు. బంధువుల కలయిక. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**వృషభం:** ఇబ్బందులలో పడిన మీ ఆత్మీయ వర్గానికి రహస్యంగా పరోక్షంగా సహాయ పడతారు. వాహన సౌఖ్యం కలుగుతుంది.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైనా చాకచక్యంగా ఎదుర్కొంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

**కర్కాటకం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. విహారయాత్రలు చేస్తారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి. ఉద్యోగ, విద్యావ కాశాలు లాభిస్తాయి. కొత్త వస్త్రాలు కొనుగోలు.

**కన్య :** నూతన ఒప్పందాలలో కాస్త నిదానం అవసరం. వాహనయోగం. దీర్ఘ కాలిక ఋణాలు తీరి ఊరటచెందుతారు.

**తుల:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ధనలాభం. కోర్టు వివాదాలనుండి బయటపడతారు.

**వృశ్చికం:** నూతన పెట్టుబడులకు అనుకూలమై కాలం. శుభకార్యాలలో పాల్గొంటారు. అనుకోని ఆహ్వానాలు అందు కుంటారు.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కాంట్రాక్టులు దక్కించు కుంటారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**కుంభం:** వివాదాస్పద అంశాలు ఎదురయినప్పుడు సమాధానం ఇవ్వక మౌనం వహించండి. ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మీనం:** దూర ప్రాంతంలోని సన్నిహిత వర్గం ద్వారా మాట సహాయం పొందుతారు. వస్తువులను కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నేడు నింగిలోకి జిశాట్-7ఆర్

>> ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఆధ్వర్యంలో ఇస్రో శాస్త్రవేత్తల బృందం ఈ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేసింది. ఈ ప్రయోగం సక్సెస్ అయితే పూర్తి స్వదేశీ సాంకేతికత సాధించిన విజయంగా ఇస్రో తన ఖాతాలో వేసుకుంటుంది. ఇస్రో ఛైర్మన్ శ్రీహరికోటకు చేరుకుని ప్రయోగానికి సంబంధించిన ప్రక్రియను ఇస్రో శాస్త్రవేత్తల బృందంతో కలిసి పర్యవేక్షిస్తున్నారు. ఆదివారంసాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు 4,400కేజీల బరువైన ఉపగ్రహాన్ని (సిఎంఎస్03) నింగిలోకి పంపనున్నారు.

## పోలీసు బందోబస్తుతోపాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలి

### కాశీబుగ్గ ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళంలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈఘటన తనను కలచివేసిందన్నారు. యాత్రికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు వెంటనే చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి సహా యకచర్యలను పర్యవేక్షి ంచాలని స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులకు సూచించారు.

## ఫోరెన్సిక్ అధికారికి కేంద్ర పురస్కారం

>> నివేదించటం వంటివి ఇప్పుడు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ సంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో దేశంలోనే ప్రథమస్థానం సాధిస్తుందని డైరెక్టర్ పాలరాజు, ఐజీపీ అభిలషించారు. ఈ అవార్డుకు ఎంపికైన ఫణిభూషణ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ పతకం ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రకటించబడుతుంది. పనిలో నిబద్ధత, వృత్తిపరమైన ఉన్నత ప్రమాణాలను ప్రోత్సహించడానికి ఈ అవార్డు ప్రధానం చేయబడుతుందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఫణిభూషణ్ మధ్యప్రదేశ్లోని డాక్టర్ హరిసింగ్ గౌర్ విశ్వవిద్యాలయం నుంచి ఫోరెన్సిక్ సైన్సులో ఎంఎస్సీ పట్టా పొందారు. ఆయన 1997 ఏపీఎఫ్ఎస్ఎల్‌లో శాస్త్రీయ సహాయకుడిగా చేరి 2005లో శాస్త్రీయ అధికారిగా ఎదిగి, అనంతరం 2013లో సహాయ సంచాలకులుగా పదోన్నతి పొందారు. 28 సంవత్సరాలకు పైగా విశిష్ట సేవలతో, టాక్సికాలజీ, సెరాలజీ, దీవితి విశ్లేషణ, నేరస్థల నిర్వహణ రంగాలలో విశేష నైపుణ్యం సంపాదించి, అనేక క్లిష్టమైన కేసుల పరిష్కారంలో టెక్నికల్ మార్గ దర్శకత్వం అందించారు.

## భిక్షాటన నివారణ చట్టం అమలులోకి

>> బాధపడుతున్న వారిని లక్ష్యంగా పెట్టుకుని, వారికి ఆహారం, ఆవాసం, ఉపాధి అవకాశాలు కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ చట్టం నిర్దేశిస్తోంది. ఈ చట్టాన్ని అమలు చేయడానికి మహిళా, బాలలు సంక్షేమ శాఖ, పోలీసు శాఖలు కలిసి పనిచేస్తాయి. పోలీసులు భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి, మొదట పునరావాస కేంద్రాలకు పంపుతారు. రెండోసారి మళ్లీ చేస్తే జరిమానా రూ.500 నుంచి రూ.5,000 వరకు లేదా జైలు శిక్ష 3 నుంచి 6 నెలలు విధిస్తారు. మాఫియా గ్యాంగ్‌లు లేదా వ్యవస్థీకృత భిక్షాటనలో పాల్గొంటే, ఐపిసి సెక్షన్ 370 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు. భిక్షాటన చేసేవారిని గుర్తించి, వారి వివరాలు సేకరించి, పునరావాస కేంద్రాల్లో ఉంచుతారు. ఇక్కడ వారికి వైద్య సేవలు, వృత్తి శిక్షణ, ఉపాధి అవకాశాలు అందిస్తారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 50కి పైగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రణాళిక రచించింది. భిక్షాటన సామాజిక సమస్య.. శిక్షి ంచడం ద్వారా కాకుండా.. సహాయం చేయడం ద్వారా నిర్మూలించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సెప్టెంబర్ 19న ఈ బిల్‌ను పాస్ చేశారు. దీనికి ముందు, రాష్ట్రంలో భిక్షాటన సంఖ్య 20 పెరిగినట్టు ఎన్‌సీఆర్బీ డేటా సూచిస్తోంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు వంటి నగరాల్లో మాఫియా గ్యాంగ్‌లు పిల్లలు, మహిళలను బలవంతంగా భిక్ష చేయించడం సాధారణమైంది. ఈ సవరణలు, వికలాంగులు, కుష్టరోగులపై ఉన్న వివక్షా పదాలను తొలగించి, వారిని కూడా పునరావాసంలో చేర్చనున్నారు. భారతదేశంలో భిక్షాటనకు సంబంధించి కేంద్ర చట్టం లేదు, కానీ రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలు తమ సొంత చట్టాల ద్వారా దీన్ని నిషేధిస్తున్నాయి. ఎక్కువగా బాంబే ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ యాక్ట్, 1959ను మోడల్‌గా తీసుకుని రూపొందించిన ఈ చట్టాలు, భిక్షాటనను నేరంగా పరిగణించి, శిక్షలు (జరిమానా, జైలు) , పునరావాసం కల్పించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం, దేశవ్యాప్తంగా 4.13 లక్షల మంది భిక్షాటన చేసేవాళ్లురు ఉన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి 2022 రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాలు చట్టాలు రూపొందించాయి. ఆంధ్రప్రదేశ్‌లో భిక్షాటన నివారణ (సవరణ) చట్టం-2025 అమలుచేసే దిశకు ఉపక్రమించారు.

## తిరుమలలో కొనుగోళ్ల కుంభకోణం

>> గతంలో సభ్యులుగా పనిచేసిన కొందరు అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకుని ఆయా స్థానాల నుండి తప్పించనున్నారనేది టిటిడిలో గుప్పుమంటోంది. ప్రాథమిక విచారణలోనే ఈ అవినీతి వెలుగుచూసిందంటే ఇప్పుడు లోతుగా చేపట్టే విచారణలో ఏఏ ముడి సరుకుల కొనుగోళ్ళలో ఎంతమేరకు అవినీతి జరిగిందనేది బయటకు రానున్న విషయం. ప్రతి ఏటా తిరుమల ఆలయంలో లడ్డూల తయారీకి, శ్రీవారికి నైవేద్యాల ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి నెయ్యితోబాటు ఎండుద్రాక్ష, జీడ పప్పు, యాలకులు, బెల్లం, చక్కెర, బియ్యం, పప్పుదినుసులు వంటివి టెండర్ల రూపంలో కొనుగోలుచేస్తారు. మరీ టెండర్‌దారుల నుండి కూడా ఏమేరకు అక్రమాలు వసూలుచేశారనేది ఇప్పుడు టిటిడిని కుదిపేస్తున్న విషయం. ఇప్పటికే 2020 నుండి 2024వరకు టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేయడం, దాని పరిణామాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం కలుగజేసుకుని సిబిఐ సిట్ విచారణకు ఆదేశించడం జరిగింది. సిట్ అధికారుల లోతైన దర్యాప్తులో సంచలన విషయాలు, అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. భారీగా కమీషన్లు ముట్టుకున్న వారిని కటకటాల్లోకి పంపుతున్నారు. ఇంకొందరిని త్వరలోనే పంపడానికి చర్యలు తీసుకుంటున్నారు. టిటిడికి కొనుగోళ్ళలో అక్రమాలు జరిగాయనే విషయం వెలుగుచూడటం, దేవుని సొమ్ముకే శఠగోపం పెట్టిన ఘనులను తేల్చనున్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వడ్డీకాసుల వాడిగా భక్తుల నుండి మొక్కుబడులు వసూలు చేస్తాడనే విశ్వాసం వుంది.

అయితే ఆయన ఖజానాకే ఏకంగా దోపిడీ చేసిన వారంతా ఎంతటివారనేది ఇప్పుడు తేల్చాల్సిన అంశం. ప్రముఖులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన సందర్భంలో వారికి మర్యాదపూర్వక స్వాగతం పలికి దుశ్శాలువలతో సన్మానించే శాలువల ఖరీదు మార్కెట్లో నాణ్యమైనవి 300-350 రూపాయలు లోపేఉంటే, 1,300 రూపాయలు వెచ్చించికొనుగోలుచేశారనేది ఇప్పుడు అక్రమాలకు పరాకాష్టగా మారింది. కొనుగోళ్ళలో భారీ అక్రమాలపై ఏసిబి విచారణలో బయటకు రానుంది.

# మొంథా బాధితులను ఆదుకొంటాం

>> పరిశ్రమ కూడా అనంతపురం జిల్లాకు వచ్చిందన్నారు. ప్రజల ధనం పైసా కూడా వృథా కాకుండా, పేదలకు సంక్షేమం అందించేలా సుపరిపాలన అందిస్తున్నా మన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం వాయిదా వేయబో మన్నారు. గత రెండు రోజులుగా పెద్దఎత్తున తుఫాన్ వచ్చినా ప్రాణాలు కాపాడాలని ప్రయత్నం చేసామని , అయినా ఇద్దరు చనిపోయారన్నారు. రాష్ట్రంలో వైసిపి ఒక ఫేక్ పార్టీ అని, వారికి ఏమీ దొరకటం లేదనీ, వారి జీవితమే ఫేక్ అన్నారు. వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారనీ, సీఎంగా నన్నూ మోసం చేశారన్నారు. సాక్షిలో గుండెపోటు అని వస్తే నేనూ నమ్మేశాననీ, నేనెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయనన్నారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్ ను దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగి ఆధారాలు చెరిపేసారన్నారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారనీ, అలాంటి వాళ్లకు రాజకీ యాలు చేసేందుకు, పార్టీ నడిపేందుకు అర్హత ఉందా? అని ప్రశ్నించారు. కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరతీశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారనీ, ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారన్నారు. వీరి గురించి ప్రతిరోజు చెప్పు కోవాలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగు తుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానన్నారు. రాయ లసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశామని, అందుకే అలిపిరిలో నాపై క్లైమోర్ మైన్స్ పేల్చారన్నారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉంది. ఓ ఛానల్ కూడా ఉంది. కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి మాకు ఛానల్ లేదు, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారు. వాహనాల రిజిస్ట్రే షన్ల అంశంపైనా కేంద్రానికి కూడా ఓ లేఖ రాస్తాననీ, పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉం టాయని హెచ్చరించారు. అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయనీ, అన్నిటినీ బయటపెడతా మన్నారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో చిల్లర రాజకీ యాలు చేస్తున్నారనీ మండిపడ్డారు. శనివారం ఓ ప్రయివేటు వ్యక్తి ఏర్పాటు చేసిన కాశిబుగ్గ వెంకటేశ్వర దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా తొక్కిసలాట జరిగి 9 మంది చనిపోవడం, 5 మంది గాయపడడం చాలా బాధాకర మన్నారు. ప్రాణాలు చాలా ముఖ్యం మని, మనంకూడా బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉంది అన్నారు. ఇందుకు కారణమైన వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. చనిపోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి ఆత్మ శాంతి కలగాలనీ ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా దేవుని సన్నిధిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ , చేనేత జౌళి శాఖ జిల్లా మంత్రి సవితమ్మ, హిందూపూర్ ఎంపి బి. కే. పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జేసి మౌర్య భరద్వాజ్, కదిరి, రాప్తాడు, పుట్టపర్తి ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీతమ్మ, పల్లె సింధూర రెడ్డి, ఆర్డీవోలు వివిఎస్ శర్మ, సువర్ణ ఆనంద కుమార్, మహేష్, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, కదిరి, మడకశిర మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి, ఈరన్న, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు వంశీ, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షురాలు పర్వీన్ భాను, పెనుకొండ ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట రమణ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

## నా కుటుంబాన్ని టార్గెట్ చేసిన గత ప్రభుత్వం

>> నమోదు చేశారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. ఆ సమయంలో తనను మాత్రమే కాకుండా, చివరికి తన కుటుంబాన్ని కూడా టార్గెట్ చేశారని, వారిపై క్రిమినల్ కేసులు బనాయించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాజధాని అమరావతి నిర్మాణం రైతుల కష్టం, త్యాగాల పునాదులపై జరుగుతోందని జస్టిస్ రమణ అన్నారు. దేశ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఒక రాజధాని కోసం ఇంత సుదీర్ఘంగా పోరాటం చేసిన ఘనత అమరావతి రైతులదేనని కొనియాడారు. కష్టకాలంలో న్యాయ వ్యవస్థపై రైతులు నమ్మకం ఉంచినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రైతుల పోరాట సమయంలో తనను మాత్రమే కాకుండా, చివరికి తన కుటుంబంపైన గురిపెట్టి అనేక ఆరోపణలు చేశారన్నారు. వారిపై క్రిమినల్ కేసులు బనాయించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాజధాని అమరావతి నిర్మాణం రైతుల కష్టం, త్యాగాల పునాదులపై జరుగుతోందని జస్టిస్ రమణ అన్నారు. దేశ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఒక రాజధాని కోసం ఇంత సుదీర్ఘంగా పోరాటం చేసిన ఘనత అమరావతి రైతులదేనని కొనియాడారు. కష్టకాలంలో న్యాయ వ్యవస్థపై రైతులు నమ్మకం ఉంచినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భాష. సంస్కృతి. సంప్రదాయాలకు యువత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. గమ్యం నిర్దేశించుకున్నప్పుడు ఆ దిశలో శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.

02-11Pg3exHMNWJQETCK 3_02-11Pg3exHMNWJQETCK.qxd 02/Nov/25 12:20 AM Page 1



# దేశంలో మొదటి హెల్త్‌వర్సిటీ

## 39 యేళ్లుగా వైద్య సేవలందిస్తున్న ఎన్టీఆర్ ఆరోగ్యవిశ్వవిద్యాలయం

### - రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధు మూర్తి



ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ 39 వ వార్షికోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధు మూర్తి

**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** అందుబాటులోకి వచ్చిన కొత్త సాంకేతిక పరిజ్ఞానం వల్ల నేడు మూరుమూల పల్లెలకు కూడా వైద్యం అందుబాటులోకి రావడం మంచి పరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కే. మధు మూర్తి తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ 39 వ వార్షికోత్సవాన్ని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీలోని ఆలోచనా హాలులో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కే. మధు మూర్తి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య విద్యకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన భారతదేశంలోని మొట్టమొదటి విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ అని అన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ రావడం వల్ల వైద్య సేవలు సామాన్యుడుకు కూడా అందుబాటులోకి వస్తున్నాయన్నారు. వైద్య రంగంలో నూతన సాంకేతి విజ్ఞానాన్ని ఉపయోగించుకుని ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజైన నవంబర్ 1 న ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.. అందరికీ అందుబాటు లో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలని యూనివర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. దేశం లో మొదటి సారి మెడికల్ ఎడ్యుకేషన్ లో యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో టెక్నాలజీ అభివృద్ధి చెంది హెల్త్ కేర్ అందరికీ అందుబాటులోకి వస్తుందన్నారు.. కోవిడ్ టైమ్ లో మెడికల్ కేర్ ప్రొఫెషనల్స్ అందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, ఏఐ ను యువత అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలన్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ జి. రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్రం లో వైద్య విద్యలో యూజీ, పీజీ సీట్లు పెరగటం సంతోషదాయకమన్నారు.. అదేవిధంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉపాధ్యక్షులు డా. పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 1986 నవంబర్ 1 న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రారంభించారన్నారు. యూనివర్శిటీని స్థాపించి 39 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. వచ్చే ఏడాదికి 40 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఆ ఏడాదిని ఘనంగా సెలబ్రేషన్స్ చేస్తామన్నారు. యూనివర్శిటీ పరిధిలో 554 కాలేజీలు పనిచేస్తున్నాయన్నారు. యూనివర్శిటీలో రీసెర్చ్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తామన్నారు. ఇందుకోసం కొంత బడ్జెట్ ను కూడా అందిస్తున్నామన్నారు. సైకాలజీలో ఎం.ఫిల్ కోర్సు ను ప్రారంభిస్తున్నామన్నారు. యూనివర్శిటీకి అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయిస్తుందని, అందుకు రాష్ట్ర గవర్నర్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర గవర్నర్ ను ఇటీవల కలిసినప్పుడు యూనివర్శిటీ పాలనపై ఆయన చాలా సంతోషం వెలిబుచ్చారన్నారు. అన్ని మెడికల్ కాలేజీల్లో ఎమర్జెన్సీ మెడిసిన్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. యూనివర్శిటీలో పనిచేసిన మాజీ ఉద్యోగులకు ఒక ఏసీ రూమును ప్రారంభించి వారికి అందుబాటులో ఉంచడం ఆనందించదగ్గ విషయమన్నారు. తొలుత యూనివర్శిటీ ప్రాంగణంలో గల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి ఉద్యోగులతో కలిసి పూలమాలలు అర్పించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి, సైకియాట్రిస్ట్ ఎండ్ల రామసుబ్బారెడ్డి, ఐఆర్‌సీఎఫ్ చైర్మన్ చక్రధర్ రావు, యూనివర్శిటీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకాకుళం ప్రమాదం దురదృష్టకరం :హోంమంత్రి అనిత

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళంలో జరిగిన ఘటన చాలా దురదృష్ట మని హోంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం నాలుగు నెలల క్రితమే ఆలయం తెరిచారని తెలిపారు. శనివారం ఏకాదశి కావడం వల్ల మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో గుడికి వచ్చారని వెల్లడించారు. వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు వెళ్లిన సమయంలో ఈ తొక్కిసలాట జరిగిందని వివరించారు. మొదటి అంతస్తులో స్వామివారి ఆలయం ఉంటుందని.. మెట్లు ఎక్కే సమయంలో రైలింగ్ విరిగిపడి ఈ దుర్ఘటన జరిగిందని వెల్లడించారు. రైలింగ్‌తో పాటు భక్తులు పడిపోవడంతోనే ఇంతమంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని హోంమంత్రి స్పష్టం చేశారు. ఒకేసారి 15 వందల మంది వచ్చేసరికి తోపులాట జరిగిందని చెప్పుకొచ్చారు. ఏది ఏమైనప్పటికీ ఇది చాలా విషాదకర ఘటన అని తెలిపారు. భక్తులు ఎవరూ ఆందోళనకి గురికావొద్దని ధైర్యం చెప్పారు. ఫైర్, పోలీస్ శాఖల అధికారులు తక్షణం సహాయ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఈ ఘటనలో చనిపోయిన కుటుంబసభ్యులందరికీ తన ప్రగాఢమైన సానుభూతి తెలిపారు. సింహాచలం, తిరుపతి ఘటనల తర్వాత ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. పర్వదినాల సమయంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు సైతం ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం

## మహిళల బిసిసిఐ ప్రపంచకప్‌లో భారత్ విజయం సాధించాలి

### - అలిపిరి వద్ద కొబ్బరికాయలు కొట్టిన క్రీడాకారులు



**తిరుమల,నవంబర్ 1ప్రభాత వార్త ప్రతినిధి:** మహిళ బిసిసిఐ ప్రపంచ కప్‌లో భారత్‌జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులతో కలసి శనివారం ఉదయం తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఆస్ట్రేలియాపై ఘనవిజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్న భారత మహిళ జట్టు ఫైనల్ ఆటలో కూడా తప్పక విజయంసాధిస్తుందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తకార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. బిసిసిఐ నిర్వహించిన మహిళ ప్రపంచకప్ ఆటలో ఐదు మ్యాచ్‌లు విశాఖపట్నంలో జరిగేందుకు ఏసిఎ అధ్యక్షుడు కేశినేని శివనాథ్(చిన్ని),కార్యదర్శి సాన సతీశ్‌బాబు విశేష కృషి చేశారన్నారు. అందులో మన మహిళ జట్టు ఎక్కువ మ్యాచ్‌లు విశాఖపట్నంలో ఆడటం గొప్ప విషయమన్నారు.

విశాఖలో మ్యాచ్ ఆడేందుకు వచ్చిన మహిళ క్రీడాకారులను,వారి కుటుంబసభ్యులను అన్ని విధాలా ప్రోత్సహించిన ప్రజలకు ధన్యవాదాలన్నారు. భారతమహిళ జట్టు ప్రపంచకప్‌లో తప్పక విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి,కార్యదర్శి సతీశ్‌కుమార్‌యాదవ్, సంయుక్తకార్యదర్శి హరిప్రసాద్,సభ్యులు, మహిళ క్రికెటర్లు పాల్గొన్నారు.

## నేటి వేకువజామున ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు

**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో పవిత్రమైన ద్వాదశి ఘడియల్లో కైశిక ద్వాదశి ఉత్సవం తిరుమలలో అత్యంత వేడుకగా జరుగుతుంది. ఆదివారం (నేటి)వేకువజామున సూర్యోదయానికి ముందే ఉగ్రశ్రీనివాసమూర్తి ఉభయ దేవేరులతో కలసి ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. భక్తులకు దర్శనం కల్పిస్తారు. వైష్ణవక్షేత్రాల్లో కైశిక ద్వాదశి అత్యంత పవిత్రమైనది. ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయం నుండి వెలుపలకు వచ్చి ఊరేగింపు ఉంటుంది. మిగిలిన రోజుల్లో మలయప్ప స్వామి ఉత్సవమూర్తులు ఊరేగిస్తారు.

## ప్రమాదాల నివారణకు గరుడవారధిపై బ్లికింగ్ లైట్లు, రేడియం ఏరోమార్క్స్



**తిరుపతి,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న యాత్రికులు సాఫీగా అలిపిరికి చేరుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గరుధవారధిపై ప్రమాదాల నివారణకు తిరుపతి జిల్లా పోలీసులు చర్యలు తీసుకున్నారు. గరుధవారధిపై ఇటీవల కాలంలో లక్ష్మీపురంకూడలి సమీపంలో వాహనాలు వేగంగా రావడం, అదుపుతప్పి క్రిందపడి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. తరచూ గరుధవారధిపై ప్రమాదాలకు కారణమైన మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, కమిషనర్ మౌర్య ప్రత్యేక దృష్టి సారించారు. వారధిపై ప్రమాదాలు నివారణకు సమన్వయంతో మలుపుల వద్ద బ్లికింగ్ లైట్లు, రేడియం ఏరోమార్క్స్ సూచికలు, బారికేడ్లు వంటివి ఏర్పాటు చేశారు. శనివారం వీటన్నిటినీ ప్రయోగాత్మకంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణమాచారి, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం,తో కలసి యుద్ధప్రాతిపదికన ప్రమాద నివారణ చర్యలను కొనసాగించారు. ఫైఓవర్‌పై రాత్రిపగలు ట్రాఫిక్ పోలీసులు పహరాకాస్తూ వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తారని ఎస్పీ తెలిపారు. హెచ్చరిక బోర్డులను గమనించి ప్రయాణంసాగించాలని ఆయన కోరారు. గరుధవారధిపై వర్షం సమయంలో ఎత్తైన ప్రాంతాల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు ఎస్పీ సుబ్బరాయుడు సూచనలు చేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి



**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయంనైవేద్యాల విరామ సమయంలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెఎస్ ముదగల్, తెలంగాణ మంత్రి శ్రీహరి ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఇస్రో చరిత్రలో మొదటిసారి భారీ ప్రయోగం

## -4,400కిలోల బరువుతో సమాచార ఉపగ్రహం :ఇస్రో చైర్మన్ నారాయణన్

**తిరుమల, నవంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** భారత అంతరిక్ష పరిశోధనసంస్థ (ఇస్రో)మొదటిసారిగా భారీ ఉపగ్రహ ప్రయోగం చేపడుతోందని, 4,400 కిలోల బరువుతో సమాచార ఉపగ్రహం నేటి సాయంత్రం ప్రయోగిస్తామని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. అత్యంత బరువైన పేలోడ్లను అంతరిక్షంలోకి మోసుకెళ్ళే ఎల్‌విఎం 3-ఎం5రాకెట్‌ను ఇస్రోకేంద్రంలోని రెండవ ప్రయోగ వేదిక నుండి నేటి సాయంత్రం 5.26గంటలకు ప్రయోగి స్తామన్నారు. ఈ ప్రయోగానికి ముందు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకునేందుకు శనివారం ఉదయం ఇస్రో చైర్మన్ నారాయణన్, శాస్త్రవేత్తలు ఏకె పాత్ర, యశోధ,శ్రీనివాసమూర్తితో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం నైవేద్యవిరామసమయంలో ఎల్‌విఎం-3 ఎం5 రాకెట్ నమూనాను శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రయోగం విజయవంతం కావాలని వేడుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు వారికి దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కల్తీనెయ్యి సరఫరా వెనుక ఇక కీలక వ్యక్తుల విచారణ?

## - సూత్రధారుల వాటాలపై నిగ్గుతేల్చనున్న సిట్



**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా చేసిన బాగోతంలో ఇప్పుడు కీలకమైన కొందరు సూత్రధారులతోబాటు టిటిడి అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కల్తీనెయ్యి వ్యవహారం పలు మలుపులుతిరిగి టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పాత్ర వరకు సిట్ అధికారులు ఆధారాలు సేకరించారనేది సమాచారం. అయితే 2019వ సంవత్సరంలో టిటిడిలో వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా 38మంది వరకు జంబో పాలకమండలి ఏర్పాటైంది. ఆ పాలకమండలి కొలువుదీరిన తరువాత 2020వ సంవత్సరం నుండి టిటిడికి తిరుమల ఆలయానికి అవసరమైన నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న డెయిరీ సంస్థల యాజమాన్యం టిటిడి నిబంధనలు ఉల్లంఘించి నాణ్యతలేని నెయ్యిసరఫరాచేశారనేది ప్రధాన ఆరోపణ. అయితే ఈ వ్యవహారంలో గత బోర్డు సభ్యుల పాత్రకంటే కూడా అప్పటి టిటిడి అధికారుల పాత్ర కీలకమనేది సంచలనంగా మారింది. పలువురి రిమాండ్ రిపోర్టు ఆధారంగా టిటిడి అధికారుల పాత్రపై కూడా పలు అనుమానాలు సిట్ అధికారులు వ్యక్తం చేస్తున్నారనేది తెలుస్తోంది. త్వరలోనే టిటిడి అధికారులు,మాజీ అధికారుల అరెస్ట్ తప్పదనేది పెద్ద చర్చమొదలైంది. కల్తీనెయ్యి సరఫరాలో కీలకమైన మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆంతరంగికుడు, వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను, పలువురు డెయిరీ ప్రతినిధులను సిబిఐ సిట్ అరెస్ట్ చేసి రిమాండ్‌లో పెట్టింది. ఇప్పటికే గత పదినెలలుగా సిట్ అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి నివేదికలు సిద్ధం చేసి వరుసక్రమంలో నోటీసులు జారీచేసి అరెస్ట్‌లు చేస్తోంది. రానున్న రెండుమూడు రోజుల్లో సిట్ చేతికి జిక్కే కీలక వ్యక్తులెవరనేది టిటిడిలో హాట్‌టాఫిక్‌గా మారింది. లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వునూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేశారనేది ప్రధాన ఆరోపణలు.కల్తీనెయ్యి తిరుమలకు సరఫరాచేసిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి మార్కెటింగ్ అధికారులు, ల్యాబ్, విజిలెన్స్ ఉద్యోగుల పాత్రపై నివేదికలు సిద్ధమయ్యాయి. పవిత్రమైన దేవుని లడ్డూలను కలుషితంచేసిన పాపంలో రానున్న రోజుల్లో ఎవరి పాపం పండుతుందనేది మాత్రం సిట్ అధికారుల చేతిలో కీలకం.

# డిగ్రీ విద్యార్థి ఆత్మహత్యతో ఉద్రిక్తత

## కళాశాలను చుట్టుముట్టిన విద్యార్థులు, కుటుంబ సభ్యులున- సాయి తేజకు న్యాయం జరగకపోతే దూకేస్తామంటున్న మృతుని సోదరుడు, స్నేహితులు

**( విశాఖ క్రైమ్ ప్రభాతవార్త):** ఎంవీపీలోని సమతా కళాశాలలో శనివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో కళాశాలను చుట్టుముట్టిన విద్యార్థులు, కుటుంబ సభ్యులు కళాశాల లోపలికి వెళ్ల డానికి ప్రయత్నించారు. సకాలంలో పోలీసులు చేరుకుని వారిని నిలువరించడంతో శనివారం సాయంత్రం వరకు ఆందోళన కొనసాగింది. సమతా కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న సాయితేజ శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. కళాశాల అధ్యాపకురాలి వేధింపులు కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీంతో శనివారం విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థి కుటుంబ సభ్యులు న్యాయం జరిగే వరకు కళాశాల ప్రాంగణం నుంచి కదిలేది లేదని తోటి విద్యార్థులతో నిరసన చేపట్టారు. పోలీసులు వారించే ప్రయత్నం చేస్తున్నా పట్టించుకోకుండా గేట్లు తోసుకుంటూ సాయితేజ కుటుంబ సభ్యులు, విద్యార్థులు ముందుకెళ్లడంతో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. జిల్లా కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పే వరకు కళాశాల వద్ద నుంచి కదిలేది లేదని కళాశాల బయట రహదారిపై బైఠాయించారు. అదే సమయంలో సమతా కళాశాల బిల్డింగ్ పై సాయి తేజ సోదరుడు సిద్దు, మరో ముగ్గురు స్నేహితులు ఎక్కి న్యాయం జరగకపోతే బిల్డింగ్ పై నుండి దూకేస్తామని కేకలు వేశారు. వారిని కిందకు దించేందుకు పోలీసులు నానా అవస్థలు పడుతున్నారు. కుమారుడి సిద్దు బిల్డింగ్ పైకి ఎక్కిన విషయం తెలిసి సాయి తేజ తల్లి కింద నుంచి కేకలు వేస్తూ న్యాయం జరిగింది రారా బాబు అంటూ కుప్పకూలిపోయింది. ఎంత బతిమిలాడుతున్న సిద్దు, అతని స్నేహితులు కిందకు రాకపోవడంతో పోలీసులు డ్రోన్ ఎగరవేసి పర్యవేక్షిస్తున్నారు. న్యాయం జరగకపోతే కిందికి దూకేస్తామంటూ సిద్దు, అతని స్నేహితులు నిరసనకు దిగారు.

మరోవైపురోడ్డు మీద విద్యార్థి తల్లి దండ్రులు, బంధువులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంఘటన స్థలానికి ఏసిపి, సీఐలు, ఎస్ఐలు, ఇతర అధికారుల సిబ్బంది చేరుకొని అవాంఛనీయ సంఘటన జరగకుండా పర్యవేక్షిస్తున్నారు.

# రాష్ట్రంలో మూడు జిల్లాల్లోని 37 మండల్లాలో కరవు

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ పంటకాలంలో ఏపీలో మూడు జిల్లాల పరిధి లోని 37 మండలాలన కరువు ప్రభావితమైనదిగా ప్రభుత్వం ప్రకటించింది. శ్రీసత్యసాయి జిల్లాలో మొత్తం 25 కరవు మండలాలను ప్రకటించగా వాటిలో 12 తీవ్ర,13 మధ్యస్థ కరవు ప్రాంతాలుగా పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో 9,ప్రకాశం జిల్లాలో 3 మండాల్ని మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించారు. అన్నమయ్య జిల్లాలో గాలివీడు,లక్కిరెడ్డిపల్లి, రామాపురం,వీరబల్లె, వాల్మీకిపురం, కురబలకోట, మదనపల్లె, నిమ్మనపల్ల, రామసముద్రం, మండలాల్లో మధ్యస్థ కరువుగా పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ఆగలి, ఆమడగూరు, గాండ్లపెంట, హిందూపురం, మడకశిర, ముదిగుబ్బ, ఎన్‌పీ కుంట,ఓడి చెరువు,రామగిని, రొళ్ళ, తలుపుల,తనకల్ మండలాల్లో తీవ్ర కరవుగా ప్రకటించారు. అమరాపురం, బత్తపల్లి, బుక్క పట్నం, ధర్మవరం, గుడిబండ, కదిరి, కనగానిపల్లి, కొత్త చెరువు, లేపాక్షి, నల్లచెరువు,నల్లమడ,పుట్టపర్తి,సోమందేపల్లి మండలాల్లో మధ్యస్థ కరవుగా గుర్తించారు. ప్రకాశం జిల్లా కొండపి,జరుగుమల్లి,పొన్నలూరు మండలాల్లో మధ్యస్థ కరవుగా పేర్కొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్యాయత్నంతో దిగి వచ్చిన కళాశాల యాజమాన్యం

## - వైద్య ఖర్చులు చెల్లింపునకు అంగీకారం



సీతమ్స్ కళాశాల ఎదుట విలేకరులతో మాట్లాడుతున్న ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన విద్యార్థిని తల్లి

**చిత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త:** చిత్తూరు మురకంబట్టు సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బిటెక్ 3వ సంవత్సరం విద్యార్థిని నందిని ఆత్మహత్యా యత్నం వ్యవహారంలో కళాశాల యాజమాన్యం దిగి వచ్చింది. ప్రస్తుతం వేలూరు సిఎంసి ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న విద్యార్థిని నందినికి ఇప్పటి వరకు అయిన ఖర్చు చెల్లించి, ఆపై బెంగళూరు వైదేహీ ఆసుపత్రిలో పూర్తి వైద్యం చేయించడానికి కళాశాల యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు శుక్రవారం నందిని తల్లితో పాటు ఆమె బంధువర్గం, విద్యార్థి సంఘాలు సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఈ పరిస్థితుల్లో తాలుకా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్యలు అక్కడికి చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలియడంతో ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ అక్కడికి చేరుకుని విద్యార్థిని తల్లిదండ్రులతో చర్చించారు. ఈ మేరకు అప్పటికే కళాశాల యాజమాన్యం విద్యార్థిని ఆత్మహత్యాయ్నం విషయంలో కళాశాల అధ్యాపకుల తప్పిదం ఏమి లేదని పేర్కొని, ప్రస్తుతం వేలూరు సిఎంసి ఆసుపత్రులో వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులు కళాశాల చెల్లిస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

# ల్యాండ్ పూలింగ్ భూనిర్వాసితులకు పునరావాసం కల్పించాలి: హైకోర్టు

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానికి ల్యాండ్ పూలింగ్‌లో భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వమే పునరావాసం కల్పించాలి అని ఏపీ హైకోర్టు ఆదేశించింది,. గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, రాయపూడి గ్రామానికి చెందిన నెల్లూరి శేషగిరమ్మ, ఆమె మనవరాలు శ్యామలకు రాష్ట్ర ప్రభుత్వమే పునరావాసం కల్పించాలని హైకోర్టు ఆదేశించింది. శేషగిరమ్మ మనవరాలు శ్యామల మానసిక వైకల్యంతో బాధపడుతున్నందున జీవించి ఉన్నంతకాలం ఆమె బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలంది. శేషగిరమ్మ కుటుంబ సభ్యుల నుంచి సిఆర్‌డిఎ తీసుకున్న భూమిలో ఉన్న బోర్ల ద్వారా ఆ కుటుంబం ఆదాయం పొందుతుందని గుర్తు చేసింది. భూమికి బదులు మరోచోట భూమి ఇస్తే సరిపోదని చెప్పింది. వారికి ఆదాయాన్ని చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పింది. విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. రాయపూడి గ్రామం పరిధిలో తమకున్న 5 సెంట్ల ఇంటి స్థలాన్ని నిరక్షరాస్యత కారణంగా పొరపాటున ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద సిఆర్‌డిఎకు అప్పగించామని,

తిరిగి తమకు ఆ స్థలం ఇచ్చేలా సిఆర్‌డిఎకు ఉత్తర్వులివ్వాలంటూ 80 ఏళ్ల వయసు గల నెల్లూరి శేషగిరమ్మ,

చెరుకూరి వెంకాయమ్మ, మనవరాలు చెరుకూరి శ్యామల పిటిషన్ వేశారు. శ్యామల 90 శాతం మానసిక వైకల్యంతో బాధపడుతున్నట్లు అధికారులు నిర్ధారించారని న్యాయవాది చెప్పారు. పిటిషనర్లలో ఒకరైన శేషగిరమ్మ కుమార్తె వెంకాయమ్మ పిటిషన్ వేసిన అనంతరం మరణించారని చెప్పారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా సిఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు



పల్లగిరిలో సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య.ఎంపీ కేశినేని చిన్ని

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల అవసరాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో శనివారం సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గపాల్గొన్నారు.ఎమ్మెల్యే సౌమ్య అధికారులు, కూటమినేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పెన్షన్ దారుని ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వృద్ధులు, విధవలు, వికలాంగులు, నిరుపేదలు ఇలా అందరికీ ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి వారిని అడిగితెలుసుకున్నారు. ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని మాట్లాడుతూ, ప్రజల పట్ల సేవాభావంతో ప్రభుత్వం పనిచేస్తోందని, గ్రామస్థుల సమస్యలను పరిష్కరించడంలో తాము ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటామని చెప్పారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి బలహీన వర్గానికి ప్రభుత్వం అండగా ఉంది.

# 13 గంటల్లోనే డిఎన్ఏ పరీక్షలు పూర్తి

## -ఫోరెన్సిక్ ప్రయోగశాల డైరెక్టర్ సహా బృందాల్ని అభినందించిన డిజీపి హరీష్‌గుప్తా

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు శివారులో జరిగిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనలో సజీవ దహనమైన వారి మృతదేహాలకు 13 గంటల వ్యవధిలో డిఎన్ఏ పరీక్షలు పూర్తి చేసి నివేదికలు ఇచ్చినందుకు ఏపీ ఫోరెన్సిక్ ప్రయోగశాల డైరెక్టర్ పాలరాజు,సంబంధిత బృందాల్ని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అభినందించారు. డీఎన్ఏ ప్రొఫైలింగ్ వేగంగా చేయడం వల్ల మృతదేహాలను త్వరితగతిన బాధితుల కుటుబీకులకు అందచేయడం సాధ్యపడిందని పేర్కొన్నారు.

మొంథా తుఫాన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలకు కన్నీటిని మిగిల్చింది. తుఫాన్ ప్రభావంతో రెండు రాష్ట్రాల్లోని పలుజిల్లాల్లో కురిసిన భారీ వర్షాలకు అన్నదాతలు కకావికలంఅయ్యారు. దిగుబడి రాక ఇబ్బందులు పడుతుంటే ప్రకృతి రైతుపై పగబట్టినట్లు పంట చేతికొచ్చే సమయంలో తుఫాన్ విరుచుకుపడటంతో రైతుల పరిస్థితి అస్తవ్యస్తమైంది. రెండురాష్ట్రాల్లో ఆరుగాలం శ్రమను నీటిపాలు చేసి రైతుకుకన్నీళ్లు మిగిల్చింది. ఒక పక్క కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న ధాన్యాన్ని తడిపిముద్దచేసింది. పలుచోట్ల ధాన్యం కుప్పలు కొట్టుకుపోయాయి. ఇంకా కోయని చేళ్లను నేలరాల్చి అపార నష్టాన్ని తెచ్చింది. లక్షలాదిఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు నష్టం కలిగించింది. నోటికి వచ్చిన పంటలను తుఫాన్ ఎగరేసు కెళ్లడంతో ఎక్కడ చూసినా రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. భారీవర్షాలు, ఈదురు గాలుల కారణంగా రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లోని చెరువులు, కుంటలు తెగి పంటలు కొట్టుకుపోయాయి భారీగా పంటనష్టం జరిగింది. ఎడతెగని వానతో అనేకజిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మక్క, మిరప పంటలు దెబ్బతిన్నాయి. కొనుగోలు కేంద్రాలతో పాటు కల్లాల్లోని వడ్లు కూడా తడిసిముద్దవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే భారీ వర్షాలు, తెగుళ్లతో దిగుబడి తగ్గిపోయి నష్టాల్లో కూరుకుపోతున్నామని ఆందోళనచెందుతున్న పత్తిరైతులను కూడా తుఫాన్ ఆగం చేసింది. తెలంగాణలోని పలుచోట్ల పంట చేనుల్లో నీరు నిలిచి నష్టం వాటిల్లింది. లక్షలాది ఎకరాల్లో పంట ఇంకా నీట మునిగే ఉన్నది. పొలాలన్నింటినీ వరద దున్నేసింది. వేల ఎకరాల్లో చేతికొచ్చిన పత్తి పంట రాలిపోయింది. వివిధ జిల్లాల్లో, చేతికొచ్చిన వరి, అరటి, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కష్టపడి పండించిన పంట నాశనం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

# రైతులను ముంచిన మొంథా తుఫాన్

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో మొంథా తుఫాను రైతులను ముంచేసింది. వర్షాలకు తోడు, పంటల బీమా అమలు కాక రెండు రాష్ట్రాల్లో రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం అందే పరిస్థితి లేకుండా పోయింది. ఆంధ్రలో మొక్కుబడిగా బీమా అమలు చేయగా, తెలంగాణలో అసలు ఎటువంటి బీమా కూడా లేకుండా పోయింది. తెలంగాణలోని వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో భారీగా పంట వరదపాలైంది. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే భారీ నష్టం వాటిల్లిందని అధికారిక లెక్కలతో స్పష్టమవుతున్నది. ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ నష్టం వాటిల్లింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కల్లాల్లో, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం కొట్టుకుపోయింది. కోతకు వచ్చిన పైరు నేలవాలింది. పంట కోసే సమయంలో నేలకొరగడంతో దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొత్తగూడెం జిల్లాలోని వివిధ మండలాల్లో మిర్చి, పత్తి, మక్కతో పాటు వరి పంటలు దెబ్బతిన్నాయి. మహబూబాబాద్ జిల్లాలో వాగులు పారడంతో వందల ఎకరాల్లో వరి నీట మునిగింది. ఆరబెట్టిన మక్కలు తడిసి ముద్దయ్యాయి. మహబూబాబాద్, కేసముద్రం మార్కెట్ యార్డ్‌కు తెచ్చిన మక్కలు తడిసిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలకు వల్ల పత్తి ఏరేందుకు వీలు లేకుండా పోయింది. పత్తి, సోయాపంటలో తేమ శాతం పెరిగిపోయి నష్టపోవాల్సి వస్తోంది. సోయా కోతలు పూర్తయి నెలరోజులైనా కొనుగోలు చేయకపోవడంతో పంట ముక్కిపోయే ప్రమాదం ఉంది. సిద్ధిపేట, హుస్నాబాద్ మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిపోయింది. ఆరబోసి వడ్లు వరద నీటిలో కొట్టుకుపోయాయి. సంగారెడ్డి జిల్లాలోవరి, పత్తి, సోయాపంటలు దెబ్బతిన్నాయి. భూపాలపల్లి జిల్లాలో రైతులు పత్తి ఏరేందుకు సన్నద్ధమవుతుండగా భారీ వర్షాలతో చేలల్లోనే పత్తి తడిసి రంగు మారుతోంది. ఎకరాకు నాలుగు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఈదురు గాలులకు వరి, మిరప తోటలు నేలవాలాయి. వేలాది ఎకరాల్లో వరి నీట మునగగా తోటల్లో నీరు నిలిచి జాలువారి మొక్కలు చనిపోతున్నాయి. జనగామ జిల్లాలో కోతదశలో ఉన్న వరి నేలవాలింది. సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలో వరి పంట దెబ్బతినగా, కొన్ని చోట్ల వడ్లు, మక్కలు తడిసిపోయాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో చెరువుల కింద ఉన్నపొలాలు నీటమునిగాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో ముసురువానలతో పత్తి పూర్తిగా తడిసి రాలిపోతోంది. పత్తి నల్లగా మారి మొలకెత్తు



తోంది. నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో కోతలకు సిద్ధంగా ఉన్న వందల ఎకరాల్లోని వరి భారీవర్షాలు, బలమైన ఈదురు గాలులతో నేలకొరిగింది. తెంపడానికి సిద్ధంగా ఉన్న పత్తి, ఇప్పటికే తెంపిన పత్తి వర్షానికి పూర్తిగా తడిసిపోవడంతో బరువు తగ్గి, రంగుమారడంతో సరైన ధర వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. కొత్తగూడెం జిల్లాలో కోతదశకు వచ్చిన వరి చేన్లు నేలవాలాయి. జిల్లాలో 2లక్షల ఎకరాల్లో వరి వేయగా 30 శాతం పంట దెబ్బతినే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కామారెడ్డి జిల్లాలో ఆగకుండా పడిన వానలతో వడ్లు, మక్కలు తడిసి ముద్దయ్యాయి. వివిధ మండలాల్లో సెంటర్లలో అరబోసిన వడ్లకుప్పలతో పాటు, మొక్కజొన్న తడిసి ముద్దయ్యాయి. ఇక తుఫాను కారణంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4,47,864 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈ మేరకు నివేదికను ప్రభుత్వానికి అందించింది. తుపాను ప్రభావంతో 12 జిల్లాల్లో 179 మండలాల్లో 2,53,033 మంది రైతులకు చెందిన 4,47,864 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. అత్యధికంగా వరి, పత్తి, మిర్చి, కూరగాయలు, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. వరి 2,82,379 ఎకరాల్లో, పత్తి 1,51,707 ఎకరాల్లో నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదికలో తెలిపింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,30,200ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా, ఖమ్మం జిల్లాలో 62,400 ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 52,071 ఎక రాల్లో పంట నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎకరాకు ఎంతపరిహారం ఇవ్వాలన్నదానిపై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. మొంథా తుఫాన్ వల్ల ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా దాదాపు 15 లక్షల ఎకరాలలో పంట నష్టం సంభవించింది. ము ఖ్యంగా వరి వంటి పంటలు నేలకొరిగాయి. రైతులు తమ కళ్ళముందే చేతికి వచ్చిన పంట నాశనం కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మొంథా తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. కంటిన్యూగా వర్షం కురియడంతో పంట పై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్లముందే పంట నాశనం కావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లింది. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొంది. పంట నష్టాన్ని ఏపీ ఎయి మ్స్ (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) యాప్‌ల ద్వారా నమోదు చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. రాష్ట్రంలో తొలిసారిగా ఉపగ్రహ ఛాయా చిత్రాలు, ఇతర సాంకేతిక సమాచారం ఆధారంగా కాకినాడ, కోనసీమ, నెల్లూరు జిల్లాల్లో పూర్తిస్థాయిలో పంటనష్టాన్ని అంచనా వేసేందుకు సిద్ధమవుతోంది. ఇదే సమయంలో తుఫాన్‌తో రూ.5,265 కోట్ల మేర నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. శాటిలైట్ చిత్రాలు, డ్రోన్లు, సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నష్టాన్ని అంచనా వేసింది. తుఫాన్ వల్ల వ్యవసాయ పంటలకు రూ.829కోట్లు, ఉద్యాన పంటలు రూ.39 కోట్లు, పట్టు పరిశ్రమ రూ.65 కోట్లు, ఆక్వా రూ.1,270 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్లు రూ.2,079 కోట్లు, పురపాలక శాఖ రూ.109 కోట్లు, జలవనరుల విభాగం రూ.207 కోట్లు, పంచాయతీరాజ్ రూ.8 కోట్లు, విద్యుత్ శాఖ రూ.16 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.71 లక్షలు నష్టం వాటిల్లగా, రాష్ట్రవ్యాప్తంగా 120 పశువులు చనిపోయాయి. త్వరలోనే నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేసి, కేంద్రానికి నివేదిక పంపుతున్నట్లు ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. మరోపక్క డబుల్ ఇంజిన్ సర్కార్ విధానం తుపాన్ సృష్టించిన విలయానికి లక్షల ఎకరాల్లో పంటనష్టాలను చవిచూసిన రైతులకు అందాల్సిన కొద్దిపాటి బీమాకు దూరం చేసింది. ఖరీఫ్‌లో వ్యవసాయ, ఉద్యానవన పంటలన్నీ కలుపుకొని కోటిఎకరాలకు పైగా రైతులు సాగు చేయగా దిగుబడి ఆధారిత, వాతావరణ ఆధారిత రెండు బీమా పథకాల్లో చేరిన విస్తీర్ణం 19.57 లక్షల ఎకరాలు మాత్రమే. తమ పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకున్న రైతులు సుమారు ఏడున్నర లక్షల మంది మాత్రమే. గత ఖరీఫ్ కంటే ఈ ఖరీఫ్ లో భారీగా బీమా చేయించిన విస్తీర్ణం, రైతుల సంఖ్య తగ్గడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే కారణం. దీంతో రైతులకు పంట నష్ట పరిహారం అందే పరిస్థితి లేకుండా పోయింది. ●

# సర్ X మేడమ్!

పశ్చిమ బెంగాల్

**ఎ.వి.వి ప్రసాద్**

భయపడేవారికి తాడు కూడా పాములా కనిపిస్తుందంటారు. అదే సర్పరజ్జు భ్రాంతి. కొన్ని పార్టీలు, వాటి నాయకులు 'సర్' పై చేస్తున్న వ్యాఖ్యలు వింటుంటే అదే గుర్తుకు వస్తుంది. ఎన్నికలముందు ఓటర్ల జాబితాలు సవరించడం, ఆ జాబితాలలో పొరబాట్లు లేకుండా, ఏ ఓటరుకు నష్టం రాకుండా పారదర్శకంగా చెక్ చేయడం ఎన్నికల కమిషన్ విధుల్లోని చాలా ముఖ్యమైన అంశం. ప్రతి ఎన్నికల సమయంలో ఏదో ఒక స్థాయిలో ఈ ప్రక్రియ చేపడుతూనే ఉంటారు. కానీ 'సర్'అనే పేరుతో చేపడుతున్న ప్రత్యేక సవరణలే ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ( సర్) అనే పేరుతో బీహార్ ఎన్నికల సందర్భంగా ఇటీవల ఎన్నికల కమిషన్ రూపొందించిన జాబితాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ సహా చాలా మంది విపక్ష నేతలు దుమ్మెత్తి పోశారు. అందుకు వారి కారణాలు వారికి ఉండవచ్చు. కానీ సిఇసి జ్ఞానేశ్ కుమార్ చెబుతూనే ఉన్నారు. అర్హులైన ఓటర్లలో ఏ ఒక్కరూ తమ హక్కును కోల్పోరనీ, తాము చేసిన సవరణలు 'క్రిస్టల్ క్లియర్'గా ఉన్నాయనీ సిఇసి వివరిస్తూనే ఉన్నారు. అయినా ప్రజాస్వామ్యానికి ఏదో ప్రళయం వచ్చినట్లుగా విపక్షాలు కత్తులు దూయడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. బీహార్‌లో సవరణలకు వ్యతిరేకంగా రాహుల్ పాదయాత్రలే నిర్వహించారు. ఆర్జేడీ వంటి ఇతర పక్షాలుకూడా 'సర్'ను వ్యతిరేకించాయి. అయినా ఇసి చేయవలసిందేదో చేసి ఎన్నికల దాకా వచ్చింది. గతవారం రెండో విడత సర్‌ను సిఇసి ప్రకటిస్తూ 12రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటరు జాబితాల సవరణ చేపట్టనున్నట్లు తెలిపింది. వాటిలోని నాలుగు రాష్ట్రాల్లో వచ్చే యేడాది ఎన్నికలు జరుగుతాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ కూడా ఆ నాలుగు రాష్ట్రాల్లో ఉన్నాయి. సిఇసి జ్ఞానేశ్ కుమార్ గత ఆదివారం (26, అక్టోబరు) రెండో విడత సర్‌ను ప్రకటించగానే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తాము దానిని అంగీకరించబోమనీ, తన రక్తంలోని ఆఖరి బొట్టు వరకు సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతాననీ ప్రకటించారు. మరోవంక తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా అదే వైఖరి కనబరిచారు. మమతా బెనర్జీ సిఇసిని చాలా నిశితంగా విమర్శిస్తూ సర్ పేరుతో 12 రాష్ట్రాల్లో ఓటు చోరీ ఆట ఆడేందుకు మోడీ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కుమ్మక్కయ్యారనీ, తాము వారి ఆట సాగనివ్వబోమనీ హెచ్చరించారు. బీహార్‌లో 69 లక్షల ఓటర్ల తొలగింపునకు దారి తీసిన సర్‌ని ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించి ఓటరు జాబితా మోసాలకు కుట్ర పన్నారని కూడా ఆమె ఆరోపించారు. సుప్రీంకోర్టులో ఈకేసు విచారణ పెండింగ్‌లో ఉండగా దేశ వ్యాప్తంగా సర్‌ను అమలు చేయడానికి ఎన్నికల కమిషన్ ఎందుకు తొందర పడుతోందని ప్రశ్నించారు. వెస్ట్ మిద్నపూర్‌కు చెందిన ఓ వృద్ధుడు ఇటీవల మరణించడానికి కారణం'సర్' అంటూ ముఖ్యమంత్రేఆరోపించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కుమార్తె



మమతా బెనర్జీ

ఇంటిలో ఉన్న ఆయన స్వగ్రామంలోని తన ఓటు పోతుందేమోననే బాధతో మరణించా డని ప్రచారం చేశారు. రెండు జిల్లాల్లో కాదు. రెండు రాష్ట్రాల్లో ఓటరుగా నమోదు చేయించుకొని కొన సాగుతున్నవారు నిజానికి లక్షల్లోఉన్నారు. అటువంటిదే బీహార్‌లోని జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్‌కిశోర్ వ్యవహారంకూడా. ఆయనకుబీహార్, బెంగాల్ రెండు చోట్లా ఓటుహక్కు ఉన్నట్లు కనుగొని ఇసి నోటీసులు జారీ చేసింది. పైకి ఎన్నో ఆదర్శాలువల్లించే ప్రశాంత్ కిశోర్ కే రెండుచోట్ల ఓటు హక్కు ఉన్నప్పుడు సాధారణ ప్రజలకు ఉండదని ఎలా చెప్పగలం! అటువంటిఅక్రమాలను కనుగొనడం, వాటిని ఏరివేయడం ఎన్నికల కమిషన్ విధి కనుక 'సర్' వంటి చర్యలను అమలు చేస్తూ ఉంటుంది. అర్హులైన ఓటర్లను ఇసిమాత్రం ఎందుకు తొలగిస్తుంది? అలా చేస్తే చరిత్రలో ఎంతచెడ్డపేరు మూటగట్టు కుంటుంది! పైగా అన్ని జాబితాలను పూర్తిగా స్థానిక కార్యాలలో సైతం ప్రదర్శిస్తున్నారు, కంప్యూటర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఎవరైనా చూడవచ్చు, ఎలాంటి అభ్యంతరాన్నయినా తెలియజేయవచ్చు. అటువంటప్పుడు ప్రక్రియను అడ్డుకోవడానికి ప్రయత్నించడం సబబుకాదుకదా! ప్రజాస్వామ్య హననానికి ఇసి యత్నిస్తున్నదనీ, ఆ చర్యలను తాము ఎదుర్కొంటామనీ తమిళ సిఎం స్టాలిన్ అనడంకూడా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఓటర్ల జాబితాల సవరణ ప్రజాస్వామ్య హనన మెలా అవుతుందో ఆయనకే తెలియాలి. ప్రజలను అలా రెచ్చగొట్టడంవల్ల ఆ నేతలకు లభించే ప్రయోజనమేమిటో మరి! ఓటర్లు వివిధప్రాంతాలకు వలస పోవడం, అనేకచోట్ల వారు రిజిస్టర్ చేసుకోవడం, మృతులపేర్లు జాబితాల నుంచి తొలగించకపోవడంవంటి అనేక కారణాలు ఓటరు జాబితాలసవరణ ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి. దానిని ప్రజాస్వామ్య హననంఅని ఎలాఅనగలం? తమిళనాడు, పశ్చిమబెంగాల్‌తో పాటు కేరళ, జార్ఖండ్ కూడా సర్‌నువ్యతిరేకిస్తున్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో అక్రమఓటర్లు అధికంగా ఉన్నారనీ, అందువల్ల ఆరాష్ట్రాలే సర్‌నువ్యతిరేకిస్తున్నాయనీ బిజెపి నేతలు వాదిస్తున్నారు. నిజానికి ఈవాదన కూడా సమర్థనీయం కాదు. అక్రమ ఓటర్లు అధికంగా ఉంటే అక్కడి ప్రభుత్వానికే తొలుత నష్టం సంభవిస్తుంది. అక్రమ ఓటర్లను జాబితాలనుంచి తొలగిస్తే ఆరాష్ట్రాలలోని పార్టీలకే తొలుతప్రయోజనం చేకూరుతుంది. పశ్చిమబెంగాల్‌లో బీహార్ కంటే ఎక్కువ అక్రమ ఓటర్లు ఉన్నారనీ, వారిని తొలగించకుండా ఎన్నికలు జరిపితేఅధికార తృణమూల్ కాంగ్రెస్‌కే ఎక్కువ నష్టమనీ పరిశీలకులు కూడా అంటున్నారు. కానీ మమత మాత్రం తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అన్నట్లుగా సర్‌ను అమలుచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అంటున్నారు. ఏదిఏమైనా తదుపరిఎన్నికలలోకూడా సర్‌వివాదమే ప్రధానంగాఉండేసూచనలే కనిపిస్తున్నాయి. ప్రజలను ఎవరుతప్పు దోవ పట్టించినా అది గర్హనీయమే. తాము కూర్చున్న కొమ్మనే నరుక్కునే నాయకులను ఏమనాలి? ●


నెదర్లాండ్స్

వాయవ్య ఐరోపాలోని చిన్నదేశంలో జరిగిన ఎన్నికలు ఇప్పుడు ప్రపంచదేశాల్లో చర్చా వేదికగా మారాయి. 1.85 కోట్ల మంది మాత్రమే జనాభా ఉన్న ఈ దేశం అభివృద్ధి చెందిన దేశంగానే భాసిల్లుతోంది. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న పివివి పార్టీని కాదని ఇప్పుడు ఆదేశ ప్రజలు డి66 డచ్ లిబరల్ ప్రగతిశీల పార్టీ అధికారం చేపట్టబోతోంది. అందులోనూ 38ఏళ్ల వయసున్న పిన్నయవసు ప్రధానిగా ఇప్పుడు ఆపార్టీ నేత రాబ్‌జెట్టెన్ ప్రధాని పీఠం ఎక్కబోతున్నాడు. అధికారంలో ఉన్న పివివి పార్టీ, డి66 పార్టీలు చెరొక 26సీట్లను గెలుచుకుంటుంటే ఇతరత్రా ఉన్న వివిడి 22 సీట్లు, పివిడిఎ జిఎల్20, సిడిఎ 18, జెఎ 21 పార్టీ తొమ్మిది, ఎఫ్వీడీ ఏడు ట్రిపుల్‌బి నాలుగు ఇలా సీట్లను పంచుకోనున్నాయి. ఎగ్జిట్‌పోల్స్ లో కూడా పివివి, డి66 పార్టీలకు 26 సీట్ల చొప్పున మాత్రమే వస్తాయని వేసిన అంచనాలు తప్పకుండా ఫలితాలు వచ్చాయి. మరొక్క స్థానంలో డి66 అభ్యర్థి గెలుస్తారన్న నమ్మకంతో ఇప్పుడు ఆ పార్టీకి 27 సీట్లుతో నెదర్లాండ్స్ లో అతిపెద్ద పార్టీగా అవతరిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు తర్వాత నెదర్లాండ్స్ లో జెట్టెన్ భవిష్యత్తు తేలిపోతుందని పరిశీలకుల అంచనా. ఎన్నికల్లో జెట్టెన్ లిబరల్స్ పార్టీ 16.9శాతం ఓట్లు సాధిస్తే వైల్డర్స్ ఫ్రీడమ్ పార్టీ 16.7శాతం ఓట్లు సాధించి డి66కు గట్టి పోటీగానే నిలుస్తోంది. బ్రిటిష్ వలసవాదుల నుంచి విముక్తి పొందిన దేశంగా నెదర్లాండ్స్ కు పేరున్నా ఇప్పటికీ రాజరికవ్యవస్థ కూడా అమలవుతోంది. అధ్యక్ష, ప్రధానులు అమెరికాను పోలిన పార్లమెంటు వ్యవస్థ కొనసాగుతోంది. ఇప్పటివరకూ అధికారం కొనసాగించిన వైల్డర్స్ పార్టీ ఇస్లాం వ్యతిరేక వైఖరి, వలసలపై కరుడు గట్టిన విధానంతో ప్రజలు కొంత వ్యతిరేకత చూపించారు. ఈసారి కూడా సంకీర్ణం తప్పదని రూఢి అయింది. ఇందుకోసం జెట్టెన్ ఇప్పటి నుంచే కసరత్తులు ప్రారంభించాడు. 150 సీట్ల పార్లమెంటులో అధికారం చేపట్టేందుకు కనీసం 76 సీట్ల మెజార్టీ మార్కు అవసరం అవుతుంది. ఇందుకోసం జెట్టెన్ ఇతర చిన్న పార్టీలన్నింటినీ కలుపుకుని ప్రభుత్వం ఏర్పాటు

# పిన్నవయసు ప్రధాని!

**గన్ని మోహన్**

చేయగలమన్న ధీమాను వ్యక్తం చేసారు. డచ్ ప్రజలు మనకు విజయం ఇచ్చారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తానని హామీ ఇచ్చినా ప్రభుత్వం ఏర్పాటు ఆయనకు సవాళ్లతో కూడు కున్నదే. ప్రస్తుత డి66, పివివి ఈ రెండు పార్టీలు మినహా మరేఇతర పార్టీకి ఆస్థాయి స్థానాలు రాలేదు. ఇక మిగిలిన విడివి 22, జిఎల్ 290, సిడిఎ 18 స్థానాలు రాబట్టుకోగలిగాయి. వీటిని బుజ్జగించి వాటి గొంతెమ్మకోరికలకు ఒకే చెపితే సులువుగానే జెట్టెన్ ప్రధాని కాగలుగుతారు. గతం నుంచి కూడా ఈ డచ్ దేశంలో ఏ ఒక్క పార్టీ కూడా 30 సీట్లకు మించి గెలిచింది లేదు. సంకీర్ణ ప్రభుత్వాలతోనే నెదర్లాండ్స్ నెట్టుకొస్తోంది. ఇపుడు కాబోయే ప్రధాని జెట్టెన్ పివిడిఎ, గ్రీన్‌లెఫ్ట్ అలయన్స్, క్రిస్టియన్ డెమొక్రాట్లను తనవైపు తిప్పుకునే వ్యూహాలు ముమ్మరం చేసారు. గతంలో కూడా ప్రభుత్వం ఏర్పాటైన 11 నెలలకే కూలిపోయింది. ఈసారి అలా కాకుండా పూర్తికాలం పనిచేసే విధంగా సంకీర్ణ భాగస్వాములను మెప్పించే పనిలో జెట్టెన్ ఉన్నారు. డచ్ ఓటర్లు ఎక్కువ ఓట్లు వేసిన పార్టీలు విధిగా తనకు మద్దతునిస్తాయన్న ఆశాభావం తో ఉన్నారు. నెదర్లాండ్స్ లో ఉన్న ఇళ్లకొరత, శరణార్థుల పెరుగుదల, అక్రమ వలసలను కట్టడి చేస్తానని దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపో తానని చెపుతున్న జెట్టెన్ ప్రసంగాలపై ఓటర్లు కూడా ప్రభావితులయ్యారు. ప్రస్తుత ప్రధాని డిక్ స్కూఫ్ మళ్లీ తానే ప్రధాని అవుతానన్న ధీమాతో ఉన్నారు. 2023లో ఎన్నికయిన స్కూఫ్ 11నెలలకే తన సొంత ప్రభుత్వాన్ని రద్దుచేసుకోవాల్సి వచ్చింది. తన సంకీర్ణ భాగస్వాములతో శరణార్థి, వలసల విధానాలపై విభేదించడంతో ఆయన ప్రభుత్వం కుప్పకూలి మళ్లీ ఎన్నికలకు వచ్చింది. అయితే క్రిస్మస్ నాటికి నేనే ప్రధాని అయి అందరినీ ఆశ్చర్య పరుస్తానని ఢంకా బజాయించి ప్రచారం చేసుకుంటున్నారు. ఈ తరుణంలో డి66 పార్టీ నేత జెట్టెన్ వ్యూహాలు ఎలా ఉంటాయన్నదే ఇతర పార్టీలకు అంతుబట్టకుండా ఉంది. డచ్ ప్రజల అభీష్టాన్ని అనుసరించి అన్ని పార్టీలు ప్రభుత్వం ఏర్పాటుకు కలిసి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. గృహ మార్కెట్‌తోపాటు వలసలు, శరణార్థులపై వైఖరి, వాతావరణం, ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలు ఇప్పుడు ప్రభుత్వానికి కీలకమని ఇందుకోసం భావసారూప్యత ఉన్న అన్ని పార్టీలు కలిసిరావాలని జెట్టెన్ ఇచ్చిన పిలుపునకు సానుకూల స్పందన కనిపించింది. జెట్టెన్‌కు ఉన్న ఆకట్టుకునే వ్యక్తిత్వం, క్లీన్‌కట్ ఇమేజ్, సానుకూల దృక్పథం, ప్రజల్లోకి చొచ్చుకుపోయే తత్వం వంటివి ఆయనకు ప్రధాని కాగల లక్షణాలుగా రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. అనుకున్నట్లుగానే టివిడిబేట్లలోను, చర్చా వేదికల్లోను, ఎన్నికల ప్రచారంలో కూడా జెట్టెన్ తనదైన శైలిలో దూసుకునిపోయారు. మరోసారి డిక్ స్కూఫ్ ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నా ఆయన అనుసరించిన అణిచివేత వైఖరి ప్రజలకు ఎంత మాత్రం రుచించలేదు. వలసలు, శరణార్థులను బలవంతంగా వెనక్కి పంపించడం, ఉక్రెయిన్ శరణార్థులపట్ల ఆయన అనుసరించిన కఠిన వైఖరి నెదర్లాండ్స్ ప్రజల్లో తీవ్ర వ్యతి రేకతను పెంచింది. దీనికితోడు దేశ ఆర్థిక వ్యవస్థ, ఆర్థికవృద్ధి, పారిశ్రామిక ఉత్పత్తి, సేవలరంగం రూపురేఖలను మార్చడంకంటే ఆయన ప్రతిపక్షాలను తొక్కిపెట్టేందుకే ఎక్కువ సమయం వెచ్చించారన్న భావన పెరిగిపోయింది. అందువల్లనే డచ్‌ప్రజలు ఇప్పుడు రాబ్‌జెట్టెన్ ఆయన పార్టీ డి66కి మొగ్గు చూపిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. దీనితో డచ్ చరిత్రలో అతిపిన్న వయసు ప్రధానిగా ఇప్పుడు రాబ్ జెట్టెన్ పదవీబాధ్యతలు చేపట్టనున్నారు. ●




రాబ్‌జెట్టెన్

# పారిశ్రామికవేత్తలకు భూముల ధారాదత్తం!

**బొల్లిముంతసాంబశివరావు**

ఆంధ్రప్రదేశ్లో ఏర్పడిన ఏ ప్రభుత్వమైనా బడా పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెడుతూనే ఉన్నాయి. నేడు చంద్రబాబు నాయకత్వాన ఉన్నకూటమి ప్రభుత్వం పరిశ్రమాధిపతులకు ఎంతోవిలువైన భూములను అప్పగిస్తూ నిర్ణయాలు తీసుకోవడంలో దేశంలోనే ముందు ఉన్నది. ప్రజల మనుగడకు భూమి ఆధారం. భూమికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అలాంటి భూమి ప్రజలవద్దే ఉండాలి తప్ప దోపిడీదారుల పరంకాకూడదు. గ్రామీణ రైతులకు వ్యవసాయ భూమి ప్రాణవాయువు లాంటిది. కన్నబిడ్డతో సమానంగా భూమిని రైతు కాపాడుకుంటాడు. సేద్యం ద్వారా తన కుటుంబాన్ని బతికించుకోవడమే కాకుండా దేశ ప్రజలకు ఆహారాన్ని అందించి వారినీ బతికిస్తున్నాడు. అంతటి ప్రాధాన్యత ఉన్నభూమిని రైతాంగం నుండి పాలకులు దూరం చేస్తున్నారు. ఇప్పటివరకు పాలించిన, పాలిస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రైతాంగ ప్రయోజనాలను పక్కన పెట్టి బడాపారిశ్రామికవేత్తల, విదేశీసంస్థల దోపిడీ ప్రయోజనాల కోసం భూమిని వినియోగించే విధానాలు అమలు జరుపుతున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం శరవేగంగా దీన్ని అమలుచేస్తున్నది. బ్రిటిష్ వలస పాలకులు, తమ అవసరాల కోసం నిర్మించే రైల్వేల నిర్మాణం కోసం ఇతర ప్రాజెక్టులకు భూసేకరణ కోసం 1870లో భూస్వాధీన చట్టం చేసింది. భూయజమానుల రక్షణ, భూమి విలువకు సంబంధించిన అంగీకారం లేనప్పుడు కోర్టు నిర్ణయం కోసం కలెక్టర్లు నిరించాలని ఆచట్టంలో పేర్కొన్నారు. దీనివల్ల చిన్న రైతులు భూమి విలువకన్నా చాలా ఎక్కువ మొత్తాన్ని కోర్టు ఖర్చులకు చెల్లించాల్సి రావటంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. 1870 చట్టంరైతాంగ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉండటంతో, ఆచట్టం వెడల వ్యతిరేకవ్యక్తమైంది. అలాంటి పరిస్థితుల్లో 1894లో మరొక భూసేకరణ చట్టాన్ని వలస పాలకులు చేయటం జరిగింది. ఈ చట్టం, ప్రజా ప్రయోజనాలకోసం భూమిని పొందేందుకు ప్రభుత్వానికి హక్కు కల్పించింది. భూసేకరణ ప్రక్రియను క్రమబద్ధీకరణ, న్యాయమైన పరిహారం నిర్ధారించడం, పర్యావరణ పరిణామాలను పరిగణలోకి తీసుకోవటం గురించి చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టంలో పునరావాసం (ఆర్‌అండ్‌ఆర్) గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోవటం వల్ల బాధిత కుటుంబాలకు ఆశ్రమం, ఉద్యోగాలు జీవనోపాధి లేకుండా పోయింది. భూమికి ఇచ్చేపరిహారం కూడా ప్రభుత్వ ఇష్ట ప్రకారం నిర్ణయించడం వల్ల చాలా తక్కువ పరిహారం లభించేది. ఈచట్టం కూడా రైతాంగ వ్యతిరేకమైనదే. ఈచట్టానికి అనుగుణంగా వలసపాలకులు మొదటిసారి భూసేకరణ ప్రారంభించారు. ఆవిధంగా దేశంలో భూసేకరణ ప్రారంభమైంది. అధికారమార్పిడి తర్వాత ఏర్పడిన స్వతంత్ర పాలనలో కూడా 2013 దాకా1894 చట్టాన్ని అనుసరించే దేశంలో భూసేకరణ, పరిహారం అమలు జరుగుతూ వచ్చింది. వలస పాలనలో చేసిన ఈ చట్టాన్ని రద్దుచేసి రైతాంగ ప్రయోజనాలకు అనుగుణంగా చట్టం చేయాలని రైతాంగం, రైతుసంఘాలు, ప్రజాతంత్ర వాదులు డిమాండ్ చేయడంతో ఆనాటి యుపిఎప్రభుత్వం 2013లో మరో భూసేకరణ చట్టం చేసింది. ఈ చట్టానికి 1894 చటమే ఆధారంగా ఉంది. ఈచట్టంలో న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించడం, ప్రభుత్వం భూమిని సేకరించే ముందు సామాజిక ప్రభావ అంచనాను పరిగణలోకి తీసుకోవటం, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో కూడిన ప్రాజెక్టులకు భూమిని సేకరించడానికి ప్రభావిత కుటుంబాల్లో కనీసం 70 కుటుంబాల ముందస్తు అనుమతి తప్పనిసరి, పట్టణప్రాంతంలో తీసుకునే భూమికి, భూమివిలువ కంటే రెట్టింపు, గ్రామీణ ప్రాంతాల్లో నాలుగురెట్లు ఎక్కువ పరిహారం ఇవ్వాలని చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టంలో కూడా పరిహారం పెంపు, ముందస్తు అనుమతి, పునరావాసం గురించి పేర్కొన్నారే తప్ప భూసేకరణకు రైతు అనుమతి గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో రైతుల భూములను ఈచట్టం ద్వారా కట్టబెడుతుంది. గ్రామ సభల తతంగం ఎలాంటిదో ప్రజలకు



బాగానే అనుభవం ఉంది. అమెరికా, ఇంగ్లండ్ దేశాల్లో తమకు అవసరమైన భూమిని పారిశ్రామికవేత్తలు రైతుల నుండి కొనుగోలు చేస్తారు. ప్రభుత్వాలు సేకరించవు. అలాంటి విధానాన్ని భారత పాలకులు ఎందుకు అమలు జరపరు. సెజ్ల ఏర్పాటు బడా పారిశ్రామిక వేత్తలకు భూములు కేటాయించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నది. 1894 చట్టాన్ని అనుసరించి 2013 దాకా భూసేకరణ కొనసాగింది. ఈచట్టాన్ని అనుసరించే 2005లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ఆర్థికమండల్ల (సెజ్) చట్టం చేసిపరిశ్రమల పేరుతో వేలాది ఎకరాల రైతుల, పేదల అసైండ్భూములను బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టింది. సెజ్చట్టం కొత్త భూఎస్టేట్ దారుల ఏర్పాటుకి దారితీసింది. కిరణ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సెజ్ల పేరుతో పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయింపు కొనసాగించింది. ప్రైవేట్ సంస్థలకు భూములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012లో భూకేటాయింపుల విధానం అమల్లోకి వచ్చినప్పటికీ, గత13సంవత్సరాల్లో రాష్ట్ర పాలకులు బడా పారిశ్రామికవేత్తలకు పెద్దఎత్తున భూములు ఇచ్చారు. ల్యాండ్ మేనేజ్మెంట్ అథారిటీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలకు 1,82,270 ఎకరాలను కేటాయించారు. వీటి విలువ లక్ష కోట్లరూపాయలు. భూకేటాయింపుల్లో ఎక్కువ భాగం ఏపీఐఐసీదే. పరిశ్రమలు, కంపెనీలస్థాపనకు, ల్యాండ్బ్యాంకు పేరిట ఏపీఐఐసీకి 64,788 ఎకరాలు కేటాయించారు. ఈ భూములను పరిశ్రమలస్థాపన పేరుతో తక్కువ ధరకు పరిశ్రమాధిపతులకు కేటాయించారు. ఇవికాకుండా సోలార్, విండ్, ఇతర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం 42,084 ఎకరాలు కేటాయించింది. రాజధాని పేరుతో రైతుల భూములు స్వాధీనం 2014 ఎన్నికల్లో గెలిచిన టిడిపి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో ప్రైవేటీకరణ విధానాలను అమలు జరిపింది. బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంది. ప్రపంచంలోనే గొప్పరాజధాని పేరుతో, దేశ, విదేశీ బడాపారిశ్రామిక వేత్తలకు భూములు కట్టబెట్టేందుకు 34 వేల ఎకరాలను ల్యాండ్పూలింగ్పేరుతో రైతుల అసైన్డ్భూములను తీసుకున్నది. 2019ఎన్నికల్లో గెలుపొందిన వైసిపి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రభుత్వం కూడా పెట్టుబడిదారీ అనుకూల విధానాలను అమలుచేస్తూ, పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయించింది. 2024లో మరోసారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు పెద్దఎత్తున భూసేకరణ ప్రారంభించాడు. భూసేకరణ వల్ల భూములకు 2013 భూసేకరణ చట్టంప్రకారం పరిహారం ఎక్కువ ఇవ్వాల్సి వస్తుందని గత ల్యాండ్పూలింగ్మాదిరిగా మరో 44 వేల ఎకరాలను సేకరిస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించాడు. దీనిపైరైతుల్లో తీవ్రవ్యతిరేకత వ్యక్తమైంది. ఇవికాక ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రకారం ఏపీలోలక్షా 4వేల ఎకరాలకుపైగా భూమిల్యాండ్బ్యాంకుల్లో ఉంది. అనేక రాష్ట్రాల్లో 500లేక 1000 ఎకరాల్లో మంచి రాజధానుల ఏర్పాటు జరిగింది. ఏపీలో రాజధానికోసం లక్షఎకరాల సేకరణ ఎందుకు? ఈభూములను పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టటానికే గదా! కూటమి ప్రభుత్వం అతిచౌకగా రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకుభూములు కేటాయిస్తూ మార్చి 2025న ఉత్తర్వులు జారీచేసింది. మంత్రుల బృందం సిఫార్సుల మేరకు ఈకేటాయింపులు జరిగాయి. ఇంకా అనేక సంస్థలకు భూకేటాయింపులకు కూటమి ప్రభుత్వంనిర్ణయంతీసుకుంది. ఈ సెజు ముందుకు సాగలేదు. ఇంకా అనేక సెజ్ల పరిస్థితి కూడా ఇలాగేఉంది. సెజ్ల నిమిత్తం టిడిపిప్రభుత్వం 2018లో 18,242 ఎకరాలను కేటాయించింది. ఇందులో 7,355 ఎకరాలు మాత్రమే వినియోగించబడ్డాయి. సెజ్లద్వారా లభించిన ఉద్యోగాలు నామమాత్రమే. సెజ్ యాజమానులుమాత్రం ప్రభుత్వం ఇచ్చిన భూములు, రాయితీలద్వారా లబ్దిపొందగా, రైతులు మాత్రం భూములు కోల్పోయారు. రాష్ట్రంలోఏపార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రైతాంగ వ్యతిరేక విధానాలనే అమలు జరుపుతున్నాయి. సెజ్లు, పరిశ్రమల పేరుతో రైతుల, ప్రభుత్వ భూములను బడాపారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నాయి. నేడుచంద్రబాబు ప్రభుత్వం బడాపారిశ్రామిక వేత్తలకు కారుచౌకగా కట్టబెట్టడాన్నివ్యతిరేకిస్తూ, రైతులనుండి భూసేకరణను విరమించాలని, ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని గ్రామీణపేదలు, రైతాంగం ఉద్యమించాలి. ●

# విజయవాడ వార్త



## ఇంటర్న్‌షిప్‌కు ఏఎన్‌యు విద్యార్థుల ఎంపిక

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు1, ప్రభాతవార్త: వర్సిటీ విద్యార్థులు ప్రతిష్టాత్మక డాక్టర్ రెడ్డి లాబొరేటరీస్‌లో ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకు బోటనీ అండ్ మైక్రోబయాలజీ నుంచి అరిస లక్ష్మీ అనూష, జి.సత్తిబాబు, భావనా, బయోకెమిస్ట్రీ నుంచి వేమూరి శైలజ, బయో టెక్నాలజీ విభాగం నుంచి రోహిణి లింగుడు, సొంగా అజయ్ సుజిత్‌లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 3వ తేదీ నుంచి 2026మే 31వరకు ఈ ప్రోగ్రామ్ కింద ఆయా విధులను నిర్వహించనున్నారు. ఈ సమయంలో వారికి నెలకు రూ.25వేలు స్టైఫండ్‌గా పొందనున్నారు. ఇంటర్న్‌షిప్ విజయవంతంగా పూర్తిచేసి ప్రతిభ కనబర్చిన వారికి ఏడాది రే.5లక్షల వార్షిక వేతనంతో శాశ్వత ఉద్యోగాలు పొందుతారని వర్సిటీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ యం.డి తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వీసి ఆచార్య గంగాధరరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, విభాగాధిపతులు డాక్టర్ వి.ఉమామహేశ్వరరావు, డాక్టర్ పి.కిరణ్మయి, డాక్టర్ పి.సుధాకర్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్‌లు డాక్టర్ యు.సూర్య కామేశ్వరిలు విద్యార్థులను అభినందించారు.



## అవినీతిని అడ్డుకునేలా యువత ఎదగాలి: వీసి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు1, ప్రభాతవార్త: 75ఏళ్ళ స్వాతంత్ర్యంలో భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా చెప్పుకుంటున్న ఈ రోజుల్లో ఇంకా అవినీతి, ఆర్థిక అసమానతలు వంటివి ఉన్నాయని వాటిని అడ్డుకునేలా నేటి యువత ఎదగాలని ఇన్‌చార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు అన్నారు. వర్సిటీలోని బాలమోహన్‌దాస్ సెమినార్ హాల్‌లో శనివారం విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ దేశంలో అవినీతిని పారద్రోలేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. విజిలెన్స్ లో భాగంగా లంచంపై విజల్ వేసినందుకు ఆరోజుల్లో కొందరు చంపబడ్డారని గుర్తుచేశారు. ప్రస్తుతం అవినీతి లేదని కప్పిపుచ్చలేమన్నారు. ఉన్నదానిని అడ్డుకునేలా యువత ఎదగాలని పిలుపునిచ్చారు. రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ మనదేశం దశాబ్దాల నుంచి అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉందని దేశం అభివృద్ధికి ప్రధానంగా ఆర్థిక అభివృద్ధి దోహదపడుతుందన్నారు. దేశంలో ఆర్థిక పరమన అభివృద్ధికి మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు సంస్కరణలు తెచ్చారని, ఆయన మంత్రి వర్గంలో ఆర్థిక శాఖా మంత్రి ఉన్న డాక్టర్ మన్మోహన్ సింగ్ మంచి పాలన అందించారని పేర్కొన్నారు. యువత దేశనిర్మాణంలో భాగస్వాములుగా నిలవాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ యువత నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. అవినీతి, లంచం అనేవి అభివృద్ధిని అడ్డుకుంటాయన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్ మాట్లాడుతూ అవినీతిపై ప్రశ్నించేలా యువత ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తేజోమూర్తి, యూజి పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.వి.కృష్ణారావు, సిఇ ఆలపాటి శివప్రసాదరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కావూరి శ్రీనివాసరావు, వై.రాధాకృష్ణ, కోఆర్డినేటర్‌లు, అధ్యాపకులు, అతిథి అధ్యాపకులు, పరిశోధకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వితంతు గిరిజన మహిళ ఇంటిముందు ఇనుపకంచె తొలగించాలని వినతి

ఎ కొండూరు, నవంబర్ 1, ప్రభాతవార్త : తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు కృష్ణారావుపాలెం పంచాయతీ శివారు దీప్లానగర్ తండా గ్రామంలో అదే తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఒక కుటుంబాన్ని ఇంట్లో నుండి బయటకు రాకుండా ఇంటిదారి ముందు దౌర్జన్యంగా ఇనుప కంచె వేయగా గత 50 ఏళ్లుగా ఆ ఇంట్లో నివాసం ఉంటున్న బాధితురాలు భూక్యా సక్రి (వితంతు)ను బెదిరిస్తూ భరోతు అయ్యా, భరోతు రమేష్ అనే ఇద్దరు వ్యక్తులు ఈ స్థలం గ్రామకంఠమని నీ ఇంటిస్థలం నీది కాదని చంపేస్తామని బెదిరించి ఇంటిదారి ముందు ఫెన్సింగ్ వేసి నానా ఇబ్బందులు పెడుతున్నారు. ఈ వైనంపై బాధితురాలు సక్రి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా విఆర్వో వచ్చి పరిశీలించారే తప్ప ఎటువంటి న్యాయం చేయలేదని ఈ విషయమై తిరువూరు ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు సక్రి శనివారం మీడియా ముందు వాపోయింది. తనను బెదిరిస్తున్న ఇద్దరి నుండి తనకు ప్రాణ రక్షణ కల్పించి తన ఇంటిముందు దౌర్జన్యముగా వేసిన ఇనుపకంచెను వెంటనే తొలగించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు జిల్లా పోలీస్ కమీషనర్‌కు, మానవ హక్కుల కమీషన్‌కు విజ్ఞప్తి చేశారు.



## విద్యార్థుల నైపుణ్యపెంపులో శాంసంగ్ కృషి

విజయవాడ, ప్రభాతవార్త ,నవంబర్ 1: సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ లో శిక్షణ పొందిన 1600 మంది విద్యార్థులకు యోగి బాబా గంభీర్‌నాథ్ ఆడిటోరియంలో యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ చేతులమీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారని శాంసంగ్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. అనంతరం యుపి సిఎం డిజిటల్ అభివృద్ధికి శాంసంగ్ చేసిన కృషిని ప్రశంసించారన్నారు. తమ ఈక్యాంపస్ ఇప్పుడు 10 రాష్ట్రాల్లో 2025 నాటికి దేశవ్యాప్తంగా 20 వేల మంది విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంగా పెట్టుకున్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



విజయవాడ, ప్రభాతవార్త ,నవంబర్ 1 : జయహో వాకర్స్ క్లబ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో విజయవాడ సత్యనారాయణపురం పార్క్ దగ్గర పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలల తో అలంకరించి ఘన నివాళులర్పించారు. పేదవారికి, పాదచారులకు పండ్లు, బిస్కెట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా జయహో వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లా జయశ్రీ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 54 రోజులు నిరాహార దీక్ష చేయడం వల్ల నవంబర్ 1 ,1956 తేదీ న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందని, ఆయన ప్రముఖ స్వాతంత్ర యోధులని, మానవ సేవయే మాధవ సేవగా భావిస్తూ గాంధీజీ అడుగుజాడల్లో నడిచి ఆనేక సత్యాగ్రహాల్లో పాల్గొని శిక్ష అనుభవించిన మహోన్నత వ్యక్తి వారిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు .ప్రెసిడెంట్ కొల్లా జయశ్రీ మరికొందరు ప్రజా సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజన యోధుల త్యాగాలు చిరస్మరణీయం

విజయవాడ ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్, ప్రభాతవార్త ,నవంబర్ 1: మహనీయుల ఆశయాలు స్ఫూర్తిగా ముందడుగు వేయాలి కేంద్ర, రాష్ట్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి సుస్థిర చేకూరాలి ఎదగాలి.. ఎదిగేందుకు తోడ్పడాలి మూలాలను మరవకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సముపార్జించుకోవాలి గిరిజన స్వాభిమాన ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రజానాలను కాపాడేందుకు భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించాలనే మహోన్నత లక్ష్యంతో ఎందరో గిరిజన యోధులు ప్రాణాలొడ్డి పోరాటం చేశారని, వారి త్యాగాలు చిరస్మరణీయమని.. మహనీయుల ఆశయాలు స్ఫూర్తిగా ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలని జిల్లా



కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఈ నెల 15న జన జాతీయ గౌరవ దినోత్సవం (బిర్సా ముండా జయంతి) సందర్భంగా ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు గిరిజన స్వాభిమాన ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. గిరిజన సంక్షేమం కోసం విశేష కృషిచేస్తున్న వారితో కలిసి బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాం గంటం దొర తదితర యోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమం కోసం ఆరోగ్యం, ఆవాసం, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, తాగునీరు, విద్య, మౌలిక వసతుల కల్పన తదితరాల్లో వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదుగుతూ తోటివారు ఎదిగేందుకు చేయూతనివ్వాలన్నారు. ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకొని, సుస్థిర ఉపాధిని, జీవన ప్రమాణాలను సొంతం చేసుకోవాలన్నారు. సంస్కృతీ సంప్రదాయ మూలాలను మరచిపోకుండా మరోవైపు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎ.కొండూరు, గిరిజన తండాల్లోని గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థాయిలో కమిటీలు పనిచేస్తున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు జీవనోపాధి రుణాలను సరైన విధంగా ఉపయోగించుకుంటూ తమతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గిరిజన స్వాభిమాన ఉత్సవాల ప్రాధాన్యతను జిల్లా గిరిజన సంక్షేమం, సాధికారత అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి వివరించారు. గిరిజనుల విద్యకు, నైపుణ్యాభివృద్ధికి బాల భవన్ చేస్తున్న కృషిని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోసెఫ్ తంబి వివరించారు.

## ఉదయం 6 గంటలకల్లా పెన్షన్లు అందించాలి : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 1,ప్రభాతవార్త: ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని,పెన్షన్‌దారుల ఇంటి వద్దకు వెళ్ళి ఖచ్చితంగా పెన్షన్ అందించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు.శనివారం ఉదయం పటమట,వివేకానంద కాలనీ వీధి,పరిసర ప్రాంతాలని పర్యటించి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఆ ప్రాంతాల్ల గల పెన్షన్‌దారుల ఆథార్ కార్డు పరిశీలించి,ఫేస్ రికగ్నిషన్(ఎఫ్ఆర్ఎస్) ద్వారా చెక్ చేసి, వ్యాసం రాజ్యలక్ష్మి,అచ్చాలు,గౌరీ లకి పెన్షన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్ళకు ఉన్న సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల పెన్షన్ వస్తుందా లేదా ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా,ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి,ప్రతి నెలా ఇస్తున్న పెన్షన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని,పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్ళి ఖచ్చితంగా పెన్షన్ అందించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని సర్కిల్-1 పరిధిలో 20,376 పెన్షన్లు,సర్కిల్-2 పరిధిలో 25,793,సర్కిల్-3 పరిధిలో 20,381 పెన్షన్లు ఉన్నాయని,వారందరికి సిబ్బంది సకాలంలా పెన్షన్‌లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఆ ప్రాంతాల్లో ఉన్న పార్క్ వద్దకు వెళ్ళి 7 గంటలైనా సరే పార్క్ ఎందుకు తెరవలేదని ఆగ్రహించారు. సకాలంలో పార్కు తెరిచేలా అధికారులు పర్యవేక్షిస్తుండాలని నగరంలో పార్కులను సకాలంలో తెరవాలని అధికారులను ఆదేశించారు.తదుపరి పటమట వద్ద గల అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. అక్కడకు వచ్చిన ప్రజలతో మాట్లాడి స్వయంగా ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ పరిశుభ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. త్రాగునీరు,వాడుక నీరు నిరంతరాయంగా రావాలన్నారు. నోడల్ ఆఫీసర్లు అందరూ తమ తమ అన్న క్యాంటీన్‌లను ప్రతి రోజు వీక్షించి ఎటువంటి లోపాలు ఉన్న వెంటనే సరిచేయాలని,ఎటువంటి రిపేర్లు ఉన్న వెంటనే మరమ్మత్తులు చేయించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కమీషనర్‌తో పాటు జోనల్ కమీషనర్-3 కె.షమ్మీ,సిడిఓ-3 ఉమామహేశ్వరి,విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.



## వేకువజామునే మొదలైన పెన్షన్ల పండగ

తిరువూరు, నవంబర్ 1, ప్రభాతవార్త : తిరువూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వేకువజామునే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి పరిసే రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 16వ వార్డు అధ్యక్షులు మరియు కార్యదర్శులు మరియు బూత్ కన్వీనర్ సమక్షంలో అవ్వ తాతలకు ప్రతినెల 1వ తారీఖున స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందించడం జరుగుతుంది. ఈరోజు వేకువ జామునే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సచివాలయం సిబ్బందితో కలిసి వార్డుల్లో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి పరిసే రామలింగేశ్వరరావు తిరువూరు పిఎసిఎస్ అధ్యక్షులు కంచి రఘు ప్రవీణ్ 16వ వార్డు కౌన్సిలర్ జీడిమళ్ళ సత్యవతి, ఇన్చార్జి సోమవరపు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ఆలపాటి గంగరాజు బూత్ కన్వీనర్ నాగారపు అప్పారావు తదితరులు పాల్గొనడం జరిగింది.





## అమరజీవి పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శం



తిరువూరు, నవంబర్ 1, ప్రభాతవార్త : ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తిరువూరు పట్టణ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఆయన మాట్లాడుతూ తెలుగు వారి కోసం ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటానికి నాంది పలికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహా గొప్ప వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శమని ఆయన జీవిత విశేషాలు గురించి తెలపడం జరిగినది.

## పేదలకు సేవతోనే ఆత్మసంతృప్తి

ఎ కొండూరు, నవంబర్ 1, ప్రభాతవార్త : విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కేంద్రంగా గత 20ఏళ్లుగా పనిచేస్తున్న సూఫీ సేవా సదన్ ట్రస్ట్ కాషానయే రహమత్ 20వ వార్షికోత్సవం సందర్భంగా నూతన కార్యాలయాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభి స్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ షేక్ మొహమ్మద్ ఫైజాన్ శనివారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఫైజాన్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి ఆపదలో ఉన్న వారికి ఆకలిగొన్న అన్నార్తులకు క్షుద్బాధ తీర్చడం తమ సహాయ సహకారాలు అందిస్తూ మానవసేవే మాధవసేవగా భావించి ఎన్నో గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోని నలుమూలల దూసుకెళుతున్నారు. తండ్రి స్వర్గీయ షేక్ అబ్దుల్లా బాషా వారసుడిగా తెలుగుదేశం పార్టీలో గత 25 సంవత్సరాల నుండి ఎన్నో పదవులు నిర్వహిస్తూ పార్టీ పటిష్టతకు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తూ సేవలందిస్తున్నట్లు ప్రస్తుత టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫైజాన్ తెలిపారు.



## 3న సూఫీ సేవా సదన్ ట్రస్ట్ నూతన కార్యాలయ ప్రారంభం

ఎ కొండూరు, నవంబర్ 1, ప్రభాతవార్త : సూఫీ సేవా సదన్ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 3న మధ్యాహ్నం 12 గంటలకు ట్రస్ట్ కార్యాలయాన్ని హెచ్‌బి కాలనీ శ్రీరస్తు శుభమస్తు ఫంక్షన్ హాల్ ఎదురుగా భవానీపురం విజయవాడలో ఎంపి కేశినేని శివనాధ్ (చిన్ని) చీఫ్‌గెస్ట్‌గా పాల్గొని ప్రారంభిస్తారని ట్రస్ట్ చైర్మన్ ఎస్ఎం ఫైజాన్ తెలిపారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యేలు, వివిధ కార్పోరేషన్ చైర్మన్‌లు, మైలవరం నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొంటారని అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫైజాన్ కోరారు.

## 'సిఎం చంద్రబాబుకు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు'



ఎ కొండూరు, నవంబర్ 1, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొల్లె పోగు చిట్టిబాబు సచివాలయ ఉద్యోగులతో కలిసి ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అందచేశారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం



గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 1: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఆలయ బోర్డు మెంబర్ ఏవీ రమణ, టీడీపీ ఎన్ఆర్ఐ వింగ్ చప్పిడి రాజశేఖర్, నేతలు పర్చూరి కృష్ణ, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన గొప్ప మహనీయులు పొట్టి శ్రీరాములు అని స్మరించారు.

## మొంథా తుఫాను రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన మంత్రులకు,ప్రజాప్రతినిథులకు అధికార యంత్రాంగానికి సిఎం చేతుల మీదుగా అభినందన

విజయవాడ,నవంబరు 1,పభాతవార్త ప్రతినిధి: మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో భాగంగా అత్యుత్తమంగా పనిచేసిన మంత్రులు,అధికార యంత్రాగాన్ని సిఎం చంద్రబాబునాయుడు అభినందించారు. ఈ సందర్భంగా శనివారం ఉండవల్లి లోని సిఎం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యరకమంలో సైక్లోన్ నేపథ్యంలో నిడదవోలు నియోజక వర్గంలో అత్యుత్తమంగా పనిచేసినందుకు మంత్రి కందుల దుర్గేష్‌ను సిఎం చంద్రబాబు నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు మంత్రి దుర్గేష్‌ను సైక్లోన్ మొంథా ఫైటర్‌గా గౌరవిస్తూ మెమొంటోతో పాటు సన్మాన పత్రం అందచేశారు.తుఫాను సమయంలో ప్రదర్శించిన అంకితభావం ,నాయకత్వం,ప్రజలను సంసిద్ధులను చేయడం,సహాయక చర్యల్లో అవిశ్రాంత కృషికి గుర్తింపుగా సహచర మంత్రులతో పాటు మంత్రి కందుల దుర్గేష్‌కు సిఎం చంద్రబాబు నాయుడు సన్మానపత్రం అందించారు. అలాంటి విపత్కర సమయంలో పౌరుల భద్రత,శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో ప్రజాసేవ అత్యున్నత ప్రమాణాలకు నిదర్శనంగా నిచిన మంత్రి కందుల దుర్గేష్ సేవలను సిఎం చంద్రబాబునాయుడు కొనియాడుతూ హృదయపూర్వక ప్రశంసలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆర్టీజీ సెంటర్ నుంచి రియల్ టైంలో పర్యవేక్షణ చేయడం,రక్షణ,సహాయక చర్యల్లో పూర్తి స్థాయిలో టెక్నాలజీ నివియోగించడం, ప్రభుత్వ ముందస్తు చర్యలతో ఆస్థి,ప్రాణ నష్టం తగ్గించడం,అధికార యంత్రాంగాన్ని,ప్రజలను అప్రమత్తం చేయడం,నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న వారిని ఆదుకోవడం,వారికి పునరావాసం కల్పించడం,తుఫాను తగ్గాక సాధారణ పరిస్థితులు తీసుకురావడం,సమస్యలకు తగు పరిష్కారం చూపడంలో సిఎం చంద్రబాబు నాయుడు తనదైన మార్క్ చూపించారని తెలిపారు. సమర్థ పాలనలో సమిష్టి కృషి వల్లే మొంథా తుఫాన్‌ను ధీటుగా ఎదుర్కొని విజయం సాధించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ప్రకృతి విపత్తును నివారించే అంశం లేదు కాబట్టి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో మంత్రులు,ప్రజా ప్రతినిథులు,అధికారులు,కూటమి నాయకులు,కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేశారని వారందరి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైందని మంత్రి దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొంథా తుఫాన్ ఎదుర్కోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

### మంత్రి సుభాష్‌కు సిఎం చంద్రబాబు ప్రశంసలు

ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్వగృహంలో మొంథా తుఫాన్‌లో మెరుగైన సేవలు అందించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను సిఎం చంద్రబాబు ప్రశంసాపత్రం,జ్ఞాపికతో సత్కరించారు. అటు కోనసీమ జిల్లాలోనూ,ఇన్చార్జి మంత్రిగా ఉన్న కృష్ణాజిల్లాలోనూ తీసుకున్న మెరుగైన తుఫాను సహాయక చర్యల పట్ల సిఎం ప్రత్యేకంగా అభినందించారు.

### 13 గంటల్లోనే డీఎన్ఏ పరీక్షలు పూర్తి

### ఫోరెన్సిక్ ప్రయోగశాల డైరెక్టర్ సహా బృందాల్ని అభినందించిన డిజీపి హరీష్‌గుప్తా

కర్నూలు శివారులో జరిగిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనలో సజీవ దహనమైన వారి మృతదేమాలకు 13 గంటల వ్యవధిలో డిఎన్ఏ పరీక్షలు పూర్తి చేసి నివేదికలు ఇచ్చినందుకు ఏపీ ఫోరెన్సిక్ ప్రయోగశాల డైరెక్టర్ పాలరాజు,సంబంధిత బృందాల్ని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా శుక్రవారం అభినందించారు. డీఎన్ఏ ప్రొఫైలింగ్ వేగంగా చేయడం వల్ల మృతదేహాలను త్వరితగతిన భాధితుల కుటుబీకులకు అందచేయడం సాధ్యపడిందని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో లభ్యమైన భౌతిక,రసాయన,జీవ నమూనాలను విశ్లేషించి,సీన్ రీక్రియేషన్ లోనూ ఫోరెన్సిక్ బృందాలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఫోరెన్సిక్ విశ్లేషణలో భాగస్వామ్యమైన 16 బృందాల్లోని సభ్యులను డీజీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రశంసాపత్రాలను అందచేశారు.

## ప్రజా ఫిర్యాదులతో కమీషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

గుంటూరు నగరపాలక సంస్థ,నవంబర్ 1,ప్రభాతవార్త : జిఎంసి పరిధిలో ఏఈల వారీగా ప్రజలకు తాగునీటి సరఫరా,డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా మౌలికవసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజల నుండి అందే ఫిర్యాదులను సానుకూల ధోరణితో అర్థం చేసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిఎంసి పులి శ్రీనివాసులు తెలిపారు.శనివారం కమీషనర్ కావేరి నగర్,కెవిపి కాలనీ మెయిన్‌రోడ్డు,ఇన్నర్ రింగురోడ్డులోని శ్రీరామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలనుండి అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నేరుగా పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కావేరి నగర్‌లో ప్రజలు తాగునీటి సరఫరా సమస్య పరిష్కారానికి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని,పైప్‌లైన్ ఏర్పాటుకు కమీషనర్ నేరుగా పైప్ లైన్ రావడానికి ప్రైవేట్ స్థల యాజమానితో మాట్లాడి ఒప్పించారు.కావేరి నగర్ మెయిన్‌రోడ్డు గోతులతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉండడం గమనించి,తక్షణం చిప్స్ డస్ట్‌తో సరిచేయాలని ఏఈని ఆదేశించారు.అనంతరం ఇన్నర్‌రింగురోడ్డులోని పలు ప్రాంతాలను పరిశీలించి,నూతన రోడ్డు నిర్మాణానికి ముందు తప్పనిసరిగా డ్రైన్ నిర్మాణం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఏసిపి రెహ్మాన్,డిఈఈ రమేష్‌బాబు,ఎస్ఎస్ అంగడి రాజేష్,పట్టణ ప్రణాళిక,ఇంజనీరింగ్ ప్రజారోగ్య అధికారులు,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ -- వృద్ధుల ముఖాల్లో వెలుగులు

గుంటూరు నగరపాలక సంస్థ,నవంబర్ 1,ప్రభాతవార్త : ప్రతినెలా 1వ తేది ఉదయాన్నే ఇంటి వద్దకే పెన్షన్ అందుతున్నందుకు వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని,శనివారం కావేరి నగర్‌లో పెన్షన్ పంపిణీలో నగర కమీషనర్ పులి శ్రీనివాసులు అన్నారు.ఉదయం 6గంటలకే పెన్షన్ పంపిణీ ప్రారంభమవా ్వలని,పంపిణీని లబ్ధిదారుల ఇంటి వద్దనే జరిగేలా నోడల్ అధికారులు సమీక్షించాలన్నారు.ఈ సందర్భంగా కమీషనర్ స్వయంగా ఆయా వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

## తుఫాను బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

గుంటూరు వెస్ట్ నవంబర్ 1 ప్రభాతవార్త : గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల విశ్రాంత భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు మేక తులసమ్మ మోంథా తుఫాను బాధితులకు గుంటూరు శివారు ప్రాంతం నాగరాజు కాలనీ వాసులకు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు బియ్యం కందిపప్పు నూనె తదితర వస్తువులను గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గుంటూరు నగరం మేయర్ కోయిలమూడి నాని, లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రఘువ శర్మ, డాక్టర్ విజయ, డాక్టర్ అనురాగ్గా, డాక్టర్ శ్రీనివాసరావు, హార్ట్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు. గతంలో కూడా పులుసుమ్మ విజయవాడలో తుఫాను వచ్చిన సందర్భంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 5 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అందజేశారు

## ఘనంగా జాతీయ గౌరవదివస్

గుంటూరు వెస్ట్,నవంబర్ 1,ప్రభాతవార్త : జాతీయ గౌరవ దివస్ శనివారం ఘనంగా జరిగింది.బిరా ్స ముండా జయంతి సందర్భంగా స్థానిక గిరిజన సంక్షేమ కళాశాల ప్రాంగణంలో "జాతీయ గౌరవ దివస్" గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొని బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారత ఆదివాసీ స్వాతంత్ర్య పోరాటానికి జెండా పట్టిన ధీశాలి బిరా ్స ముండా అన్నారు.చిన్న వయస్సులోనే బ్రిటిష్ పాలకులు,భూస్వాముల దోపిడిపై పోరాటం చేశారన్నారు.

## జగన్ నోరు విప్పితే అన్ని అబద్ధాలే

### -ఏపీ వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 1: మొంథా తుపాను పేరుతో ప్రభుత్వంపై వైఎస్ జగన్ చేస్తున్న విమర్శలపై ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఘాటుగా స్పందించారు. ఆయన ఇంగితజ్ఞానం లేకుండా పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత ఐదేళ్ల జగన్ పాలనలో రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలిసిందే. అప్పులు, నిరాశలు, పంట నష్టాలు ఇవన్నీ రైతులు అనుభవించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తుపాను ముందే చర్యలు తీసుకొని ప్రాణ నష్టం తగ్గించింది. దానిని కూడా విమర్శించడం విడ్డూరం. ప్రజల కళ్లముందు జరిగిన వాస్తవాలను మర్చిపోయి, కూటమిపై నిందలు వేయడం ఆయన అలవాటుగా మారింది అని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరదలు, తుపానులు వచ్చినప్పుడు ఆ ప్రాంత ప్రజలకు కనీసం ముఖం చూపించని చరిత్ర ఆయనదన్నారు. వరదలు వచ్చిన నెల తర్వాత కూడా రెడ్ కార్పెట్, స్టేజీలు, ఇనుప బారికేడ్లు, వేలాది మంది పోలీసుల రక్షణతో వెళ్లి, రైతాంగాన్ని 200 మీటర్ల దూరం నుండి మాట్లాడిన వైనాన్ని మీడియా చూపించిందని, ప్రజలు చూశారని గుర్తు చేశారు. వరదల్లో వైసీపీ పార్టీ నాయకులు కనీసం తినడానికి కూడా సాయం అందించకపోతే తెలుగుదేశం పార్టీ (ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా) ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులు అందించి ధైర్యం చెప్పిందన్నారు. గురించి ప్రస్తావిస్తూ, "నా పాలనలో 16 మంది మాత్రమే చనిపోయారు, కంట్రోల్ చేశాను" అని జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని, కానీ అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన పింఛా నది వరదలల్లో 42 మంది గల్లంతయ్యారని ఆయన ప్రభుత్వ రికార్డులే చెప్పాయని అన్నారు. వేలాది పశుసంపద, వేలాది ఎకరాల పొలాలు నష్టపోయినా పట్టించుకోకుండా నెల రోజుల తర్వాత వెళ్లారని, ఆ సమయంలో కూడా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోనే ఆ కుటుంబాలను ఆదుకుంది రాష్ట్ర ప్రజానీకం గమనించిందని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో విత్తనం నుంచి విక్రయం వరకు రైతును అడుగడుగునా దగా చేసిన చరిత్ర. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాల్సింది పోయి, దాన్ని దిగజార్చిన పరిస్థితి తెచ్చారని అన్నారు.జగన్మోహన్ రెడ్డి పద్ధతి ప్రకారం ఒక అబద్ధాన్ని పదిసార్లు చెప్పడం, దాన్ని నిజమని నమ్మించడం అని ఆయన జీవిత ప్రయాణం మొత్తం అబద్ధాలతోనే సాగిందన్నారు.



## హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు1, ప్రభాతవార్త: వర్సిటీలోని శాతవాహన, అశోక బాలుర హాస్టల్స్‌లో సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు అఖిల్, కృష్ణార్జున్, వెంకటేష్, నాయక్, డేవిడ్, జానీ వేడుకుంటున్నారు.




సమస్యలపై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఇక్కడ కనీస వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బాత్‌రూం లకు సరిగా తలుపులు లేవని, వాష్‌బేసిన్ వద్ద దుర్గంధం వస్తుందన్నారు. వాడుకునేందుకు నీరు కూడా సరిగా రావడం లేదని వాపోతున్నారు. ఇటువంటి సమస్యలను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్ళినా పరిష్కరించడంలో విఫలమౌతున్నారని పేర్కొన్నారు. ప్రాథమిక సదుపాయాలు కల్పించలేని స్థితిలో అధికారులు ఉండటం బాధాకరమన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా సమస్యలను వెంటనే పరిష్కరించాలని వాపోతున్నారు.

## 20 నెలల్లో రూ.55వేలకోట్ల పింఛన్లు అందించిన ఘనత చంద్రబాబుదే : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 1, ప్రభాతవార్త: కూటమిప్రభుత్వం ప్రజల సంతోషం, సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తోందో చెప్పడానికి పింఛన్ల పంపిణీయే నిదర్శనమని, కేవలం 20 నెలల్లో రూ.55వేలకోట్లను పింఛన్ల రూపంలో పేద, మధ్య తరగతి వర్గాలకు అందించిన ఘనత చంద్రబాబుదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన కూటమినాయకులతో కలిసి పట్టణంలోని 37, 38 వార్డులు, మూడు మండలాల పరిధిలోని లింగంగుంట్ల, అప్పాపురం, దింతెనపాడు గ్రామాల్లో పేదలసేవలో కార్యక్రమలో పాల్గొని ఎన్టీఆర్



భరోసా పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రము.. ఏ ముఖ్యమంత్రికి సాధ్యం కాని విధంగా చంద్రబాబు రాష్ట్రంలోని పేదలకు సామాజిక పింఛన్లు అందిస్తున్నారని, ఆదాయవనరులు లేకపోయినా కూడా ప్రజాసంక్షేమానికి ఆయన ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రానికి ఎన్ని సమస్యలున్నా ప్రతినెలా ఠంచన్ గా 1వ తేదీన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులకు పింఛన్లు అందిస్తున్నది మన రాష్ట్రమేనన్నారు. మొంథా విపత్తు రాష్ట్రాన్ని కబళించి, తీవ్ర నష్టం కలిగించినా ఏపీలో పింఛన్ల పంపిణీ ఆగలేదంటే అందుకు ప్రధాన కారణం చంద్రబాబు నాయకత్వమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, మద్దుమాల రవి, కోడె హనుమంతరావు, కందిమల్ల రఘురామారావు, తుబాటి కిషోర్, జంగా వినాయకరావు, నెల్లూరి హరిబాబు, చౌదరి, తోకల రాజేష్, మాణిక్యారావు, పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఎమ్మార్వో లు, ఎంపిడివోలు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని, గడియారస్థంభం వద్ద గల, శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం నందు మండప కమిటీ మరియు దాతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిన్న గురుస్వామిచే 18మెట్ల కలశపూజ, అభిషేక కార్యక్రమం మరియు ఎంతో రంగరంగ



వైభవంగా, కనుల పండుగగా జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా విచ్చేసి, పంచామృత అభిషేకములు విశిష్టలంకరణతో ధూప దీప నైవేద్యం, పంచహారతులతో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారి తీర్ధప్రసాదాలు స్వీకరించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

## స్మశాన వాటికలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

చిలకలూరిపేట, నవంబర్ 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట : శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలోని 27వ వార్డు నందు విశ్వబ్రాహ్మణ స్మశాన వాటిక హిందూ స్మశాన వాటిక క్రిస్టియన్ స్మశాన వాటిక మరియు ఏ.ఎం.జి దగ్గర ఉన్నటువంటి స్మశాన వాటికలను



పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ చైర్మన్ షేక్. రఫాని . పట్టణం లోని స్మశాన వాటికలలో వెంటనే జంగిల్ క్లియర్ చేయాలని మున్సిపల్ సంబంధిత అధికారులను ఆదేశించారు మరియు స్మశాన వాటికలో నీరు నిలిచిపోయిన వాటిని మోటార్ల ద్వారా వెంటనే నీటిని తోడించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. దీనిలో భాగంగా వార్డులోని పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మాజీ కౌన్సిలర్ నూతలపాటి రాంబాబు, తాడిమల్ల సుందరయ్య,షేక్ ఖరిముల్లా, శీలం నాగేశ్వరరావు, కేదేశ్వరి వారి విజ్ఞప్తి మేరకు స్మశాన వాటికలని పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా మున్సిపల్ అధికారులను చైర్మన్ ఆదేశించారు

## హల్దీ వేడుకకు హాజరైన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 1, ప్రభాతవార్త: మంగళగిరి నియోజకవర్గం, ఉండవల్లి లో రాష్ట్ర బీజేపీ పార్టీ మీడియా కో ఆర్డినేటర్, మాజీ గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరి నాగభూషణం కుమారుని హల్ది కార్యక్రమానికి హాజరై, ఆ నూతన జంటను తన సహచర శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర తో కలిసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



## చిలకలూరిపేట ఫుడ్ కోర్టులో శానిటరీ అధికారుల తనిఖీ

చిలకలూరిపేట, నవంబర్ 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని గాంధీ పేట ఆర్కే హాస్పిటల్ బజార్‌లో ఉన్న ఫుడ్ కోర్ట్‌ను వానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు శనివారం ఉదయం పరిశీలించారు.



ఆయన ఫుడ్ కోర్టులో ఆహార పరిశుభ్రత మరియు నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మురుగునీటి కాలువల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ వ్యర్థాలు వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోటల్ యజమానికి పలు సూచనలు చేశారు.ఈ హోటల్ కారణంగా ఆ ప్రాంతంలో దుర్గంధం వెలువడుతోందని పలువురు స్థానికులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలోనే తాము ఈ తనిఖీ చేపట్టామని సానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు తెలిపారు. ఈ ఫిర్యాదులపై స్పందించి, హోటల్ యజమానికి నోటీసులు అందజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

## మోడరన్ స్టెల్లార్‌లో గ్రీన్‌కలర్ డే

చిలకలూరిపేట, నవంబర్ 1, ప్రభాతవార్త: స్థానిక మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో గ్రీన్ కలర్ డే ఘనంగా జరిపారు. ప్రకృతిలో ఆకుపచ్చ రంగు చాలా అందమైనది. ఆకుపచ్చ రంగు విశిష్టతను తెలియజేయడానికి ఈరోజు గ్రీన్ కలర్ డే జరుపుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు అందరూ వివిధ రకాల పండ్లు కూరగాయల వేషధారణలో అలరించారు. విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుతూ ఆ పండ్ల కూరగాయలలో ఉన్న పోషక విలువలు, వాటిలో ఉన్నవిటమిన్స్ గురించి



వివరించారు. విద్యార్థులందరూ గ్రీన్ కలర్ డ్రెస్ లో వచ్చి అందరిని ఆకర్షించారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ గ్రీన్ కలర్ విశిష్టతను గురించి తెలియజేస్తూ , ఆకుపచ్చ రంగు వల్ల మనసుకి ప్రశాంతత, ఆరోగ్యం, ఆహ్లాదకరం లభిస్తుంది అని తెలియజేశారు .

## కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట దురదృష్టకరం

--ఏపిఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్



గుంటూరు వెస్ట్,నవంబర్ 1,ప్రభాతవార్త : దేవుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర బాధాకరమని ఏపి ఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు.సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి క్షతగాత్రులనుమెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి పంపించడంతోపాటు క్యూలైన్లను వేంటనే క్రమబద్ధీకరించి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడడం జరిగిందన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోలో ్పయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం.వారి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.

## మాచర్ల అభివృద్ధికి ఆక్రమణలే అవరోధాలు: ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల, నవంబరు 1 ప్రభాతవార్త: మాచర్ల పట్టణాభివృద్ధికి గత రెండు దశాబ్దాలుగా అడ్డుఆపు లేకుండా సాగుతున్న ఆక్రమణలే అవరోధాలుగా మారాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల తహశీల్దారు కార్యాలయంలో పట్టణంలో నూతనంగా




నిర్మించనున్న ఇన్నర్ రింగురోడ్డు, కేంద్రీయ విద్యాలయం, వంద పడకల ఆసుపత్రి, పిల్లల పార్కు, టిడ్కో ఇళ్ల పునర్నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులపై శనివారం రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనుల్లో అడ్డంకులుగా మారిన ఆక్రమణల వెనుక ఎంతటి వారు ఉన్నా, తొలగింపు చర్యలు చేపట్టి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని సూచించారు. పలు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాన్ని సేకరించాలని కోరారు. వాటర్ గ్రిడ్, కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని గుర్తించి, సంబంధిత శాఖలకు అప్పగించామని తహశీల్దారు కిరణ్‌కుమార్ ఎమ్మెల్యేకు వివరించారు. సంబంధిత పత్రాలను, రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశంలో తహశీల్దారు కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్, మాచర్ల మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజబోయిన మదు, వైస్ ఛైర్మన్ గుండాల శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, వజ్రంనాయక్, అన్వర్, జానీ శ్యామ్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు: సీఐ

మాచర్ల, నవంబరు 1 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉండేందుకు అర్బన్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పట్టణంలోని ప్రధాన



రహదారులపై వాహనాలు అడ్డంగా నిలపడం, అనధికారిక పార్కింగ్ వల్ల కలుగుతున్న ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ముందస్తుగా మీడియా ద్వారా ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం ట్రాఫిక్ విఘాతం కలిగించే వాహనదారులపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి రహదారులపై అడ్డంగా ఉంచిన వాహనాలను పోలీసు స్టేషన్‌కు తరలించారు. పట్టణంలోని ప్రశాంతమైన వాతావరణం నెలకొనడానికి, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపకుండా పార్కింగ్‌లోనే ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

## మండాది గ్రామంలో వైసీపీ రచ్చబండ

వెల్దుర్తి, నవంబరు 1 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపు మేరకు వెల్దుర్తి మండలం మండాది గ్రామంలో వైసీపీ నాయకులు రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వైసీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి



సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండాదిలో చేపట్టారు. కార్యక్రమం లో గ్రామస్థుల శీలం సైదారెడ్డి, పులి కృష్ణారెడ్డి, పులి వెంకటరెడ్డి, పులి వెంకటేశ్వరరెడ్డి, శీలం చిన్న సైదారెడ్డి, బి.లింగారెడ్డి, బి.మల్లా రెడ్డి, కె.లింగారెడ్డి, ఎస్.రామాంజిరెడ్డి, ఆర్.వెంకటనారాయణ, తాటి కాశయ్య, తాటి సుబ్బారావు, తాటి కాశయ్య, పులి కొండారెడ్డి, డి.వెంకయ్య, బి.నాగేశ్వరరావు, పి.కాంతారావు, కె.వరదానం, పి.వెంకట్. పి.కొండలు, బారెడ్డి కేశవరెడ్డి, చిన్నపరెడ్డి లక్ష్మిరెడ్డి, జి.కేశవరెడ్డి, భీమనపాటి సంజీవరెడ్డి, ఎదురూరి వెంగళరెడ్డి, భాగం నాగరాజు, చిన్నపరెడ్డి చిన్నమల్లారెడ్డి, చల్లా శివారెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్, గ్రామ వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేదవారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: కేంద్ర మంత్రి

కాకుమాను, నవంబర్ 1, ప్రభాతవార్త: కేంద్ర కమ్యూనికేషన్లు,గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా,, పెమ్మసాని.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి పేదవారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. శనివారం



మండల కేంద్రం కాకుమాను గ్రామంలో జిల్లా కలెక్టర్ తమీన్ను అన్సారియా, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుతో కలసి పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. అల్లడి.అన్నమ్మ,పాముల.ఆదెమ్మ ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందచేసి వారితో ముఖాముఖి మాట్లాడారు.అనంతరం మండల పరిధిలో అప్పాపురం కంవప్గంజివాగు, నీటమునిగిన, పంటపొలాలు, నల్లమడ డ్రైన్ ను కేంద్రమంత్రి పెమ్మసాని. చంద్రశేఖర్ , శాసనసభ్యులు, డా.బూర్ల రామాంజనేయులు పరిశీలించారు.ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ నల్లమడ వాగులో యూటీల వద్ద పూడికను వెంటనే తొలగిస్తాం.

**నల్లమడ వాగు ఆధునీకరణ చేసేందుకు ప్రణాళిక**

సీఎం చంద్రబాబు తో మాట్లాడి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటాం.నల్లమడ వలన వేలాది ఎకరాలు రైతులు నష్టపోతున్న మాట వాస్తవం అన్నారు. గత ఐదేళ్లు వైకాపా ప్రభుత్వం పూడిక పనులు కూడా చేయలేదన్నారు.యుద్ధప్రాతిపదికన పూడిక పనులు చేస్తాం. నల్లమడ వాగు అభివృద్ధికి భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు.అందుకు తగ్గట్టుగా నిధులు మంజూరు కోరతామని చెప్పారు. అసెంబ్లీలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాను. వచ్చే బడ్జెట్ లో నిధులు మంజూరు కోసం చర్యలు తీసుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో అధికారులు మండల అధ్యక్షులు, గ్రామపార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొద్ది సమయం ఇవ్వండి... రోడ్డు నేనే పూర్తి చేయిస్తా: కేంద్రమంత్రి పెమ్మసాని

పెదనందిపాడు,, నవంబర్ 1, ప్రభాతవార్త: గుంటూరు పెదనందిపాడు రహదారి సమీపంలో ఒకటవ వార్డులో నివాసముంటున్న ప్రజలు శనివారం కాకుమాను అప్పాపురం ప్రాంతాల్లో వచ్చిన వరద వల్ల నల్లమడ వాగు కట్టలు తెగిపోయి పొలాలు దెబ్బతిన్న రైతులను వరద ప్రాంతాలను పరిశీలించేందుకు వెళుతున్న. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. ఎమ్మెల్యే రామాంజనేయులు కలెక్టర్ తమీమ్ అన్సరియా. ల కార్లను ఆపి తమ రోడ్డు దుస్థితి వివరిస్తూ రోడ్డుపై మోకాల్లో లోతు నీళ్లు ఉండటం వలన. పాములు జలగలు ఇబ్బంది పెడుతున్నాయని తరచూ ప్రజలు వాటి బారిన పడుతున్నారని.ఈ ప్రాంతంలో



నివసించే వాళ్ళలో చిన్నారులు వృద్ధులు అయితే మరీ ఇబ్బందులు గురవుతున్నారని వారికి వైద్య సౌకర్యాలు అందించేందుకు డాక్టర్లు కూడా మా ఇళ్లకు రావడం లేదని . త్రాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయంపై జిల్లా గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మంత్రి ముందు వాపోయారు. అధికారులు నాయకుల తో పాటు కారు దిగి ప్రజల ఇబ్బందులు తెలుసుకున్న పెమ్మసాని. ప్రస్తుతం తాము వరద బాధిత ప్రాంతాలకు పర్యటనకు వెళ్తున్నామని పేర్కొంటూ తనకు కొద్దిగా సమయం ఇమ్మని ఎంపీ నిధులు నుండైనా సరే ఈ రహదారి బాగు చేస్తానని మాట ఇచ్చారు. మంత్రి మాటలకు ప్రజల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు తమ బాధలు వివరించిన వారిలో పోపూరి లక్ష్మీ ్మనారాయణ. సిద్దయ్య. నాగూర్ బి. మొవ్వ పద్మ. అమరేశ్వరి. వెంకటేశ్వర్లు. సుధారాణి తదితరులు ఉన్నారు.

## కళాశాల్లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

పెదనందిపాడు, నవంబర్ 1, ప్రభాతవార్త: పెదనందిపాడు పి.ఏ.ఎస్ కళాశాలలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి. వీర రాఘవయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కీలకంగా నిలిచిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష మరియు అనంతరం 1953 అక్టోబర్ 1న తొలి భాషాప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటయింది,



ఆపై 1956 నవంబర్ 1న తెలంగాణను కలిపి ఖిఆంధ్రప్రదేశ్ఖి ఏర్పడ్డది. పొట్టి శ్రీ రాములు మద్రాసులో జన్మించినను వారి పూర్వికులది ఇప్పటి ప్రకాశం జిల్లా కనిగిరి దగ్గర పడమటపల్లె గ్రామము. వారు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కొరకు 58 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు.రాష్ట్ర విభజన అనంతరం కూడా నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా అధికారికంగా జరుపుతున్నారు. అవతరణ చరిత్రను గమనించినట్లయితే 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది (కర్నూలు రాజధానిగా).1956 నవంబర్ 1న తెలంగాణను కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. 2014లో తెలంగాణ విడిపోయిన తర్వాత కూడా నవంబర్ 1నే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా కొనసాగిస్తున్నారు అని పేర్కొన్నారు.

## డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్

గురజాల, నవంబరు 1 ప్రభాతవార్తః జాతీయ, రాష్ట్ర, జిల్లా, న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు డిసెంబరు 13వ తేదీన పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పదో అదనపు జిల్లా జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ గురజాల చైర్ పర్సన్ జి ప్రియదర్శిని శనివారం తెలిపారు. అదాలత్‌లో రాజీ పడదగిన సివిల్, క్రిమినల్, బ్యాంకు, చెక్‌బౌన్స్, మోటారు వాహన ప్రమాదం, ముందస్తు వాజ్యం తదితర కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. తద్వారా కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతుందన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం



గురజాల, నవంబరు 1 ప్రభాతవార్తః ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని గురజాల నగర పంచాయతీ పరిధిలోని గాంధీబొమ్మ సెంటర్లో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ యేచూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం సుమారు 30 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. శ్రీరాములును ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆర్యవైశ్య నేతలు తెలుకుట్ల హనుమంతురావు, లింగేశ్వరరావు, చిన్ని శ్రీనివాసరావు, కౌన్సిలర్ కొట్టే శ్రీనివాసరావు, కనకం ఆదినారాయణదత్తు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే యరపతినేని

గురజాల, నవంబరు 1 ప్రభాతవార్తః మండలంలోని మాదుగుకు చెందిన నాగెండ్ల రామయ్య ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం రామయ్య గృహానికి చేరుకొని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.



## బ్యాంకులకు బినామీల బెడద!

### - మధ్యవర్తులకు స్పందన కర్తలుగా బ్యాంకు సిబ్బంది

### - లబ్ధిదారులకు అన్యాయం, ఖాతాదారులకు ఇబ్బందులు

కారంపూడి, నవంబరు 1 ప్రభాతవార్త: రైతుల పంటలకు రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా ఆదుకుంటారని అనుకుంటున్న రైతన్నలకు బినామీల బెడద ఎక్కువైంది. మండల కేంద్రమైన కారంపూడిలో ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, ఆంధ్రచైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులు ఉన్నాయి. స్టేట్‌బ్యాంకు వ్యవసాయ రుణాలు ఇవ్వడంతో కారంపూడి, బొల్లాపల్లి, పిడుగురాళ్ల మండలం జూలకల్లు, గుత్తికొండ గ్రామాల రైతులకు రుణాలు ఇచ్చేవారు. బొల్లాపల్లి మండలంలో ఎస్‌బీఐ




ఉండటంతో రైతులు అక్కడ రుణాలు తీసుకుంటూ, కారంపూడిలోని ఎస్‌బీఐలో కూడా తీసుకుంటున్నారు. యూనియన్ బ్యాంకు మాత్రం కారంపూడి మండల పరిధి నుంచి బిజినెస్ పెంచుకోవడానికి బొల్లాపల్లి మండలంలోని గ్రామాలకు రైతులకు రుణాలు ఇస్తున్నారు. రైతులు బ్యాంకు సిబ్బందితో పరిచయాలు లేకపోవడంతో మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో బ్యాంకులకు బినామీల బెడద ఎక్కువైంది. ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, ఆంధ్ర చైతన్య గోదావరి బ్యాంకుల్లో బినామీలు బ్యాకులోని కొందరు సిబ్బందితో పరిచయాలు పెంచుకొని రైతులకు రుణాలు ఇప్పిస్తున్నారు. పాస్ పుస్తకం ఉంటే చాలు బినామీలే 1బి, అడంగల్, ఈసీలు పుట్టించి ఎకరానికి రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు దండుకుంటున్నారు. బ్యాంకుల్లో సిబ్బందితో రహస్య మంతనాలు జరిపి కొంత నగదు ముట్టచెప్పి మిగిలిన డబ్బు స్వాహా చేస్తున్నారు. దీంతో రైతులు టోకరా పడి తిరిగి డబ్బు చెల్లించేటప్పుడు ఇబ్బందికరంగా మారింది. బ్యాంకు సిబ్బంది కూడా నిజమైన లబ్ధిదారులకు రుణాలు ఇవ్వకుండా మధ్యవర్తుల ద్వారా వచ్చిన వారికి రుణాలు ఇస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలకు వేలకు వేలు పెట్టుబడుల కోసం బ్యాంకులకు రుణాల కోసం వస్తే దళారులకు ఇచ్చిన విలువ రైతన్నలకు ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు.

**బ్యాంకుల చుట్టూ బినామీల ప్రదక్షిణలు:** గ్రామంలోని రైతులతో చర్చించుకొని ఒప్పందాలు మాట్లాడుకుని వచ్చిన బినామీలు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నగదు రైతుల ఖాతాలో జమ అయిన వెంటనే బ్యాంకు సిబ్బంది బినామీలకు సమాచారం ఇస్తారు. వెంటనే ఒప్పందం ప్రకారం రైతులు బినామీలకు కొంత నగదు ముట్టచెప్పడంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది. బ్యాంకు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని బినామీల నుంచి రైతులను రక్షించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

**బ్యాంకు మేనేజర్ల వివరణ:** రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా స్వయంగా బ్యాంకు సిబ్బందిని కలవాలని, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, ఆంధ్ర చైతన్య గోదావరి బ్యాంకు మేనేజర్లు తెలిపారు. రైతుల పట్టాదారు పుస్తకం, 1బి అడంగల్, ఈసీ చూసి మిగిలిన బ్యాంకు రుణాలు పొందారా లలేదా అని వారి అకౌంటును పరిశీలించి రుణాలు ఇస్తామని తెలిపారు. రైతులు బ్యాంకర్లకు సహకరించాలని కోరారు. బినామీలు ఎవరైనా వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాడిన పొట్టిశ్రీరాములు

కారంపూడి, నవంబరు 1 ప్రభాతవార్త: ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని వాసవి జాగృతి సభ్యులు అన్నారు. శనివారం గాంధీబొమ్మ సెంటర్లోని పొట్టిశ్రీరాములు మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించారన్నారు. కార్యక్రమంలో వెచ్చా వరలక్ష్మణరావు, సుబ్బారావు, హనుమంతరావు, సాంబయ్య, సముద్రాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు నాగేశ్వరరావుకు ఆర్థికసాయం


మాచర్ల, నవంబరు 1 ప్రభాతవార్త: ఏపీడబ్ల్యూజే యూనియన్ సీనియర్ నాయకుడు, మాచర్ల నియోజకవర్గ సాక్షి పేపర్ ఇన్‌ఛార్జి ఎమ్మెస్ నాగేశ్వరరావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా



అధ్యక్షులు ఏచూరి శివ, రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, ఐజేయూ నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రూ.77,620 నగదును నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజే యూనియన్ అభివృద్ధి కోసం, తోటి జర్నలిస్టుల హితాన్ని కాపాడటంతో ఎమ్మెస్ నాగేశ్వరరావు విశేష సేవలు అందించారన్నారు. తయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగరాజు, మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు నరసరాజు, మాగులూరి రాంబాబు, పఠాన్ జాన్‌ఖాన్, పాపారావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, పల్నాడు జానీ, అక్బర్ జానీ, చంద్రారెడ్డి, పగిడిపల్లి విజయ్, ఒరుగంటి చెన్నకేశరావు, గట్ల కోటిరెడ్డి తదితరులు ఆయనను పరామర్శించారు.



## స్వామి వివేకానంద సేవాశ్రమంలో అమరజీవికి నివాళులు

మాచర్ల, నవంబరు 1 ప్రభాతవార్త: స్వామి వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఫౌండర్, ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన అమరజీవి పొట్టిశ్రీరాములు



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ అమరజీవి పొట్టిశ్రీరాములు సేవలను, ఆయన త్యాగాన్ని కొనియాడారు. 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆయన త్యాగాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మరువలేరన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం ఎం.పాపిరెడ్డి, హరిబాబు, పల్నాడు శ్రీనివాసరావు, సేవాశ్రమ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వితంతు మహిళపై కత్తితో దాడి

విజయపురిసౌత్, నవంబరు 1 ప్రభాతవార్త: వితంతు మహిళకు మాయమాటలు చెప్పి లోబరచుకొని ఆమె ద్వారా ఆర్థికంగా లబ్ధిపొంది తిరిగి ఆమెనే కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మాచర్ల మండలం చింతలతండాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం చింతలతండాకు చెందిన రమావత్ రాణితో అదే గ్రామానికి చెందిన రమావత్ చందర్‌నాయక్ సాన్నిహిత్యం ఏర్పరచుకున్నాడు. ఇదే అదనుగా ఆమె ద్వారా కొంతమంది నుంచి డబ్బులు తీసుకున్నాడు. కొంతకాలంగా అప్పులవాళ్లు రాణిని డబ్బులు అడగటంతో, తీసుకున్న డబ్బులు ఇవ్వాలని చందర్‌నాయక్‌ను ఒత్తిడి చేసింది. దీంతో ఆగ్రహానికి గురైన చందర్‌నాయక్ కత్తితో రాణిని పలుమార్లు పొడిచాడు. సమాచారం అందుకున్న విజయపురిసౌత్ ఎస్సై అశోక్ సంఘటనా స్థలానికి చేరుకొని రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న రాణిని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఆసుపత్రికి పంపించారు. నిందితుడు చందర్‌నాయక్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## సిడిపిఓ సుచిత్రకు అత్యుత్తమ పురస్కారం



రేపల్లె, నవంబర్ 1,ప్రభాతవార్త: మొంథా తుఫాన్ సమయంలో అత్యుత్తమ సేవలు అందించిన రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎం.సుచిత్ర శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అత్యుత్తమ పురస్కారం పొందారు. ఉండవల్లి సిఎం క్యాంప్ కార్యాలయంలో సుచిత్ర అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. గర్భిణీలు,బాలింతలు, చిన్న పిల్లల భద్రత విషయంలో అంకిత భావంతో పని చేసినందుకు తనకు అవార్డు లభించిందంటే అందుకు రేపల్లె ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది సహకారం వలనే అని సుచిత్ర చెప్పారు.తన సేవలను గుర్తించి ప్రశంసాపత్రం, అవార్డును ప్రదానం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు

## వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలు: సూపరింటెండెంట్



రేపల్లె, నవంబర్ 1, ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలను శక్తి వంచన లేకుండా అందిస్తున్నట్లు రేపల్లె పట్టణంలోని 30 పడకల వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.పృధ్వీ గణేష్ చెప్పారు.శనివారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో సైతం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించామంటే ప్రణాళికా బద్ధంగా వ్యవహరించటమే ప్రధాన కారణమన్నారు. డెంగ్యూ,విషజ్వరాలు,వాంతులు,విరోచనాలతో బాధపడుతున్న రోగులను ఆరోగ్యవంతులను చేస్తున్నామన్నారు.కుక్క,పాము కాటు నివారణకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉందని పృథ్వీగణేష్ పేర్కొన్నారు.గుండె సంబంధిత వ్యాధి నివారణకు రూ.50 వేల ఖరీదైన ఇంజెక్షన్ రోగులకు వినియోగిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఈ ఇంజెక్షన్ 25 మందికి వినియోగించామన్నారు.గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వైద్య నిపుణుల సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని వెల్లడించారు.మునుపెన్నడూ లేని విధంగా హైడ్రోసెల్,ఫైల్స్, గర్భసంచి ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి నెలలో 40 మంది గర్భిణీల ప్రసవానికి అవసరమైన వైద్యపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.గతంలో 7080 శాతం అత్యవసర కేసులను తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించాల్సి వచ్చేదన్నారు.అటువంటి పరిస్థితులను అధిగమించి 95 శాతం మేర అత్యవసర కేసులకు రేపల్లె వైద్యశాలలోనే వైద్యం అందిస్తున్నామని కేవలం 2 కేసులను మాత్రమే తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు.ప్రతి 3 నెలలకు రోగుల మందులకు అవసరమైన బడ్జెట్ విడుదలవుతున్నట్లు చెప్పారు.రోగుల అవసరాన్ని బట్టి ప్రత్యామ్నాయంగా మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం 48 మంది వైద్య సిబ్బంది ఉన్నారన్నారు.విద్యుత్, తాగునీటి సౌకర్యాలు అందుబాటులోనే ఉన్నాయన్నారు.తుఫాన్ సమయంలోనూ ప్రభుత్వ వైద్యశాల అంధకారంలో లేకుండా జనరేటర్ సౌకర్యాన్ని అందుబాటులో ఉంచి రోగులకు మెరుగైన సదుపాయాలు కల్పించామని గుర్తు చేశారు.ప్రతి రోజూ 250300 రోగులు వైద్యం పొందుతున్నారని చెప్పారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా వైద్య సేవలు అందిస్తున్నామని రేపల్లె వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.పృధ్వీగణేష్ వివరించారు.

## ప్రాణాలను కాపాడే గొప్ప సేవ రక్తదానం: డిఎస్పీ



రేపల్లె, నవంబర్ 1, ప్రభాతవార్త: ఒకరు జీవించటానికి ప్రాణవాయువు, ఆక్సిజన్ ఎంత అవసరమో రక్తం అంతే అవసరమని రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు అన్నారు.తుఫాన్ కారణంగా వాయిదాపడిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శనివారం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లోనూ శస్త్రచికిత్సల సమయంలోనూ దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలోనూ అత్యవసరమైన రక్తాన్ని బాధ్యత కలిగిన పౌరులు స్వచ్ఛందంగా దానం చేయటం అభినందనీయమన్నారు. రేపల్లె సి.ఐ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ రక్తదాతలే ప్రాణ దాతలన్నారు. రేపల్లె ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య మాట్లాడుతూ శాంతి భద్రతలు,ప్రజల సంక్షేమం కోసం అనేక విధాలుగా పాటుపడుతున్న డిఎస్పీ శ్రీనివాసరావు అభినందనీయులన్నారు.20 మంది రక్తదానం చేశారు. డిఎస్పీ శ్రీనివాసరావును శాలువాతో డాక్టర్లు పృధ్వీగణేష్,వసంతం వీరరాఘవయ్యలు సత్కరించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఎస్ఐ రాజశేఖర్, కరీముల్లా,జహీర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,పోలీస్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం పంపిణీకి ఏర్పాట్లు: ఆర్డీఓ రామలక్ష్మి



రేపల్లె, నవంబర్ 1, ప్రభాతవార్త: తుఫాన్ బాధితుల ఆర్థిక సహాయం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారిణి నీలపు రామలక్ష్మి తెలిపారు.శనివారం ఆమె మాట్లాడుతూ జీఓ నెం.114 ప్రకారం మూడు రోజులు పునరావాస కేంద్రాలలో ఉన్న వారికి ఆర్థిక సహాయం పంపిణీకి సంబంధించి మార్గదర్శకాలు రూపొందించామని చెప్పారు.ఒకే కుటుంబంలో ఒకరైతే రూ.1000,ఇరువురైతే రూ2 వేలు, ముగ్గురు లేదా నలుగురు అయితే రూ.3 వేలు వంతున ఆర్థిక సహాయం వంతున అందుతుందన్నారు.విధిగా లబ్ధిదారులు సంబంధించిన బ్యాంకు ఖాతా, మొబైల్ నెంబర్ వంటి ఆధారాలను పరిగణలోకి తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఆర్డీవో రామలక్ష్మి వివరించారు.నిరుపేద కుటుంబాలకు బ్యాంకు ఖాతా లేకపోతే ఆధారాలను పరిశీలించి ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు.పునరావాస కేంద్రాలలో 7124 మంది ఆశ్రయం పొందారని తెలిపారు.చేనేత కార్మికులకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ జీవో 155 ప్రకారం తుఫాన్ బాధితులకు 25 కిలోల బియ్యం,కిలో వంతున నూనె,ఉల్లిపాయలు,ఎరుపు రంగు కందిపప్పు, పంచదార,బంగాళా దుంపలు వంటి నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభించామని ఆమె తెలిపారు.రేపల్లె, నిజాంపట్నం మండలాల్లోని 7 వేల మంది మత్స్యకార కుటుంబాలకు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభించామని ఆర్డీవో రామలక్ష్మి చెప్పారు.

## మాదకద్రవ్యాల జోలికి పోవద్దు: రూరల్ ఎస్ఐ జ్యోతి




రేపల్లె, నవంబర్ 1,ప్రభాతవార్త: యువత మాదకద్రవ్యాల జోలికి పోరాదని రేపల్లె రూరల్ ఎస్ఐ జి.జ్యోతి అన్నారు. శనివారం రేపల్లె మండలంలోని కైతేపల్లి లో మాదకద్రవ్యాల నివారణ, హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో యువత ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు.పిల్లలకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆమె గుర్తుచేశారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ చంద్రశేఖర్,పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష దీపోత్సవం పూజలు



భట్టిప్రోలు (రేపల్లె), నవంబర్ 1, ప్రభాతవార్త: భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం కార్తీకమాస పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష దీపోత్సవం నిర్వహించారు.పూజా కార్యక్రమంలో 200 మంది మహిళలు పాల్గొన్నారని దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. ఆలపాటి ఉపేంద్ర,సునీత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పూజలను జానపాటి లీలా వేణుగోపాల శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమాలను బొలిశెట్టి సునీల్ కుమార్,తమ్మన సుబ్బారావు,దేవస్థాన కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## మంత్రి ఆదేశంతో పశువుల దాణా పంపిణీ



రేపల్లె,నవంబరు 1, ప్రభాతవార్త: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశానుసారం శనివారం రేపల్లె, నిజాంపట్నం మండలాల్లోని గంగడిపాలెం, రాజుకాల్వ,లంకె వాని దిబ్బ, కొత్త పాలెం,దిండి గ్రామాలలోని పాడి రైతులకు ఉచితంగా పశువుల దాణా పంపిణీ చేశారు.మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ ఒక్కో మండలానికి 10 టన్నుల వంతున పశువుల దాణా అందజేశారు.నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యుడు నర్రా సుబ్బయ్య పాడిరైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు.పశువుల పాకలు దెబ్బతిన్న వాటికి రూ.5 వేలు, గేదెలు ఆవులు చనిపోతే రూ.50 వేలు, మేకలు, గొర్రెలు చనిపోతే రూ.7500 నష్ట పరిహారం ప్రభుత్వం మంజూరు చేస్తుందని అనగాని శివ ప్రసాద్ తెలిపారు. సహాయ సంచాలకులు డాక్టర్ బెల్లంకొండ నాగాచార్యులు, రైతులు పాల్గొన్నారు.

## అమరజీవికి నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘాలు



తెనాలి టౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త): ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములును స్మరించుకోవాల్సిన అవశ్యకత ప్రతిఒక్క పౌరుడిపై ఉందని పట్టణ ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెనాలి కార్యదర్శి అచ్యుత సాంబశివరావు అన్నారు.శనివారం స్థానిక మారిస్ పేటలోని అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రముఖులతో కలసి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ,ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, అమరజీవయిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఆంధ్రులకు ప్రాంత, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకు జీవితాంతం కృషిచేసారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పొట్టి శ్రీధర్, నరసింహారావు, పొన్నూరు శివ, హరిప్రసాద్, రఘునాథ గుప్త, సుబ్బరావు, నగేష్, అమరవాణి, మల్లికార్జునరావు, భాస్కర్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గున్నారు.

## ఐఎంఎ నూతన కార్యవర్గం ఎన్నిక:



తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 1 (ప్రభాతవార్త): ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి శాఖ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. డాక్టర్ జూటూరి శివప్రసాద్ బాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, 2025 26 సంవత్సరానికి,ఐఎంఏ తెనాలి శాఖ అధ్యక్షులుగా డాక్టర్ కె. సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి.రవిశంకర్ రావు,జనరల్ సెక్రటరీగా డాక్టర్ జి కోటేశ్వర ప్రసాద్,జాయింట్ సెక్రటరీగా డాక్టర్ టి.రాకేష్,కోశాధికారిగా డాక్టర్ టి.అఖిలేష్,లను ఎన్నుకున్నట్లు,రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించిన డాక్టర్ జి.నరసింహారావు, డాక్టర్ ఎంవి. సత్యనారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీని, పలువురు వైద్యులు అభినందించారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేసిన మున్సిపల్ చైర్మన్

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 1 (ప్రభాతవార్త): పట్టణంలో నూతన సిసి రోడ్లు ప్రారంభించినట్లు,అభివృద్ధి పనుల్లో వేగం పెంచినట్లు, మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. శనివారం రు.146.20 లక్షల అంచనాతో,పురపాలకసంఘ పరిధిలో పలు అభివృద్ధి



కార్యక్రమాల్లో భాగంగా,పట్టణంలోని 2,4,5,7,8,9వ వార్డులలో సిసి రోడ్డు,డ్రైనేజీ మరియు కల్వర్ట్ పనులకు శంకుస్థాపన పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్,2వ వార్డు కౌన్సిలర్ అన్నాబత్తుని పద్మజ,4వ వార్డు కౌన్సిలర్ ఆడుసుమల్లి వెంకటేశ్వరరావు,5వ వార్డు తోట రఘురామ్,మునిసిపల్ కమీషనర్ జె.రామ అప్పలనాయుడు,డిఈఈ శ్రీనివాసులు,ఎఈ సునీల్ కుమార్ మరియు సచివాలయం సిబ్బందిమున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబర్ 13న జాతీయ లోక్అదాలత్



తెనాలి టౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త): డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.రాజశేఖర్ తెలిపారు. శనివారం పట్టణంలోని రెండవ అదనపు జ్యుడీషియల్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించుకునేందుకు బాధితులకు ముద్దాయిలకు అవగాహన కల్పించాలని,లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా అందరూ కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ వారు ప్రత్యేక దృష్టి పెట్టి క్రిమినల్ కేసుల్లో రాజీ పడదగిన వారి కోసం ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు,పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

## శ్రీ శివలింగేశ్వరస్వామి సేవా సమితిచే అన్నదానం

తెనాలి టౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త): రిటైర్డ్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బీజాపురి వెంకటరమణ గారి సోదరుడు స్వర్గీయ బీజాపురి తుకారాం గారి వర్ధంతి సందర్భంగా, వారి కుటుంబ



సభ్యుల సహకారంతో,పట్టణానికి చెందిన శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితి వారి పర్యవేక్షణలో స్థానిక రైల్వే స్టేషన్ వద్ద పేదలు, నిరాశ్రయులు,వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ బీజాపురి వెంకటరమణ మాట్లాడుతూ,నా తమ్ముడు బీజాపూర్ తుకారం వర్ధంతికి పేదలు, నిరాశ్రయులు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని, అంతేకాకుండా నా తమ్ముడు తుకారాం శివ భక్తుడని కావడం,అలాగే శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితి వారిచే ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా నా తమ్ముడు తుకారం ఆత్మకు శాంతి కలగాలని,ప్రజలందరికీ ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో బీజాపురి ప్రభావతి,లక్ష్మి ,కిషోర్,మోహన్,సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న కూటమి నేతలు



తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 1 (ప్రభాతవార్త):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా,సామాజిక పెన్షన్ల కార్యక్రమం శనివారం పట్టణంలో కోలాహలంగా జరిగింది. పట్టణంలోని అన్ని వార్డుల్లో సచివాలయ ఉద్యోగులు కూటమి ప్రభుత్వ నాయకులు తెల్లవారుజాము నుండి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని నందులపేట మూడవ వార్డులో,పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు కొల్లూరు శ్రీధర్,పలువురు కూటమి నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి,ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.మధ్యాహ్నానికి నూరుశాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేసేటట్లు టార్గెట్ గా పెట్టుకున్నామని సచివాలయ సిబ్బంది తెలిపారు.

## ఆదాయ..అభివృద్ధికే బ్యాంకు రుణాలను వినియోగించుకోవాలి

కొల్లిపర,నవంబరు 1 ప్రభాతవార్త: డ్వాక్రా గ్రూపు సభ్యులు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే బ్యాంకు రుణాలను వినియోగించాలని డీఆర్డిఏ ఏపిఎం రమాదేవి పేర్కొన్నారు.శనివారం



మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తిభవనంలో డ్వాక్రా మహిళలతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు ప్రతి నెలా సక్రమంగా సమావేశాలు నిర్వహించటం వలన సంఘం మరింత బలోపేతం అవుతుందన్నారు.డ్వాక్రా సంఘాలు బ్యాంకులలో సక్రమంగా పొదుపు చేసుకుంటే అధిక రుణం పొందటానికి అవకాశం ఉందన్నారు. బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలన్నారు.సమావేశంలో సీసీలు విజయకుమార్,మధు,పూర్ణయ్య,ఎమ్ఎస్ఏ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల 57 వేలు క్యూసెక్కులు కృష్ణానదికి నీరు విడుదల- తహశీల్దార్ సిద్ధార్థ



కొల్లిపర,నవంబరు 1 ప్రభాతవార్త: ప్రకాశం బ్యారేజీ నుండి 2 లక్షల 57 వేల 250 క్యూసెక్కులు నీటిని కృష్ణానది దిగువకు విడుదల చేయటంతో వరద ఉధృతి కొనసాగుతోంది.కొల్లిపర తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ,ఎస్ఐ కోటేశ్వరరావు మండలంలోని వల్లభాపురం,మున్నంగి, పిడపర్తిపాలెం, కొల్లిపర,బొమ్మువానిపాలెం,అన్నవరం గ్రామాల రేవులను సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు.కృష్ణానదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేసారు.పడవ నడిపే జాలర్లు తగిన జాగ్రత్తగా ఉండాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను కృష్ణానదికి వెళ్ళకుండా తగిన జాగ్రతగా ఉండాలని హెచ్చరించారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: వంగా సాంబిరెడ్డి



కొల్లిపర,నవంబరు 1 ప్రభాతవార్త: గ్రామాభివృద్ధి..ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని వల్లభాపురంలో టీడీపీ నాయకులతో కలసి ఆయన ఇంటింటికీ తిరిగి పెన్షన్లు పంపిణీ చేసారు. డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్,నీటి సంఘం అధ్యక్షుడు బొట్లా శ్రీరాములురెడ్డి,పంచాయతీ కార్యదర్శి పద్మావతి,నాయకులు ఆరిగ పూర్ణచంద్రారెడ్డి,కొమ్మారెడ్డి గోపిరెడ్డి,కొండా కృష్ణారెడ్డి,వల్లభాపురం కిషోర్,అరుణారావు,వల్లభాపురం జయరావు,రొయ్యూరు రాంబాబు,చదలవాడ నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌కి నో... ప్రకృతికి యస్...
## పరిశుభ్ర గ్రామం హరిత గ్రామం సందేశాలతో నిర్మల ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రదర్శన



మంగళగిరి రూరల్ ,నవంబర్ 1, ప్రభాతవార్త: మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా భాగంగా శనివారం పరిశుభ్ర గ్రామం హరిత గ్రామం అనే ప్రధాన అంశంతో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులలో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, సమాజంలో స్వచ్ఛత పై చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా సేవా కార్యక్రమాలు సాగాయి. ప్రధాన అతిథులుగా మంగళగిరితాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ శకుంతల , ఎంటిఎంసీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ మంజులా , వార్డు పరిపాలనా కార్యదర్శి జయశ్రీ, సానిటరీ, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు సమన్వయం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు నినదించిన నినాదాలు ప్లాస్టిక్ కి నో ప్రకృతికి యెస్, మనమే మారితే మన గ్రామం మారుతుంది, హరిత ఆంధ్రం మన అందరిదీ లక్ష్యం మొదలైనవి ప్రజల నుండి మంచి స్పందన అందుకున్నాయి. స్టూడెంట్ కోఆర్డినేటర్లు , పి. నివేదిత స్ఫూర్తి, ఏం బిందు ప్రియాంక, బి సంజన, షేక్ అస్మా తదితరులు పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేవరెండ్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి. పాముల రెడ్డి ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ఎన్ఎస్ఎస్ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

## పంటల బీమాను రద్దు చేసిన చంద్రబాబు ప్రభుత్వం

వేమూరు నవంబరు 1 (ప్రభాతవార్త) : రైతులకు పంటల భీమాను చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేయడం వల్లే రైతులకు తుఫాను నష్టం అందించడం లేదని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు గోపాలం రాము విమర్శించారు. శనివారం విలేఖర్లతో మాట్లాడుతూ



మొంథా తుఫాను వల్ల రైతులకు పంటల మునిగిపోయి అపార నష్టం వాటిల్లిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు పంటల ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన భీమా చెల్లించలేదని అందు మూలంగా పంట నష్టపరిహారం అందించే విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో రైతులు చెల్లించాల్సిన భీమా సొమ్మును ప్రభుత్వమే చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నారని భీమా చెల్లించడం ద్వారా పంటలకు నష్టం వాటిల్లితే రైతులకు పరిహారం అందలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పంటల బీమా చెల్లించకపోవడం వల్లే పంట నష్టపరిహారం అందించడం లేదన్నారు. తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగం అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారని నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రైతులకు ప్రభుత్వం పరంగా పరిహారం అందించుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రైతు పక్షంగా పోరాటం చేస్తామని రాము హెచ్చరించారు.

## గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి: ఎంపీడీవో రవికుమార్



వేమూరు నవంబరు 1 (ప్రభాతవార్త) : గ్రామాల అభివృద్ధికి పంచాయితీ కార్యదర్శులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ముందస్తు చర్యలను అన్ని గ్రామాల్లో అధికారులు సమిష్టిగా పని చేయడం వల్లే మండలంలో తుఫాను నష్టం వాటిల్ల లేదన్నారు. ప్రభుత్వ ఆదేశాను పాటిస్తూ తుఫాను బాధితులను పునరావాస కేంద్రాలకు పంపడంలో పంచాయితీ సిబ్బంది చేసిన కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. వేమూరు మండలంలో అధికారులు చేసిన పనిని గుర్తించి జిల్లా కలెక్టర్ అభినందించారని గుర్తు చేశారు. సమిష్టి కృషి ద్వారానే ఉన్నతాధికారుల అభినందనలు పొందగలిగామని తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్వులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎంపీడీవోను సత్కరించారు. సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా కోటేశ్వరరావు



వేమూరు నవంబరు 1 (ప్రభాతవార్త) : వేమూరు మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవోగా ఎం.కోటేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఐలవరం గ్రామం గ్రేడ్ వన్ పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్న కోటేశ్వరరావు పదోన్నతిపై వేమూరు డిప్యూటీ ఎంపీడీవోగా నియమితులయ్యారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి ఎంపీడీవో రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో గ్రామ పంచాయితీల పూర్వాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## కనులపండువగా దేవదేవుని కళ్యాణోత్సవం



పొన్నూరు, నవంబరు 1,ప్రభాతవార్త: స్వర్ణపురి పట్టణంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ప్రాంగణంలో కొలువై వున్న శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహోత్మవాలు అత్యంత కన్నుల పండువగా శనివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా ప్రతి నిత్యం కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న ఉభయదాతలు స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకుంటారు. ఉదయం సుప్రభాత సేవ, గులాబీపూలతో సహస్రనామార్చన, కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకొన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ధర్మకర్తల మండలి ఛైర్మన్ కోట రవిశంకర్, కార్యదర్శి కొల్లిపర రమేష్‌బాబు నేతృత్వంలో సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## బాధితుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

పొన్నూరు, నవంబరు 1,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందు చూపు వల్ల ఇటీవల వచ్చిన మొంథా తుఫాను నష్టాన్ని చాలా వరకు తగ్గించగలిగామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను దిశా నిర్దేశం చేసి తుఫాన్‌కు సంబంధించిన ముందస్తు



జాగ్రత్తలు, సూచనలు చేయడం వల్ల ప్రాణ నష్టం జరగకుండా కాపాడగలిగామన్నారు. వీలైనంత వరకు ఆస్థి నష్టాన్ని కూడా తగ్గించగలిగామన్నారు. ముందు చూపు లేకపోయినట్లయితే చాలా నష్టం వాటిల్లేదన్నారు. లో తట్టు ప్రాంత ప్రజలను, కొండ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలించి జాగ్రతలు తీసుకోవడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు ఒక్కో కుటుంబానికి 25కిలో బియ్యం, కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, నూనె, పంచదార అందించడంతోపాటు ఒక్కో వ్యక్తికి రూ.వెయ్యి చొప్పున, ఇంట్లో ముగ్గురు అంతకన్నా ఎక్కువ ఉన్నా రూ.3వేల చొప్పున అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందనడానికి ఇంతకంటె నిదర్శనం ఏమి కావాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో తుఫానులు వస్తే పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అందుకే ప్రజలు వైకాపాకు సరైన రీతిలో బుద్ధి చెప్పారన్నారు. మంచి చేసే ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే దూళిపాళ్ళ కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, సీఎస్‌డిటి పేరాల దుర్గారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, మునిసిపల్ డిఇ వెంకయ్య, నాయకులు ఆకుల సాంబశివరావు, బొర్రు రామారావు, యరసాని శ్రీరామమూర్తి, పఠాన్ పిరోజ్‌ఖాన్, గణిపిశెట్టి రామకృష్ణ, గోవాడ వెంకట కృష్ణారావు, షేక్ కరీముల్లా, కత్తుల రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాకూ పరిహారం ఇప్పించండి..!!



పొన్నూరు, నవంబరు 1,ప్రభాతవార్త: ఇటీవల మొంథా తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు తాము కూడా పునరావాస కేంద్రంలో తలదాచుకున్నామని, అయితే తమకు అందాల్సిన పరిహారం అందలేదంటూ పలువురు మహిళలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తుఫాన్ కారణంగా పునరావాస కేంద్రాలకు చేరిన వారికి ప్రభుత్వం బియ్యంతోపాటు నిత్యావసరాలు, నగదు అందజేసింది. అయితే 17వ వార్డుకు చెందిన కొంత మంది మహిళలు తాము కూడా నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పునరావాస కేంద్రానికి వచ్చామని, అయితే ప్రభుత్వం అందజేస్తున్న నిత్యావసరాలు, నగదు తమకు అందలేదంటూ కొంత మంది మహిళలు తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. అయితే అక్కడ ఎవరో సిబ్బంది ఇక్కడ కాదు మీరు మునిసిపల్ కార్యాలయానికి వెళ్ళాలని సూచించారు. దీంతో వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని మహిళలు కోరుతున్నారు. వీరిలో బిట్రా తిరుపతమ్మ, కంకణాలు రామయ్య, బిట్రా లక్ష్మి, గోవతోటి ద్రాక్షావలి, కంకణాల లక్ష్మీ, కనిగిరి స్వాములు ఆవుల సుజాత, బిట్రా ప్రసాద్, మద్దెల మానస, జూటూరు మనోజ్ ఉన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి



పొన్నూరు, నవంబరు 1,ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధికి ప్రజలు, దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ప్రధానోపాధ్యాయుడు ఎం.బాలయేసు కోరారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వడ్డిముక్కల ప్రాథమిక పాఠశాలలో సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సూరిశెట్టి శ్రీనివాసరావు ఎస్టైపు కుర్చీలను బహూకరించారు. =పలువురు శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 14న ప్రేక్షకుల ముందుకు 'స్కూల్ లైఫ్'..




నైనిషా క్రియేషన్స్ బ్యానర్‌పై గంగాభవని నిర్మాతగా పులివెందుల మహేష్ రచన దర్శకత్వంలో బాలల దినోత్సవ సందర్భంగా నవంబర్ 14 వ తేదీన దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం స్కూల్ లైఫ్. పులివెందుల మహేష్ హీరోగా నటించగా తనతో జంటగా సావిత్రి, షన్ను నటించారు. హీరో సుమన్, ఆమని, మురళీధర్ గౌడ్ తదితరులు. ఈ చిత్రంలో కీలకపాత్రను పోషించారు. ధర్మ జిజి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా నందమూరి హరి, ఎన్టీఆర్(సూపర్ గుడ్ ఫిలిమ్స్) ఈ చిత్రాన్ని ఎడిట్ చేశారు. షేక్ బాజీ ఈ చిత్రానికి సంగీతం అందించగా క్రౌడ్ ఫండింగ్ రూపంలో ఈ చిత్రాన్ని ఆర్థికంగా సమకూర్చారు. విడుదల తేదీ దగ్గర అవుతున్న ఈ సమయంలో దర్శకుడు తన తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. స్కూల్ లైఫ్ అనే సినిమా నాకు ఎంతో ప్రత్యేకమైనది. ఇప్పటికే ఎన్నో వందల సినిమాలలో నేను నటించినప్పటికీ ఈ సినిమాలోని పాత్ర నా మనసుకు చాలా దగ్గరగా అనిపించింది. ఒక రైతు పాత్రలో రైతులకు అండగా నిలబడేలా నా పాత్ర ఉండబోతుంది. సినిమా షూటింగ్ సమయంలో నాకు ఒక యాక్సిడెంట్ వల్ల కొన్ని రోజులు షూటింగ్ చేయలేకపోయాను. వేరే ఎవరితో అయినా షూటింగ్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ మహేష్ ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా కేవలం ఆ పాత్రను నేను మాత్రమే చేయాలని పట్టుదలతో నా కోసం వెయిట్ చేసి ఆ పాత్రను నాతో నటించేలా చేశారు. ఆ పాత్ర కోసం నేను పులివెందుల వెళ్లి అక్కడ లొకేషన్స్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు అక్కడ ప్రజలను ఎంతగానో అభిమానించారు. ఈ చిత్రంలో ఆమని నాకు భార్యగా నటించారు. ఈ చిత్ర టైటిల్ విషయానికి వస్తే స్కూల్ లైఫ్. అందరికీ ఎప్పటికీ గుర్తుండిపోయే జీవితం అది. ఆ వయసులో ప్రేమ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. ఈ చిత్రషూటింగ్ సమయంలో ఎన్ని కష్టాలు వచ్చినా మహేష్ వాటిని ఎదుర్కొని ఈ చిత్ర షూటింగును సవ్యంగా పూర్తి చేశారు. అందుకే అతను పబ్లిక్ స్టార్ పులివెందుల మహేష్ అయ్యారు. తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లంచ్ చేయడం అనేది ఎంత గొప్ప విషయం. అలాగే ఈ చిత్రానికి ఇతర కాస్ట్, సాంకేతిక నిపుణులు కూడా ఎంతో అద్భుతంగా సపోర్ట్ చేస్తూ వచ్చారు. ఈ చిత్రం ద్వారా ఎంతో మంది కొత్త ఆర్టిస్టులు సినీ పరిశ్రమకు పరిచయం కాబోతున్నారు. నవంబర్ 14వ తేదీన విడుదల కాబోతున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు అందరూ ఆశీర్వదించాల్సిందిగా కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు, హీరో పబ్లిక్ స్టార్ పులివెందుల మహేష్ మాట్లాడుతూ, మా సినిమాను సపోర్ట్ చేస్తూ ఇక్కడికి వచ్చిన మీడియా వాళ్లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. మా సినిమాలో కీలకపాత్రలు పోషించి, సినిమాకు ఎంతో సపోర్ట్ చేసిన సుమన్‌కి, ఆమనికి, మురళీధర్‌కి మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా కోసం నేను ఎన్నో పోగొట్టుకున్నాను. ఒక సామాన్య ఆర్టిస్టుస్థాయి నుండి ఈరోజు సినిమా చేసే వరకు వచ్చాను. సినిమాలు బ్రతకాలి. అందుకే నేను ఈ సినిమాను మీ ముందుకు తీసుకు వస్తున్నాను. చిన్న సినిమాలను సపోర్ట్ చేయండి. భవిష్యత్తులో కొత్తవారి అందరికీ నా బ్యానర్ సపోర్ట్‌గా నిలుస్తుంది. సినిమాలలో హీరో కథ, బడ్జెట్ కాదు. క్రౌడ్ ఫండింగ్ చేసి ఈ సినిమాను పూర్తి చేసాము. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న వారంతా ఒకప్పుడు కొత్త వారే. మా సినిమా టికెట్ కేవలం వంద రూపాయలు మాత్రమే ఉండబోతుంది. హీరోయిన్ షన్ను మాట్లాడుతూ, మా చిత్ర ట్రైలర్ లాంచ్ సందర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. మా సినిమాలో అందరూ సపోర్ట్ చేసి నవంబర్ 14వ తేదీన సినిమాలు మొత్తం హిట్టు చేస్తారని మీడియాని అలాగే ప్రేక్షకులను కోరు కుంటున్నాను. ఎంతో కింద నుండి వచ్చి ఈ సినిమాను పూర్తి చేసాము. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన మహేష్‌కి, ఈ సినిమాలో నటించిన సుమన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అలాగే ఈ చిత్రం కోసం పనిచేసిన ఇతర నటీనటులకు, సాంకేత నిపుణులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ చిత్రంలో నాది మూడు నిమిషాల ఒకటే డైలాగ్ ఉంటుంది. అందరూ చూసి సపోర్ట్ చేస్తారని అనుకుంటున్నాను అంటూ ముగించారు. హీరోయిన్ సావిత్రి మాట్లాడుతూ, స్కూల్ లైఫ్ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన వారందరికీ మా ధన్యవాదాలు. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన మహేష్‌కి ధన్యవాదాలు .14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అందరూ చూసి ఆశీర్వదించవలసిందిగా కోరుకుంటున్నాను అన్నారు.

# 'ది గర్ల్ ఫ్రెండ్' ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది


నిర్మాతలు : ధీరజ్ మొగిలినేని, విద్య

కొప్పినీడి నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి. ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, లాక్ డౌన్ టైమ్‌లో థియేటర్స్ క్లోజ్ అయ్యాయి. ఆ తర్వాత థియేటర్స్ అన్నీ అందుబాటులోకి వచ్చాయి. ఆ టైమ్ లో స్క్రిప్ట్ డెవలప్ చేసే దశలో ఉన్నాం. థియేటర్స్ అన్నీ ఓపెన్ అయ్యాక ఈ సినిమాను థియేట్రికల్ గా రిలీజ్ చేయాలని అనుకున్నాం. మేము ఈ ప్రాజెక్ట్ టేకోవర్ చేసినప్పటి నుంచి థియేట్రికల్ గానే వెళ్లేందుకు ప్లాన్ చేశాం. ప్రొడ్యూసర్‌గా కమర్షియల్‌గా మూవీ ఉండాలని కోరుకుంటాం. కానీ మేము రిస్క్ చేసినా ఫర్వాలేదు అనేంత బాగా ఈ స్టోరీ నచ్చింది. విద్యతో మంచి బాండింగ్ ఉంది. ప్రొడక్షన్ వైజ్ డెసిషన్స్ తీసుకోవడంలో ఎలాంటి ఇబ్బంది రాలేదు. మనం లవ్ స్టోరీస్‌ను ఎవరో ఒకరి పాయింట్ ఆఫ్ వ్యూలో చెప్పాలి. ఈ కథ హీరోయిన్ కోణంలో ఉంటుంది. అలాంటప్పుడు స్టార్స్‌ను ఈ మూవీకి హీరోగా తీసుకోలేం. పర్ ఫార్మర్స్ నే తీసుకోవాలి. దీక్షిత్ మంచి పర్ ఫార్మర్. రశ్మిక లాగే తన క్యారెక్టర్ లో ఆకట్టుకునేలా నటించాడు. ఈ ఏజ్ గ్రూప్ లో నాకు తెలిసిన వాళ్లలో దీక్షిత్ ఈ మూవీకి పర్ఫెక్ట్ అనిపించింది. సినిమా చూశాక మీకూ అదే ఫీల్ కలుగుతుంది.'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాను మేమే సొంతంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాం. థియేట్రికల్‌గా ఈ మూవీ బాగా వర్కవుట్ అవుతుందని నమ్ముతున్నాం. దీక్షిత్‌ను తీసుకోవడం వల్ల కన్నడ మార్కెట్ కు ఉపయోగపడుతుందని అనుకోలేదు, ఆ క్యారెక్టర్ కు ఆయన కరెక్ట్‌గా సెట్ అవుతాడనే తీసుకున్నాం. అయితే రశ్మిక, దీక్షిత్ ఉండటం వల్ల కన్నడలో అడ్వాంటేజ్ అవుతుంది. తెలుగులో వస్తున్న పెద్ద సినిమాలను కన్నడ వెర్షన్ లో రిలీజ్ చేస్తున్నారు. చిన్న సినిమాలూ ఇలా ట్రై చేస్తున్నా కొన్నిసార్లు టైమ్ సరిపోక కన్నడ వెర్షన్ లో రిలీజ్ చేయడం లేదు. "ది గర్ల్ ఫ్రెండ్' సినిమాను ఈ నెల 7న హిందీ, తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. సో హ్యాపీగా టెన్షన్ లేకుండా ఉన్నాం.

# మాహాతేజ క్రియేషన్స్ జి.ఓ.ఎ.టి షూటింగ్ పూర్తి



జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్ లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మాణం లో... క్రికెట్ నేపథ్యం లోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలిసుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా జి.ఓ.ఎ.టి మూవీ షూటింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకి చేరుకున్నాయి. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందని, తను నిర్మించిన సినిమాలలో మంచి చిత్రంగా ఈ సినిమా నిలుస్తుందని నిర్మాత మొగుళ్ళ చంద్రశేఖర్ తెలియజేశారు. త్వరలోనే టీజర్, పాటలు అన్నీ అప్డేట్స్ తో.. ముందుకు రాబోతున్నారు. నటీనటులు: సుడిగాలి సుధీర్, దివ్యభారతి, మొట్ట రాజేంద్రన్, సర్వదమన్‌బెనర్జీ, నితిన్‌ప్రసన్న, పృథ్వి, అడుకులం నరైన్, ఆనంద రామ రాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని బ్యానర్: జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్ నిర్మాత: మొగుళ్ళ చంద్రశేఖర్ పీఆర్వో: తేజస్వి సజ్జా.

# 'సందిగ్ధం' విజయం సాధించాలని కోరుకుంటున్నా

## టీజర్ లాంచ్ ఈవెంట్‌లో నటుడు, నిర్మాత అశోక్ కుమార్..



సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో తీర్థ క్రియేషన్స్ బ్యానర్ మీద సంధ్య తిరువీధుల నిర్మాతగా పార్థ సారథి కొమ్మోజు తెరకెక్కించిన చిత్రం 'సందిగ్ధం' ఈ చిత్రంలో నిహాల్, ప్రియా దేశ్ పాగ్, అర్జున్ దేవ్, కాజల్ తివారి, జీవ కోచెర్ల, నవీన్ రాజ్, చిట్టిబాబు, ఆనంద్ భారతి, రైజింగ్ రాజు, అప్పారావు, నాగి వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఈ క్రమంలో 'సందిగ్ధం' టీజర్‌ను నటుడు, నిర్మాత అశోక్ కుమార్ శుక్రవారం నాడు రిలీజ్ చేశారు. 'సందిగ్ధం' టీజర్ గమనిస్తే.. ఓ ఊరు, అందులో జరిగే వింత ఘటనలు, ప్రేమ కథ ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఇక ఇందులో చూపించిన విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్ ఎంతో సహజంగా కనిపిస్తున్నాయి. సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్‌కి సరిపోయే మంచి ఆర్ఆర్ కూడా ఉంది. టీజర్‌తో సినిమా మీద మంచి బజ్‌ను అయితే క్రియేట్ చేశారు. టీజర్ లాంఛ్ అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో, నటుడు, నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఓ సినిమా సక్సెస్ అవ్వడం చాలా కష్టంగా మారింది. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ చాలా పెరిగింది. పది, పదిహేను కోట్లు లేకపోతే సినిమా తీయలేకపోతోన్నారు. కరోనా తరువాత పరిస్థితులు మారిపోయాయి. మూవీకి మంచి టాక్ వస్తే జనాలు థియేటర్లకు వస్తున్నారు. జనాలకి రీచ్ అయ్యేలా సినిమాని ప్రమోట్ చేయాలి. సందిగ్ధంటీజర్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంది. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాన్ని సాధిస్తున్నాయి. భార్యభర్తలైన సంధ్య, పార్ధు కష్టపడి తీసిన ఈ చిత్రం విజయం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శక, నిర్మాతలు పడిన కష్టానికి తగిన ప్రతిఫలం రావాలి. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ అని అన్నారు. హీరో నిహాల్ మాట్లాడుతూ, పార్ధ సారథి గారు చెప్పిన కథ నాకెంతో నచ్చింది. ఆయన వల్లే నేను ఈ మూవీలోకి వచ్చాను. పార్ధు గారు, సంధ్య ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాను నిర్మించారు. 'సందిగ్ధం'మూవీని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. హీరో అర్జున్ దేవ్ మాట్లాడుతూ, పార్ధు, సంధ్య సందిగ్ధంమూవీ కోసం చాలా కష్టపడ్డారు. మా కోసం వచ్చిన అశోక్ కుమార్‌కి థాంక్స్. సినిమాను చూసి అందరూ సపోర్ట్ చేయాలని అన్నారు. దర్శకుడు పార్ధ సారథి మాట్లాడుతూ, 'సందిగ్ధం' విషయంలో ప్రతీ ఒక్క ఆర్టిస్ట్, టెక్నీషియన్ నాకు ఎంతో సపోర్ట్ చేశారు. ఈ మూవీ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఇలాంటి కథ ఇంత వరకు రాలేదని చెప్పొచ్చు. ఆద్యంతం ఆకట్టుకునేలా ఈ సినిమా ఉంటుంది. ఈ ప్రయాణంలో నాకు వెన్నంటే ఉండి నా భార్య సంధ్య తోడుగా నిలిచారు. నన్ను దర్శకుడిగా చేయాలని ఎంతో కష్టపడి ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రాన్ని అందరూ చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను. కొత్త వాళ్లను మీడియా సపోర్ట్ చేసి ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రియా దేశ్ పాగ్ మాట్లాడుతూ, సందిగ్ధంలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ ప్రయాణంలో నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. సంగీత దర్శకుడు గౌతమ్ మాట్లాడుతూ, పార్ధు నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. పట్టుదలతో సొంత బ్యానర్‌లో ఈ మూవీని రూపొందించారు. ఈ చిత్రం సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నటుడు నవీన్ రాజు మాట్లాడుతూ, నాకు పార్ధుతో చాలా ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. పార్ధు ఫ్యామిలీ ఎంతో కష్టపడి ఈ మూవీని నిర్మించింది. వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం రావాలి. 'సందిగ్ధం' పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నరసింహ రాజు మాట్లాడుతూ, ఇండస్ట్రీలోకి కొత్తవాళ్లు రావాలని అందరూ కోరుకుంటారు. మా చెల్లి నిర్మాతగా, మా బావ దర్శకుడిగా ఈ'సందిగ్ధం' మూవీ వచ్చింది. ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుంది. దర్శక, నిర్మాతలకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# 12ఎ రైల్వే కాలనీ నుంచి

## కన్నోదిలి కలనోదిలి సాంగ్ రిలీజ్



అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ 12ఎ రైల్వే కాలనీ నవంబర్ 21న థియేటర్లలో విడుదల కానుంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్‌కుమార్ సమర్పణలో పొలిమేర సిరీస్‌తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించడానికి మేకర్స్ ఫస్ట్ సింగిల్ కన్నోదిలి కలనోదిలిని విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ట్రాక్ లవ్ ఫీలింగ్‌ని అందంగా హైలైట్ చేస్తుంది. భీమ్స్ సాఫ్ట్ కంపోజింగ్ ఇన్సంట్ హిట్ అయ్యింది. వాషమ్ అబ్దుల్ వహాబ్ వోకల్స్ ఈ పాట అదనపు ఆకర్షణ తీసుకొచ్చింది. ఆయన వాయిస్ మ్యాజిక్‌లా వుంది. దేవ్ పవార్ సాహిత్యం అద్భుతంగా వుంది. అల్లరినరేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల మధ్య కెమిస్ట్రీ లవ్లీగా వుంది. విజువల్స్ చాలా ప్లజెంట్‌గా వున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌లు సినిమాపై అంచనాలు పెంచాయి. 12ఎ రైల్వే కాలనీని ఎమోషన్స్, ప్రేమ, థ్రిల్ ఎలిమెంట్స్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. సాయికుమార్, వైవాహర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్‌కుమార్, గగన్‌విహారి, అనిష్‌కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు. కుశేందర్ రమేష్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ఎ.దర్శకుడు నాని కాసరగడ్డ స్వయంగా ఎడిటర్‌గా చేస్తున్నారు.

## శ్రీకాంత్ తనయుడు

# రోషన్ హీరోగా 'చాంపియన్' చిత్రం

యంగ్ హీరో రోషన్ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కథల ఎంపికలో, ప్రతిసారీ బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో స్వప్న సినిమాస్ వెరీ స్పెషల్. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్.

స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ మైఖేల్ సీ. విలియమ్స్. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి మరిన్ని సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ.. అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది.



ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ అన్నీ ఎలిమెంట్స్ లో అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నాడు. ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా ఉన్నాయి. ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి ప్రీఇండిపెండెన్స్ కాలాన్ని అద్భుతంగా రీక్రియేట్ చేశారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్ ఫుల్ విజువల్ క్యాప్చర్ చేశారు. మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు కట్టింగ్ ఎడ్జ్ ఎడిటింగ్‌తో పేస్‌ను మెయింటైన్ చేశారు. ఛాంపియన్ టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.



## ప్రభాస్ చేతుల మీదుగా

# 'శంబాల'ట్రైలర్ విడుదల..

వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటించిన మిస్టికల్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్ ప్రస్తుతం అందరిలోనూ బజ్‌ను క్రియేట్ చేస్తూ ట్రెండ్ అవుతోంది. మరింత హైప్‌ను పెంచేలా రెబల్ స్టార్ ప్రభాస్ ఈ చిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించి, బృందానికి తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ట్రైలర్‌ను చూస్తే ఆడియెన్స్‌కి ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన ఓ భీకర యుద్ధం.. ఈ కథకి మూలం అంటూ సాయి కుమార్ గంభీరమైన వాయిస్ ఓవర్‌తో ట్రైలర్ ఆరంభమైనప్పుడు దుష్ట శక్తులు జంతువుల్ని సైతం ఆవహిస్తాయివాళ్లేమో చీమ కుట్టినా శివుడి ఆజ్ఞ అని నమ్ముతారు.. విక్రమ్ ఏమో చావులో సైతం సైన్స్ ఉందనే రకం మీరు చెబుతున్న శాస్త్రం మితం.. మీరు తెలుసుకోవాల్సిన మా శాస్త్రం అనంతం అనే డైలాగ్స్, ట్రైలర్‌లోని విజువల్స్, బీజీఎం, యాక్షన్ సీక్వెన్స్ చూస్తుంటే సరైన పాన్ ఇండియా కంటెంట్‌లా కనిపిస్తోంది.

ఆది సాయి కుమార్ యాక్షన్, అప్పియరెన్స్ మరింత పవర్ ఫుల్‌గా కనిపిస్తున్నాయి. యుగంధర్ ముని మేకింగ్, ప్రవీణ్ కె బంగారి విజువల్స్, శ్రీ చరణ్ పాకాల హాంటింగ్ బీజీఎం నెవ్వర్ బిఫోర్ అనేలా ఉన్నాయి. ఇక నిర్మాతలు రాజశేఖర్ అన్న భిమోజు, మహీధర్ రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ మూవీని భారీ ఎత్తున నిర్మించారని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది.

# 'పెద్ది' నుంచి జాన్వీ ఫస్ట్ లుక్..



పక్కా మాస్ క్యారెక్టర్ ఇక నేడు రిలీజ్ చేసిన పోస్టర్‌లో, ముఖ్యంగా ఓపెన్ టాప్ జీపుపై నిలబడి, జనం మధ్యలో అభ్నివాదం చేస్తున్న లుక్ అదిరిపోయింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన'ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు హై లెవెల్ లో ఉన్నాయి. ఇప్పటికే చరణ్ మేకోవర్, సినిమా బ్యాక్‌డ్రాప్ గురించి రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పుడు, ఆ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తూ, మేకర్స్ ఈ సినిమా నుంచి హీరోయిన్ జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ ఒక్క పోస్టర్‌తో జాన్వీ తన ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసేలా కనిపిస్తోంది. జాన్వీకపూర్ అనగానే మనకు గుర్తొచ్చేది బాలీవుడ్ గ్లామర్, ఫ్యాషన్ ఐకాన్. కానీ ఎద్దిఖి కోసం ఆమె చేసిన మేకోవర్ చూసి అందరూ షాక్ అవుతున్నారు. ఇది సింపుల్ డీ గ్లామ్ రోల్ కాదు, పక్కా మాస్ క్యారెక్టర్. శ్రీదేవి కూతురిగా ఖిఅతిలోక సుందరిఖి ఇమేజ్ ఉన్న జాన్వీ, ఇప్పుడు ఖిఅచ్చియమ్మఖిగా పూర్తి మాస్ అవతార్‌లో కనిపించబోతోంది. ఇది ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్. ఇక నేడు రిలీజ్ చేసిన పోస్టర్ లో, ముఖ్యంగా ఓపెన్ టాప్ జీపుపై నిలబడి, జనం మధ్యలో అభివాదం చేస్తున్న లుక్ అదిరిపోయింది. ఆ కట్టుబొట్టు, ఆ సన్ గ్లాసెస్, ఆ బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే, ఇది కేవలం హీరో పక్కన పాటలు పాడుకునే హీరోయిన్ పాత్ర కాదని, కథలో చాలా పవర్ ఉన్న రోల్ అని అర్థమవుతోంది. అందుకే మేకర్స్ ఆమె క్యారెక్టర్‌ను "ఫియర్స్ అండ్ ఫియర్‌లెస్"అని పిలుస్తున్నారు. డైరెక్టర్ బుచ్చిబాబు సానా తన గురువు సుకుమార్ స్టైల్‌లోనే, హీరోయిన్ పాత్రలను చాలా బలంగా డిజైన్ చేసినట్లున్నాడు. 'ఉప్పెన'లో 'బేబమ్మ' పాత్రకు ఎంత ఇంపార్టెన్స్ ఇచ్చాడో, ఇప్పుడు 'అచ్చియమ్మ' పాత్రను కూడా అంతే పవర్‌ఫుల్‌గా మలిచాడని ఈ లుక్ ప్రూవ్ చేస్తోంది.



# వాయుకాలుష్యానికి 17 లక్షలమంది బలి

## ప్రాణాంతక రుగ్మతలతో మరికొన్ని లక్షల మంది

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత్‌లో వాయు కాలుష్యం పెనుభూతంలా మారుతూ లక్షలాది మంది ప్రాణాలను బలిగొంటోంది. 2022లో ఒక్క ఏడాదిలోనే విషపూరిత గాలి కారణంగా 17 లక్షల మందికి పైగా భారతీయులు మరణించారని తాజా అధ్యయనం తేల్చింది. 2010తో పోలిస్తే ఈ మరణాల సంఖ్య ఏకంగా 38 శాతం అధికం కావడం ఆందోళన కలిగిస్తోంది. "లాన్సెట్ కౌంట్‌డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్" నివేదిక ఈ నిజాలను వెలుగులోకి తెచ్చింది. 71 విద్యాసంస్థలు, ఐక్యరాజ్యసమితి ఏజెన్సీలకు చెందిన 128 మంది నిపుణులు ఈ నివేదికను రూపొందించారు. శిలాజ ఇంధనాలపై మితిమీరిఆధారపడటం, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో విఫలమవడం ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి తీవ్ర ప్రభావం చూపుతోందో ఇది స్పష్టం చేసింది. ఈ నివేదికపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జెరెమీ ఫర్రార్ మాట్లాడుతూ, "వాతావరణ సంక్షోభం అంటే ఆరోగ్య సంక్షోభమే. పెరుగుతున్న ప్రతి డిగ్రీ ఉష్ణోగ్రత ప్రజల ప్రాణాలను, జీవనోపాధిని బలిగొంటోంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రజలను చంపుతోంది. అయితే, వాతావరణ మార్పులపై సరైన చర్యలు తీసుకుంటే అదే మనకు గొప్ప ఆరోగ్య అవకాశం. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన ఆహారం, పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థలు లక్షలాది మంది ప్రాణాలను కాపాడగలవని వివరించారు. ఈ నివేదిక ప్రకారం, 2012-23 మధ్య కాలంలో భారత్ సుమారు 23.3 లక్షల హెక్టార్ల అటవీ భూమిని కోల్పోయింది. కేవలం 2023లోనే 1.43 లక్షల హెక్టార్ల అడవులు కనుమరుగయ్యాయి.

గడిచిన పదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం 3.6శాతం మేర తగ్గింది. ఈ నివేదిక వెలువడిన సమయానికే దేశ రాజధాని ఢిల్లీఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. దీని కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య 15 శాతం పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొంతులో మంట, అలసట, తలనొప్పి వంటి లక్షణాలు వారిని వేధిస్తున్నాయి. అపోలో ఆసుపత్రికి చెందిన పల్మనాలజీ నిపుణుడు డాక్టర్ రాజేశ్ చావ్లా మాట్లాడుతూ "గాలిలోని ప్రమా దకర కాలుష్య కారకాలు క్యాన్సర్, గుండె పనితీరు మందగించడం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

ఈ నెలల్లో రోగుల సంఖ్య 15 శాతం పెరిగింది. వారు కోలుకోవ డానికి కూడా ఎక్కువ సమయం పడుతోందని తెలిపారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం గత వారంలో ఢిల్లీలో పీఎం 2.5 కణాల సాంద్రత క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రోగ్రాములకు చేరింది. ఇది గత ఐదేళ్లలో అత్యధికం కావడం గమనార్హం.



### మహిళల ఆరోగ్యసంరక్షణలో

# భారత్‌కు 3 గిన్నిస్ రికార్డులు!

**న్యూఢిల్లీ, నవంబరు 1:** మహిళల ఆరోగ్య సంరక్షణ రంగంలో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం ఏకంగా మూడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిళ్లను కైవసం చేసుకుంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా శనివారం అధికారికంగా ప్రకటించారు. మంత్రి తర ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ చేశారు. "మహిళల ఆరోగ్యానికి రికార్డు స్థాయి మైలురాయి! 'స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్' ద్వారా భారత్ మూడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించింది. ఇది మహిళా కేంద్రక, నివారణ ఆరోగ్య సంరక్షణ పట్ల మా నిబద్ధతను మరోసారి చాటుతోంది" అని ఆయన పేర్కొన్నారు. పోషణ్ మాహ్ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, కౌమార బాలికలు, చిన్నారులలో ఆరోగ్యం, పోషకాహార విలువలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ప్రచారం సాగింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 19.7 లక్షలకు పైగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయగా, 11 కోట్లకు పైగా ప్రజలు వీటి ద్వారా సేవలు పొందారని నడ్డా వివరించారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ఆరోగ్య నిపుణుల భాగస్వామ్యంతో జన భాగస్వామ్య అభియాన్‌గా దీనిని తీర్చిదిద్దారు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం ఆరోగ్య సేవలను చేర్చడంలో అంగన్‌వాడీల వంటి వేదికలను సమర్థవంతంగా వినియోగించుకున్నారు. ఈ శిబిరాల్లో భాగంగా చర్మ సంబంధిత వ్యాధులు, రక్తపోటు (హైపర్‌టెన్షన్), రక్తహీనత (అనీమియా), పునరుత్పత్తి ఆరోగ్య సమస్యలు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, మధుమేహం (డయాబెటిస్), క్షయ (టీబీ), సికిల్ సెల్ వ్యాధి వంటి వాటిపై ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో వారికి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో సేవ, భారత్ ఫస్ట్ అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమం స్వస్థ్ నారి, సశక్త్ పరివార్, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ఒక గర్వకారణమైన ముందడుగని జేపీ నడ్డా తన పోస్టులో పేర్కొన్నారు.



# ఢిల్లీపేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలి

## హోంమంత్రికి ఢిల్లీ బిజెపి ఎంపి లేఖ

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశ రాజధాని ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ డిమాండ్ చేశారు. అలాగే పాత ఢిల్లీ రైల్వే స్టేషన్‌ను 'ఇంద్రప్రస్థ జంక్షన్'గా, అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 'ఇంద్రప్రస్థ విమానాశ్రయం'గా మార్చాలని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు శనివారం లేఖ రాశారు. ఢిల్లీ చరిత్ర వేల సంవత్సరాల నాటిది మాత్రమే కాదని, భారతీయ నాగరికత, ఆత్మతోపాటు పాండవులు స్థాపించిన శక్తివంతమైన 'ఇంద్రప్రస్థ' నగరం సంప్రదాయాన్ని కూడా ప్రతిబింబిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థం'గా మార్చడం వల్ల చరిత్ర, సంస్కృతి, విశ్వాసం పునరుజ్జీవితమవుతుందన్నారు. కాగా, దేశంలోని ఇతర చారిత్రక నగరాలైన ప్రయాగ్‌రాజ్, అయోధ్య, ఉజ్జయిని, వారణాసి వంటివి వాటి పురాతన గుర్తింపులతో తిరిగి కనెక్ట్ అవుతున్నాయని ఢిల్లీ బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ గుర్తు చేశారు. అదే విధంగా ఢిల్లీని కూడా పురాతన మూలాలతో అనుసంధానం చేయాలని కోరారు. 'ఢిల్లీ కేవలం ఆధునిక మహానగరం మాత్రమే కాదు. భారతీయ నాగరికత, ఆత్మ. ఢిల్లీని దాని అసలు రూపంలో గౌరవించాలి. పేరు మార్పు చారిత్రక న్యాయం మాత్రమే కాదు. సాంస్కృతిక పునరుజ్జీవనం వైపు ఒక ముఖ్యమైన అడుగు కూడా. ఇది చరిత్రను పునరుద్ధరిస్తుంది. చారిత్రక న్యాయం, సాంస్కృతిక గౌరవాన్ని సూచిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చడం వల్ల భారత రాజధాని అధికార కేంద్రమే కాదని మతం, నీతి, జాతీయవాదానికి చిహ్నం అనే సందేశాన్ని భవిష్యత్ తరాలకు పంపుతుందని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. అలాగే పాండవుల గొప్ప విగ్రహాలను దేశ రాజధానిలో ఏర్పాటు చేయాలని కోరారు. పాండవుల నీతి, ధర్మం, ధైర్యానికి చిహ్నంగా కొత్త తరానికి ఇవి గుర్తు చేస్తాయని ఆ లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తాతోపాటు ఇతర మంత్రులకు కూడా ఆ లేఖ ప్రతులను ఆయన పంపారు.

# భారత్ భర్త, రష్యా భార్య..బిడ్డ సంరక్షణ ఎవరిది?

## చిన్నారి భవిష్యత్తుపై సుప్రీం ఆందోళన



**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత్‌కు చెందిన భర్త, రష్యాకు చెందిన భార్య మధ్య జరుగుతున్న బిడ్డ సంరక్షణ (కస్టడీ) కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సున్నితమైన కేసులో రెండు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీసేలా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయాలనుకోవడం లేదని స్పష్టం చేసింది. బిడ్డ సహా అదృశ్యమైన రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి సరైన స్పందన రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ఒక చిన్నారి భవిష్యత్తుకు సంబంధించిన చాలా సున్నితమైన అంశం. తన తల్లితో ఉన్నందున ఆ బిడ్డ క్షేమంగానే ఉన్నాడని ఆశిస్తున్నాం. ఇది చిన్నారుల అక్రమ రవాణా కేసు కాదని భావిస్తున్నామని జస్టిస్ అభయ్ ఎస్. ఓకా, జస్టిస్ ఉజ్వల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. మహిళ ఆచూకీకి సంబంధించిన వివరాలు సేకరించేందుకు అధికారులకు రెండు వారాల గడువు ఇచ్చింది. తన నుంచి విడిపోయిన రష్యన్ భార్య, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి బిడ్డను తనతోపాటే తీసుకెళ్లిందని తండ్రి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జులై 7 నుంచి ఆమె, బిడ్డ కనిపించడం లేదని, ఆమెను న్యాయస్థానం పరిధి నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందని తన పిటిషన్‌లో ఆరోపించారు. జులై 4న రష్యన్ ఎంబసీ వెనుక ద్వారం నుంచి ఓ దౌత్య అధికారి ఆమెను లోపలికి తీసుకెళ్లినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. సదరు మహిళ సరిహద్దు దాటి నేపాల్‌లోకి ప్రవేశించి, అక్కడి నుంచి షార్జా మీదుగా రష్యాకు వెళ్లినట్లుగా భావిస్తున్నామని కోర్టుకు తెలిపింది. మాస్కోలోని భారత రాయబార కార్యాలయం ఆమె వివరాల కోసం ప్రయత్నించినా రష్యా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని విదేశాంగ శాఖ వివరించింది. గత విచారణలో సుప్రీంకోర్టు ఈ కేసుపై తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. "తల్లిగానీ, తండ్రిగానీ కస్టడీలో లేని బిడ్డను సుప్రీంకోర్టు సంరక్షణ నుంచి లాక్కెళ్లారని వ్యాఖ్యానించింది. భర్త ఫిర్యాదుపై ఢిల్లీ పోలీసులు వెంటనే స్పందించి ఉంటే ఆమె దేశం విడిచి వెళ్లే పరిస్థితి ఉండేది కాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెను గుర్తించేందుకు ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని ఇప్పటికే కేంద్రాన్ని ఆదేశించింది.

# 150 కంటే ఎక్కువ, లేదంటే 10 కంటే తక్కువ

## ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు



**పాట్నా, నవంబరు 1:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీకి 150 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తాము ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎన్ని సీట్లు గెలవొచ్చని అంచనా వేస్తున్నారని ప్రశాంత్ కిశోర్‌కు ప్రశ్న ఎదురైంది. ఇక్కడ నేను రెండు అవకాశాలు ఉండవచ్చని అనుకుంటున్నాను. ప్రజలు జన్‌సురాజ్‌ను ఒక ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు. అయితే దీర్ఘకాలంగా నిరాశావాదాన్ని చూసిన ఓటర్లు ముందడుగు వేయడానికి విశ్వాసం అవసరం అని అన్నారు. నేను ఎన్నికల్లో పోటీ చేస్తానని ఎన్నడూ ధ్రువీకరించలేదు. ఒకవేళ నేను పోటీ చేస్తే కర్గాహర్ నుంచి బరిలో ఉంటానని చెప్పాను. నేనేమీ ఎక్స్ ఫ్యాక్టర్ కాదు. ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న వెల్లడి కానున్నాయి. ఎన్నికల్లో విజయం గురించి ఆలోచించేటప్పుడు జన్‌సురాజ్ గెలిచిన సీట్లను చూస్తారా? లేక నేను పోటీ చేశానా లేదా అనే దానిని చూస్తారా? బీహార్‌లో మహాగట్‌బంధన్ లేక ఎన్డీయేకు ప్రత్యామ్నాయం లేదనే అభిప్రాయంఉంది. అభిప్రాయం వేరు, వాస్తవం వేరు. బీహార్‌లో మూడింట ఒక వంతు మంది ఈ రెండు కూటములకు ఓటు వేయాలని అనుకోవడం లేదు. 160,170 సీట్లలో జన్‌సురాజ్ గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు అని తాను పోటీ చేయకపోవడం గురించి సమాధానమిచ్చారు. అలాగే పొత్తుల గురించి మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాల తర్వాత జన్‌సురాజ్ కింగ్ మేకర్‌గా ఎదిగినా వారితో పొత్తు, వీరితో పొత్తు అంటూ రాజకీయాలు చేయబోం. ప్రజలు మాకు అనుకూలంగా తీర్పు ఇవ్వకపోతే మా పని మేం కొనసాగిస్తాం. ఇది నేను మీకు రాసి స్తాను. ఎన్నికల ముందు తర్వాత మేము ఎలాంటి పొత్తులు పెట్టుకోం. ఒకవేళ హంగ్ ఏర్పడి మేం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పరిస్థితి వస్తే నేతలు పార్టీలు మారతారు. అది నాకు తెలుసు. వారిని నేను ఆపలేను. డబ్బు, కేసుల భయం అందుకు కారణం కావచ్చు అని విమర్శించారు. రాష్ట్రంలో ఈనెల 6,11 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబరు 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# వాయుసేన అమ్ములపొదిలోకి 'మిటియార్'

## 200 కిలోమీటర్ల దూరంలో లక్ష్యాలు ఛేదించే క్షిపణి



**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత వాయుసేన (ఐఏఎఫ్) తన పోరాట సామర్థ్యాన్ని మరింత పెంచుకోవడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా, గగనతలంలో సుదూర లక్ష్యాలను ఛేదించగల యూరప్ తయారీ 'మిటియార్' క్షిపణులను భారీ సంఖ్యలో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ అత్యాధునిక అస్త్రాల చేరికతో భారత వాయుసేన బలం గణనీయంగా పెరగనుంది. మిటియార్ క్షిపణి రామ్‌జెట్ ప్రొపల్షన్ సిస్టమ్‌తో పనిచేస్తుంది. దీనివల్ల ఇది అత్యధిక వేగంతో ప్రయాణించడమే కాకుండా 200 కిలోమీటర్లకు పైగా దూరంలోని శత్రు విమానాలను కూడా కచ్చితత్వంతో కూల్చివేయగలదు. "తొలి షాట్‌లోనే లక్ష్యాన్ని ఛేదించగలిగే సామర్థ్యం దీని సొంతం. ఇప్పటికే ఐఏఎఫ్ అమ్ములపొదిలో ఉన్న 36 రఫేల్ యుద్ధ విమానాలకు ఈ క్షిపణులను అనుసంధానించారు. త్వరలో నౌకాదళం కోసం కొనుగోలు చేస్తున్న 26 రఫేల్ మెరైన్ ఫైటర్ జెట్‌లకు కూడా వీటిని అమర్చనున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత విమానాలు పాకిస్థాన్‌లోని సైనిక, ఉగ్రవాద స్థావరాలపై సుదూర ఆయుధాలతో దాడులు చేశాయి. దీనికి ప్రతిగా పాకిస్థాన్ వాయుసేన, చైనా నుంచి సేకరించిన పీఎల్15 క్షిపణులను భారత విమానాలపై ప్రయోగించినప్పటికీ, అవి లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలోనే వాయుసేన తన సామర్థ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటోంది. విదేశీ ఆయుధాల కొనుగోలుకు సమాంతరంగా, రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) ఆధ్వర్యంలో స్వదేశీ క్షిపణుల తయారీ కార్యక్రమాన్ని కూడా భారత్ వేగవంతం చేసింది. 200 కి.మీ. పైగా రేంజ్ ఉన్న అస్త్ర మార్క్2ఖ క్షిపణిని అభివృద్ధి చేస్తోంది. రాబోయే సంవత్సరాల్లో సుమారు 700 అస్త్ర క్షిపణులను కొనుగోలు చేయాలని వాయుసేన యోచిస్తోంది. వీటిని సుఖోయ్ ఎస్‌యూ30ఎంకేఐ, హెచ్‌ఏఎల్ తేజస్ వంటి ఫైటర్ జెట్‌లకు అనుసంధానిస్తారు. ఇదేకాకుండా, రఫేల్ యుద్ధ విమానాలకు స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన రుద్రం సిరీస్ యాంటీరేడియేషన్ క్షిపణులను కూడా అమర్చనున్నారు. ఈ క్షిపణులు శత్రు రాడార్ వ్యవస్థలను నాశనం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. మొత్తం మీద, ఒకవైపు అత్యాధునిక విదేశీ ఆయుధాలను సమకూర్చుకుంటూనే, మరోవైపు రక్షణ రంగంలో స్వావలంబన సాధించేందుకు భారత్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.

# సంక్షిప్తంగా..

## మాతృభాష ప్రోత్సాహానికి చట్టం తేవాలి: సిద్ద రామయ్య



**బెంగళూరు, నవంబరు 1:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి, పలు దక్షిణాది రాష్ట్రాలకు మధ్య హిందీభాష విషయంలో మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీష్, హిందీభాషలు దక్షిణాది రాష్ట్రాల్లో పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తున్నాయన్నారు. విద్యా సంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్రం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కర్ణాటకపై సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తూ హిందీని తమపై బలవంతంగా రుద్దుతోందన్నారు. కర్ణాటక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి చెందిన దేశాల పిల్లలు తమ మాతృభాషలోనే నేర్చుకుంటారని, కానీ మన దేశంలో పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందని సిద్దరామయ్య అసహనం వ్యక్తం చేశారు. ఇంగ్లీష్, హిందీ మన పిల్లల ప్రతిభను బలహీన పరుస్తున్నాయన్నారు. ఈ సమస్యను నివారించాలంటే మాతృభాషను బోధనా మాధ్యమంగా ప్రవేశపెడుతూ చట్టాలను తీసుకురావాలన్నారు.

## కెనడాలో భారతీయుడికి 25 యేళ్ల జైలు

**ఒట్టావా, నవంబరు 1:** ఓ హత్య కేసులో భారత సంతతి వ్యక్తికి కెనడా న్యాయస్థానం 25యేళ్ల జైలు శిక్ష విధించింది. మూడేళ్ల క్రితం బాల్‌రాజ్ బస్రా (25)పై నమోదైన ఆరోపణలు రుజువు కావడంతో బ్రిటిష్ కొలంబియా సుప్రీంకోర్టు ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2022 అక్టోబరు 17న యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియాకు చెందిన గోల్ఫ్‌క్లబ్ ప్రాంతంలో చోటుచేసుకున్న విశాల్ వాలియా (35) హత్య ఘటనలో శిక్షపడిన వారిలో బాల్‌రాజ్ మూడో వ్యక్తి. ఈ కేసులో ఇక్బాల్‌కాంగ్ (24), డియాండ్రె బాప్టిస్ట్ (21)అనే వారికి 17యేళ్ల చొప్పున జైలు శిక్షలుపడ్డాయి. ఈ ముగ్గురూ కలిసి వాలియాను కాల్చిచంపి, వాహనంలో అతడిని అగ్నికి ఆహుతిచేశారు. మరో వాహనంలో పరారైన అనుమానితులను వెంటనేగుర్తించి,వెంటాడి పోలీసులు కొన్ని నిమిషాల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు.

## టాంజానియా ఎన్నికల్లో హింస: 700 మంది మృతి



**డోడోమా, నవంబరు 1:** ఆఫ్రికన్ దేశం టాంజానియాలో బుధవారం జరిగిన సాధారణ ఎన్నికలు తీవ్ర రక్తపాతానికి దారితీశాయి. అణచివేత, ఎన్నికల మోసంపై దేశవ్యాప్తంగా పౌరుల్లో ఆగ్రహం పెల్లుబికింది. ఎన్నికల ఫలితాలను ఆపాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తూ పౌరులు దేశమంతా నిరస నలతో హోరెత్తించారు. దీంతో ప్రభుత్వం పౌరులపై అణచివేతకు దిగింది. పెద్దఎత్తున మిలిటరీని దించింది. పలుచోట్ల నిరసనకారులై కాల్పులు జరిగాయి. బాష్పవాయువును ప్రయోగించారు. ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. ఇప్పటివరకు 10మంది మరణించారని ఐరాస పేర్కొనగా, 700 మందికిపైగా మరణించారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# శ్రీసత్యసాయి సంజీవని ఆస్పత్రిని సందర్శించిన ప్రధాని మోడీ



## చికిత్స పొందిన చిన్నారులకు ప్రత్యేక ధ్రువపత్రాలు అందజేత

**రాయ్‌పూర్, నవంబరు 1:** ఛత్తీస్‌గఢ్‌లో రాయ్‌పూర్‌లోని శ్రీ సత్యసాయి సంజీవని ఆస్పత్రిని ప్రధాని నరేంద్ర మోడీ సందర్శించారు. గుండె సంబంధిత శస్త్రచికిత్సలు చేయించుకున్న చిన్నారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆస్పత్రికి చేరుకున్న మోడీకి 'వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్' వ్యవస్థాపకుడు మధుసూదన్ సాయి స్వాగతం పలికారు. సత్యసాయి సంజీవని ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి చిత్రపటాన్ని అందజేశారు. సత్యసాయి బాబా విగ్రహానికి పూజలు నిర్వహించిన తర్వాత ఆ ఆస్పత్రిలో చికిత్స పొందిన చిన్నారులకు ప్రత్యేక ధ్రువపత్రాలు అందజేశారు. చిన్నారుల ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్యసాయి సంజీవని ఆస్పత్రి ట్రస్టీల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ కూడా పాల్గొన్నారు. వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్‌లో భాగంగానే 'శ్రీ సత్యసాయి సంజీవని' ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. ఈ మిషన్ వైద్యం, విద్య, పోషకాహార రంగాల్లో వం దకుపైగా దేశాల్లో సేవలందిస్తోంది. భారత్‌లోని 25 రాష్ట్రాల్లో 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రోజూ కోటి మంది ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తోంది. అంతేకాకుండా దేశంలోని మొట్టమొదటి ఉచిత ప్రైవేట్ వైద్య కళాశాలను కూడా నిర్వహిస్తోంది. ఈ మెడికల్ కాలేజీని ప్రధాని నరేంద్ర మోడీ 2023లో ప్రారం భించారు. ఉచిత వైద్య కళాశాలతోపాటు శ్రీ సత్య సాయి యూనివర్సిటీ ఫర్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్ పేరిట ఓ విశ్వవిద్యాలయం కూడా ఉంది. అంతేకాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో 6వ తరగతి నుంచి పిహెచ్‌డి వరకు విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా విద్యను అందిస్తున్నారు. దేశంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా అన్నపూర్ణ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తున్నారు.

# ఇన్నాళ్లు ప్రజల కోసం పనిచేశా, నా కుటుంబం కోసం కాదు

## బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్



**పాట్నా, నవంబరు 1:** బీహార్‌లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరో అయిదు రోజుల్లో తొలి దశ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ప్రజలను ఉద్దేశిస్తూ ఓ వీడియో విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలుగా తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ ఇన్నాళ్లు తాను ప్రజల కోసమే పనిచేశానని వ్యాఖ్యానించారు. గతంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు చాలా దారుణంగా ఉండేవన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట వాటిని మెరుగుపరిచినట్లు తెలిపారు. దీంతోపాటు యువతకు విద్య, ఆరోగ్యం, రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా, వ్యవసాయం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెంచామన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్ర విమర్శలు చేశారు. ఆ కూటమి అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు ఏమీ చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో మహిళలకు సాధికారత కల్పించి, స్వతంత్రులను చేశామన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసమే పనిచేశాం తప్ప, తమ కుటుంబాల కోసం కాదని నితీశ్‌కుమార్ అన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీహార్ అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఎన్డీయే మాత్రమే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల దన్నారు. కేంద్రం, రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి ఉండటంవల్లే దేశం వేగంగా అభివృద్ధి చెందు తుందన్నారు. ఈ సందర్భంగా తమకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. బీహార్ అభివృద్ధి ఎన్డీయే అధికారంలో ఉంటేనే అవుతుందని నొక్కి చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈ నెల 6,11 తేదీల్లో ఇక్కడ ఎన్నికలు జరగనున్నాయి. 14న ఫలితాలు వెలువడనున్నాయి.

# ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్డీయే విభజన రాజకీయాలు

## కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కార్ విభజన రాజకీయాలకు పాల్ప డుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయ వాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోవడంతోనే ఓట్ల చోరీకి పాల్పడుతోందని బిజెపిపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈ మేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బీహార్ ఎంతో దోహపడింది. కానీ, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను బిజెపి నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బీహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ లేదని, ప్రతిదీ ఢిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోడీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పాట్నా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బిజెపి కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

## దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రం కేరళ



**తిరువనంతపురం, నవంబరు 1:** దారిద్ర్య రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలి పారు. 4,394కుటుంబాలకు జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా పని కల్పించామన్నారు. ప్రజలందరికీ సమానహక్కులు నివాసం, విద్య, వైద్యం అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రం అత్యంత దుర్భర పేదరికం నుంచి బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## బ్రీచ్‌కాండీ ఆసుపత్రిలో చేరిన సీనియర్ నటుడు ధర్మేంద్ర



**ముంబయి, నవంబరు 1:** బాలీవుడ్ సీనియర్ నటుడు ధర్మేంద్ర ఆసుపత్రిలో చేరారన్న వార్త ఆయన అభిమానులను ఆందోళనకు గురిచేసింది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో ఆయన్ను ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం రాత్రి జర్నలిస్ట్ విక్కీ లాల్వానీ సోషల్ మీడియా ద్వారా ఈ విష యాన్ని వెల్లడించడంతో ధర్మేంద్ర ఆరోగ్యంపై చర్చ మొదలైంది. 'శ్వాస సంబంధిత సమస్యతో ధర్మేంద్ర ఆసుపత్రికి వచ్చారు. ఆయన ప్రస్తుతం ఐసీయూలో ఉన్నార'ని ఆసుపత్రి సిబ్బంది ఒకరు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. హృదయ స్పందన రేటు 70 కాగా, రక్తపోటు 140/80గా ఉంది. ఇతర పారామీటర్లు కూడా సాధారణంగానే ఉన్నాయని సదరు సిబ్బంది స్పష్టం చేసినట్లు తెలిసింది.

# లీజుకు దేవాదాయ శాఖ స్థలాలు

## ప్రత్యేక కమిటీ ఏర్పాటు - ఉత్తర్వులు జారీ

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ ప్రాంతాల్లోని ఆలయాల భూములను సద్వినియోగం చేసుకునేలా వాటిని దీర్ఘకాలిక లీజులను ఇచ్చే అంశాన్ని పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయ శాఖ కార్యదర్శి కమీషనర్,ఆ శాఖ ఛీఫ్ ఇంజనీర్,ఆయా ఆలయాల ఈవోలు ఈ కమిటీలో ఉంటారు. పట్టణ ప్రాంతాల్లోని ఆలయాల భూములను సద్వినియోగం చేసుకునేలా,వాటిని దీర్ఘకాలిక లీజులకు ఇచ్చే అంశాన్ని పరిశీలించేదుకు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయ శాఖ కార్యదర్శి,కమీషనర్,ఆ శాఖ చీఫ్ ఇంజనీర్ ఆయా ఆలయాల ఈవోలు ఈ కమిటీలో ఉంటారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ నగరాలు,పట్టణాల్లోని ప్రధాన,ముఖ్య ఆలయాలకు చెందిన భూములు ఖాళీగా ఉన్నాయి. వాటిలో భక్తులకు వసతుల కలపనకు వీలుగా పెద్ద హోటళ్ళ వంటివి నిర్మించేందుకు ముందుకొచ్చే వారికి అవసరమైన భూములను దీర్ఘకాలిక(33 ఏళ్ళకు) లీజులకు ఇవ్వాలని భావిస్తున్నారు. దీనివల్ల ఆయా ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు,ఆలయానికి అదనపు రాబడి రానుంది. ఇందుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించేందుకు ప్రభుత్వం కమిటీని ఏరా ్పటు చేసింది.రాష్ట్రం లోని ఆలయాలకు చెందిన ఖాళీ స్థలాలను 11 ఏళ్ళకు లీజుకు ఇచ్చేలా ప్రతిపాదనలు పంపాలని అన్ని జిల్లాల దేవాదాయశాఖ అధికారులకు..ఆ శాఖ కమీషనర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. పది రోజుల్లో ప్రతి జిల్లా నుంచి కనీసం 10 ప్రతిపాదనలు పంపాలని కోరారు. వీటిని టెండరు/బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నారు.రాష్ట్రం లోని ఆలయాలకు చెందిన ఖాళీ స్థలాలను 11 ఏళ్ళకు లీజుకు ఇచ్చేలా ప్రతిపాదనలు పంపాలని అన్ని జిల్లాల దేవాదాయశాఖ అధికారులకు...ఆ శాఖ కమీషర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. పది రోజుల్లో ప్రతి జిల్లా నుంచి కనీసం 10 ప్రతిపాదనలు పంపాలని కోరారు. వీటిని టెండరు/బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నారు.

ప్రతి జిల్లా దేవాదాయ శాఖ అధికారి...నెలకు కనీసం మూడు చొప్పున ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్ కోరారు. ఆలయ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకునేలా ఆదేశాలిచ్చారు.దేవాదాయశాఖకు చెందిన 80,973 ఎకరాలు ఇంకా వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాలేదని గుర్తించారు.అన్ని జిల్లాల దేవాదాయశాఖ అధికారులు అక్కడి కలెక్టర్లు...జెసీలకు లేఖలు రాసి,ఆ భూములను వెబ్‌ల్యాండ్‌లో నమోదయ్యేలా చూడాలని కమీషనర్ ఆదేశించారు.

# డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ మీటరింగ్ పూర్తి చేయాలి

## - ఆర్డీఎస్ఎస్ కింద స్మార్ట్ మీటర్ అమలు పురోగతిని సమీక్షించిన - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



**విజయవాడ, నవంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** 100 శాతం ఫీడర్ మరియు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ మీటరింగ్‌ను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తిచేయడం పై దృష్టి పెట్టాలని , హెడ్ ఎండ్ , మీటర్ డేటా మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎండీఎంఎస్) ద్వారా విశ్వసనీయ కమ్యూనికేషన్ , డేటా ఇంటిగ్రేషన్‌ను నిర్ధారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విద్యుత్ పంపిణి సంస్థలను ఆదేశించారు.శనివారం డిస్కాంల సీఎండీలు ఎల్. శివశంకర్, ఐ. పృథ్వీ తేజ్, పి. పుల్లారెడ్డి లతో కలిసి ఆర్డీఎస్ఎస్ (రివెంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కిం) కింద స్మార్ట్ మీటర్ ఇన్‌స్టాలేషన్ పురోగతిపై సిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ స్కిం అమలు వేగాన్ని పెంచడం, క్షేత్ర స్థాయిలో సామర్థ్యాన్ని మెరుగుపరచడం, స్మార్ట్ మీటరింగ్ కోసం వినియోగదారుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని డిస్కాములకు సిఎస్ సూచించారు. అన్ని డిస్కాంలు, అడ్వాన్స్‌డ్ మీటరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీస్ ప్రొవైడర్లను , సిబ్బందిని పెంచి, ప్రభుత్వ, వాణిజ్య, మరియు అధిక వినియోగ గృహ వినియోగదారుల వద్ద ఏర్పాటు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.ఏపీ విద్యుత్ పంపిణి సంస్థలు ఇప్పటివరకు 17.96 లక్షల స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశాయని, ఇవి మంజూరైన మీటర్లలో సుమారు 45 కాగా, వీటిలో దాదాపు 96 విజయవంతంగా వినియోగంలో ఉన్నాయని, ఇది మెరుగైన సిస్టమ్ ఇంటిగ్రేషన్‌ను సూచిస్తోందని చీఫ్ సెక్రటరీ తెలిపారు. ఇప్పటివరకు డిస్కామ్లు చేపట్టిన పనులు ప్రశంసనీయమని , రాబోయే మూడు నెలల్లో గరిష్టంగా ఎంత మేర చేయగలరో అంత మేర స్మార్ట్ మీటర్ రోలౌట్ సాధించేందుకు భాగస్వామ్యులందరు మరింత కృషి చేయాలని సిఎస్ సూచించారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ప్రీపెయిడ్ మీటర్ల పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇన్‌స్టాలేషన్లు విజయవంతంగా ప్రారంభమయ్యాయని, అన్ని ప్రభుత్వ విభాగాలలో ప్రీపెయిడ్ ఆపరేషన్లను విస్తరింపచేయాలని తెలిపారు , కొత్త గ్రూప్ వాలెట్ మెకానిజం ద్వారా బకాయిలను సమయానుకూలంగా క్లియర్ చేయడంతో పాటు, విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని డిస్కాములను సిఎస్ ఆదేశించారు. చెక్ మీటర్ ఇన్‌స్టాలేషన్ల పూర్తి స్థితి, రీకనెక్షన్, వినియోగదారుల సేవల కోసం వీ లీ బృందాల బలోపేతం, శీలితి కంప్యూటేషన్ టూల్స్ వినియోగం, సైబర్ సెక్యూరిటీ అంచనాలు, డేటా సమగ్రతను నిర్ధారించడం, అలాగే ప్రీ పెయిడ్ మీటరింగ్‌కు మార్పు కోసం వినియోగదారుల అవగాహన కోసం మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చీఫ్ సెక్రటరీ వివరించారు.స్మార్ట్ మీటరింగ్ బిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచడం, నష్టాలను తగ్గించడం, వినియోగదారులను పారదర్శకమైన, డిజిటల్ విద్యుత్ నిర్వహణ వంటి కార్యక్రమాల ద్వారా బలోపేతం చేస్తుందని సిఎస్ అన్నారు. డిస్కాంలను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్సి ) , కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ (ఎం ఓ పీ )తో సమన్వయం చేసుకుని ఆర్డీఎస్ఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.ఆర్డీఎస్ఎస్ కింద ఫీడర్ మానిటరింగ్, స్మార్ట్ మీటరింగ్‌లో డిస్కాములు సాధించిన విశేష పురోగతిని సిఎస్ ప్రశంసించారు. రాష్ట్రంలోని 11 కేవీ ఫీడర్లలో 92.65 ఆన్లైన్ మానిటరింగ్ సాధించడమైందన్నారు.

### మొంథా తుఫాన్‌కి బయటపడిన900 సంవత్సరాల నాటి విగ్రహం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాబ్యూరో, నవంబర్ 1( ప్రభాతవార్త ):**మొంథా తుఫానుకు తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురంలో 900 సంవత్స రాల నాటి రుక్మిణి సమేత గోపాల స్వామి విగ్రహం బయటపడింది. గోపాలపురం లో 100 సంవత్స రాల నాటి విగ్నేశ్వర స్వామి ఆలయం జీర్ణావస్థకు రావడంతో పునర్ నిర్మించడానికి దేవాలయాన్ని వినాయక భక్తులు కూల్చారు ఈ నేపథ్యంలో దేవాలయం క్రింద ఉన్న మట్టిని తీసి ట్రాక్టర్లతో రెండు నెలల క్రితం ఊరి చివరన కారంపూడి సత్యనారాయణ కు చెందిన కర్రల మిషన్ లో వేశామనివారు తెలిపారు. తుఫాను నేపథ్యంలో కురిసిన భారీ వర్షానికి మట్టి కరిగి విగ్రహం తల కనపడటంతో అక్కడే ఉన్న సత్యనారాయణ అనుమానంతో తవ్వి చూశారు విగ్రహం బయటపడడంతో గ్రామస్తులు అక్కడకు చేరుకుని విగ్రహాన్ని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

### బెల్ట్ షాపుల నిర్వాహకులపై కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** బెల్ట్ షాపుల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ, భూగర్భ గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అక్రమ మద్యం నిర్మూలనకు సురక్షా యాప్‌పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. సురక్షా యాప్‌ను 1.69 లక్షల మంది డౌన్ చేసుకున్నారని, 4,60,415 బాటిళ్లను స్కాన్ చేసినట్లు తెలిపారు. ప్రతి మద్యం దుకాణం, బార్‌లలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు వెయ్యి కర పత్రాలు పంపిణీ చేయడంతోపాటు, రెండు పోస్టర్లు ప్రదర్శిస్తున్నారని వివరించారు. యాప్ ద్వారా స్కాన్ చేసిన అనంతరమే మద్యం బాటిళ్లను విక్రయించాలని ఆదేశించనట్లు తెలిపారు. రాష్ట్రంలో 25 జిల్లాలను ఇప్పటికే ఐడి లిక్కర్ రహితంగా ప్రకటించినట్లు ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. కల్తీ మద్యం కేసులో దర్యాప్తు కొనసాగుతుందని నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాన్నామని ఆయన తెలిపారు. లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా గనుల శాఖ అధికారులు పని చేయాలని మంత్రి ఆదేశించారు.జ ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో 3,320 కోట్లు ఆదాయం లక్ష ్యంగా పెట్టుకోగా అక్టోబరు నాటికి రూ.1,617 కోట్లు లక్ష ్యంగా ఉండగా రూ.1,584 కోట్లు సాధించినట్లు తెలిపారు. మేజర్ మినరల్స్ నుంచి రూ.404 కోట్లు, మైనర్ మినరల్స్ నుంచి 1,180 కోట్లు సాధించినట్లు తెలిపారు. లీజుల కోసం 6,500 పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను 30 నుంచి 45 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. లీజుల్లో 15 శాతాన్ని వడ్డెర సంఘాలకు రిజర్వు చేసి, వారి ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు తోడ్పాటునందించాలన్నారు. ఈ సమీక్షలో గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, ఏపి ఎండిసి ఎండి ప్రవీణ్ కుమార్, డిఎంజి చంద్రశేఖర్, జెడి శ్రీనివాస్ తదితరులు పాల్గన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల రాష్ట్రంలో 20లక్షల ఎకరాల్లో పంటనష్టం : వైఎస్.షర్మిల

## - ప్రభుత్వం తక్కువ నష్టం చూపిస్తోంది - ఎకరాకి రూ.25వేలు పరిహారం ఇవ్వాలి



పంటలు నష్టపోయిన రైతులతో మాట్లాడుతున్న షర్మిల

**గన్నవరం(కృష్ణా), నవంబర్ 1, ప్రభాతవార్త :**మెంతా తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 20 నుండి 22 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్.షర్మిల తెలిపారు. శనివారం ఉదయం కృష్ణాజిల్లా బంటుమిల్లిలో పర్యటించిన ఆమె ముంపుకు గురైన పొలాలను పరిశీలించి పంటలు నష్టపోయిన రైతులను ఓదార్చారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెంతా తుఫాన్ వల్ల పంటలకు అపారనష్టం వాటిల్లిదన్నారు. 13లక్షల ఎకరాల్లో వరిపంటకు నష ్టంవాటిల్లిందని, 3లక్షల ఎకరాల్లో పత్తిపంట, 1.50లక్షల ఎకరాల వేరుశనగ, 2.50లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం జరగ్గా మొత్తం రూ.20వేల కోట్లకు పైగా రైతులు నష్టపోయినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు రైతులు ప్రతి ఎకరాలకు రూ.35వేల వరకు పెట్టుబడులు పెట్టగా ఒక్కరూపాయికూడా తిరిగి వచ్చే పరిస్థితిలేదని ఆవేదన వ్యక్తం చేసారు. అప్పులు తెచ్చి పంటలు సాగుచేస్తున్న రైతులకు మెంతా తుఫాన్ కోలుకోలేని నష్టాన్ని మిగిల్చిందన్నారు. ఇంత పెద్దఎత్తున పంటలకు నష్టం వాటిల్లితే ప్రభుత్వం కేవలం రూ.800 కోట్లుమాత్రమే పంటనష్టం వాటిల్లినట్లు ప్రకటించటాన్ని ఆమె తప్పుపట్టారు. రాష్ట్రప్రభుత్వం పంటనష్టాన్ని తక్కువగా చూపిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే ప్రధాని ఈసమస్యపై స్పందించకపోవటం శోచనీయమన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో మూడేళ్ళపాటు పంటల భీమా ఇవ్వలేదని, అప్పట్లో రూ.3వేలకోట్లు వైసిపి ప్రభుత్వం పంటల భీమా పెండింగ్ పెట్టినట్లు సాక్షాత్తు పార్లమెంటులోనే మంత్రి ప్రకటించిన సంగతి ఈసందర్భంగా షర్మిల గుర్తుచేసారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సైతం వైసిపి బాటలో పయనిస్తూ ఉచిత భీమాను అమలు చేయకపోవటం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80లక్షల మంది రైతులు ఉండగా, 20లక్షల మంది రైతులకు మాత్రమే ఫసల్‌భీమా పరిధిలోకి రాగా ఇందులో 14లక్షల మంది రైతులు బ్యాంకుల ద్వారా రుణం తీసుకున్నవారేనని, మిగిలిన 6లక్షల మంది రైతులు భీమాచేయించుకోగా మరో 60లక్షల మంది రైతులు భీమాకు నోచుకోలేదని పేర్కొన్నారు.

# కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట పట్ల సిపిఐ రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 10 మంది మృతి చెందడం పట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. తొక్కిసలాట ఘటనలో మరణించినవారిలో మహిళలు, చిన్నపిల్లలు ఉండడం విచారకరమన్నారు. వారి కుటుంబాలకు సిపిఐ(యం) సానుభూతిని తెలియజేస్తున్నదన్నారు. ఈ ఘటనలో అనేకమంది తీవ్రంగా గాయపడ్డారని, చనిపోయినవారి కుటుంబాలకు, గాయపడిన యాత్రికులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నదన్నారు. శనివారం ఏకాదశి కావడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారని తెలిసినా ముందస్తు ఏర్పాట్లు చేయడంలో నిర్వాహకుల వైఫల్యం కనపడుతున్నదని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగ నిరక్ష ్యం కూడా కనిపిస్తోందన్నారు.



గిరిజన స్వాభిమాన ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

# గిరిజన యోధుల త్యాగాలు చిరస్మరణీయం

## - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాణాలను పణంగా పెట్టి భావితరాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించాలనే మహోన్నత లక్ష్యంతో ఎందరో గిరిజన యోధులు గొప్ప పోరాటం చేశారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.వారి త్యాగాలు చిరస్మరణీయమని.. మహనీయుల ఆశయాల స్ఫూర్తిగా ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలన్నారు.ఈ నెల 15న జన జాతీయ గౌరవ దినోత్సవం (బిర్సా ముండా జయంతి) సందర్భంగా ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు గిరిజన స్వాభిమాన ఉత్స వాలు జరగనున్నాయి. ఈ ఉత్స వాల ప్రారంభ కార్యక్రమం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. గిరిజన సంక్షేమం కోసం విశేష కృషిచేస్తున్న వారితో కలిసి బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాం గంటం దొర తదితర యోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమం కోసం ఆరోగ్యం, ఆవాసం, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, తాగునీరు, విద్య, మౌలిక వసతుల కల్పన తదితరాల్లో వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదుగుతూ తోటివారు ఎదిగేందుకు చేయూతనివ్వాలన్నారు. బాగా చదువుకొని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకొని, సుస్థిర ఉపాధిని, జీవన ప్రమాణాలను సొంతం చేసుకోవాలన్నారు. ఒకవైపు మూలాలను మరిచిపోకుండా మరోవైపు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎ.కొండూరు, గిరిజన తండాల్లోని గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థాయిలో కమిటీలు పనిచేస్తున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు జీవనోపాధి రుణాలను సరైన విధంగా ఉపయోగించుకుంటూ తమతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గిరిజన స్వాభిమాన ఉత్స వాల ప్రాధాన్యతను జిల్లా గిరిజన సంక్షేమం, సాధికారత అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి వివరించారు. గిరిజనుల విద్యకు, నైపుణ్యాభివృద్ధికి బాల భవన్ చేస్తున్న కృషిని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోసెఫ్ తంబి వివరించారు. అదేవిధంగా బ్రిటిష్ వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న యోధునిగా గుర్తింపు సాధించిన భగవాన్ బిర్సా ముండా పోరాట పటిమను, ఆయన ఆశయాలను డా. బి.జ్యోతిలాల్ నాయక్ వివరించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, గిరిజనులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పేదలు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు దోహదం చేస్తున్నాయని.. జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడ అర్బన్ పరిధిలోని ఖుద్దూస్ నగర్ కేదారేశ్వరపేట ప్రాంతంలో అధికారులతో కలిసి లబ్ధిదారులకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్లవద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు కూడా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో సామాజిక భద్రత పెన్షన్ల ద్వారా 2,29,393 మంది లబిద్దారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ క్యాటగిరీల పెన్షన్లకు సంబంధించి రూ. 99 కోట్ల 43 లక్షల మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ లక్ష్మీ ్శ తెలిపారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



### మూడవ ప్రపంచ తెలుగు మహా సభలకు త్రిపుర గవర్నర్ కు ఆహ్వానం

#### ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు 1. ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు 3వ ప్రపంచ తెలుగు మహాసభలు జనవరితో మూడు రోజులు జరుగుతాయి,ఈ సభలో భాగంగా 4 వ తారీఖున సాయంత్రం నిర్వహించే " తెలుగు వైభవ పురస్కారాల". సభకు ముఖ్య అతిథి గా విచ్చేయమని త్రిపుర గవర్నర్ శ్రీ ఎన్. ఇంద్ర సేనా రెడ్డిని పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ హైదరాబాద్ కలసి ఆహ్వానించారు. ఆహ్వానాన్ని ఆయన ఎంతో సానుకూల రీతిలో స్పందించారు.తప్పక ప్రపంచ మహా సభలలో పాల్గొంటామని, మాతృ భాషను నిలబెట్టు కోవడం తెలుగు వారి అందరి బాధ్యత అని. ఇంద్రసేనారెడ్డి అన్నారని శ్రీనివాస్ తెలిపారు.

# శివయ్య సేవలో కేంద్ర మంత్రి పూజలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలను కేంద్ర మంత్రి కుటుంబసభ్యులతో జరిపించుకున్నారు. శనివారం కేంద్రపరిశ్రమలు, కామర్స్ శాఖ సహాయ మంత్రి కృష్ణకుమార్,కేకే విష్ణోయ్ కుటుంబసభ్యులతో రాగా దక్షిణ గోపురం వద్ద వారికి ఆలయ మర్యాదలతో వేదపండితులతో ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవిలు స్వాగతం పలికారు. మంత్రి ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వవెంటనే ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. రాహుకేతుదోషనివారణ పూజలను వేదపండితులు నిర్వహించారు. పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల అంతరాయల దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఆలయ ఇన్సె పెక్టర్ వెంకటస్వామి, ఎపిఆర్ఓలు రవి,శేఖర్ శశిధర్‌లు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో ఇస్రో చైర్మన్ పూజలు



ఇస్రో చైర్మెన్‌కు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందిస్తున్న ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త** శ్రీహరి కోట నుంచి ఈనెల 2న ఉపగ్రహ ప్రయోగం జరగనుంది.ఈ నేపథ్యంలో అక్కడి అధికారుల మనోభావాలకు అనుగుణంగా శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో చైర్మెన్ నారాయణన్ వారి సిబ్బందితో కలసి ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు.ప్రతి సారి ప్రయోగాలకు ముందు ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో పూజలు జరిపి తమప్రయోగాలను విజయవంతం చేయాలని పూజించే ఆనవాయితి ఉంది,ఈ నేపథ్యంలో శనివారం చైర్మెన్ నారాయణన్ రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఎఇఓ మోహన్,ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డిలు వేదపండితులతో స్వాగతం చెప్పారు. ఆలయంలో స్వామి సన్నిధిలో ఏకాగ్రతతో పూజలు జరుపుకున్న వారికి దక్షిణా మూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. వారికి ఆలయ చైర్మెన్ కొట్టెసాయిప్రసాద్ సభ్యులు వాకచర్ల గురప్పశెట్టి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఏర్పాట్లను పర్యవేక్షకులు నాగభూషనం ఎపిఆర్ఓలు రవి,శ్రీనివాసులు పర్యవేక్షించారు.

### రవాణా వాహనాల హరిత పన్ను తగ్గింపు

**విజయవాడ.,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రవాణా వాహనాల హరిత పన్ను(గ్రీన్ టాక్స్) తగ్గింపునకు సంబంధించి ప్రభుత్వం శుక్రవారం గెజిట్ ప్రచురించింది. వైకాపా ప్రభుత్వం ఈ పన్నును 4 స్లాబ్‌లుగా మార్పు చేసి,వాహన దారులపై భారం వేసింది. 7-10 ఏళ్ళ వాహనాలకు సగం త్రైమాసిక పన్ను (హాఫ్ క్వార్టర్లీ ట్యాక్స్) విలువ,10-12 ఏళ్ళ వాహనాలకు త్రైమాసిక పన్ను విలువ,12 ఏళ్ళు దాటిన వాటికి రెండు త్రైమాసిక పన్నుల విలువ మేర చెల్లించేలా 2022 నుంచి అమలు చేసింది. తర్వాత త్రైమాసిక పన్నులూ పెంచడంతో వాహనదారులపై మరింత భారం పడింది. కొన్ని వాహనాలకు ఏడాదికి గరిష్టంగా రూ.20 వేలు వరకు చెల్లించాల్సి వచ్చింది. దీనిపై లారీల యజమానులు విజ్ఞప్తులు చేయడంతో.. .అధికారంలోకి వచ్చాక పన్ను తగ్గిస్తానని కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఆ మేరకు హరిత పన్నును 2 స్లాబులుగా మార్పు చేశారు. 7-12 ఏళ్ళ వాహనాలకు ఏడాదికి రూ.1,500,12 ఏళ్ళు దాటి వాహనాలకు రూ.3 వేలు మాత్రమే హరిత పన్నుగా ఖరారు చేశారు. దీనిని ఈ ఏడాది ఆగస్టు నుంచి అమల్లోకి తీసుకొచ్చారు. ఈ పన్ను తగ్గింపుకు సంబంధించి ఏపీ మోటారు వాహన పన్ను విధానంలో సవరణ బిల్లుకి గత నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదం లభించింది. దీనికి సంబంధించి గెజిట్ ప్రచురించారు.

### తుఫాను ప్రాంతాల్లో ఉత్తమంగా పనిచేసిన మంత్రి కందుల దుర్గేష్‌కు సిఎం చంద్రబాబు సన్మానం



**విజయవాడ.నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ..సైక్లోన్ నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గంలో అత్యుత్తమంగా పనిచేసినందుకు మంత్రి కందుల దుర్గేష్‌కు సీఎం చంద్రబాబు నాయుడు సన్మానం, చేసారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రి దుర్గేష్ ను సైక్లోన్ మొంథా ఫైటర్ గా గౌరవిస్తూ మెమొంటోతో పాటు సన్మాన పత్రం సీఎం చంద్రబాబు అందజేసారు సమర్థ పాలన వల్లే ఇది సాధ్యమైందని, మొంథా తుఫాన్ ఎదుర్కోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు తుఫాను సమయంలో ప్రదర్శించిన అంకితభావం, నాయకత్వం, ప్రజలను సంసిద్ధులను చేయడం, సహాయక చర్యలలో అవిశ్రాంత కృషికి గుర్తింపుగా సహచర మంత్రులతో పాటు మంత్రి కందుల దుర్గేష్ ను సీఎం చంద్రబాబు నాయుడు. అభినందించారు.సమర్థ పాలనలో సమిష్టి కృషి వల్లే మొంథా తుఫాన్ ను దీటుగా ఎదుర్కొని విజయం సాధించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్. అన్నారు.మొంథా తుఫాన్ ఎదుర్కోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలను :మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు

### ఎన్‌టిఆర్ జిల్లాలో పత్తి, మిర్చి రైతులను ఆదుకోవాలి : రైతుకూలీసంఘం

**విజయావాడ, నవంబర్ 1, ప్రభాతవార్త :** మొంతా తుఫాన్ కారణంగా ఎన్‌టిఆర్‌జిల్లాలో పత్తి, మిర్చి పంటలకు అపారనష్టం వాటిలి ్లందని, పంటల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని జిల్లారైతుకూలీసంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తుఫాన్ కారణంగా పంటల నష్టం వివరాలు నమోదు చేసి రైతులకు, కౌలురైతులకు పరిహారం అందించాలని రైతుకూలీసంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు యం.రాంబాబు శనివారం ఒప్రకటనలో కోరారు. నందిగామ నియోజకవర్గంలో శిధిలావస్థకు చేరిన వంతెనలను నిర్మించాలని, రహదారుల మరమత్తులు చేపట్టాలని కోరారు. సిసిఐ ద్వారా పత్తికి కి ్వంటాలుకు కనీసం రూ.12వేల చొప్పున చెల్లించాలని, తుఫాన్ బాధిత రైతుల రుణాలు రద్దుచేయాలని, విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై సుంకాలను పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో యాదల నాగేశ్వరావు, ఏ.నాగమల్లీశ్వరి, ఆర్.కోట్యానాయక్, పానుగంటి గుర్నాధం, అరిగెల తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీమాంధ్ర మీదుగా అరకు, యలహంక మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 01, ప్రభాత వార్త:** ఔత్సాహిక పర్యాటకులు, ప్రకృతి ప్రేమికుల సౌకర్యార్థం రైల్వేశాఖ అరకుయలహంక అరకు మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈనెల 13,23 తేదీలలో అరకు నుండి యలహంక వెళ్ళే నంబర్ 08551 ఎక్స్ ప్రెస్ అరకు నుండి మధ్యాహ్నం 12:00 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10:15 గంటలకు యలహంక చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యలహంక నుంచి అరకు వెళ్ళే నంబర్ 08552 ఎక్స్ ప్రెస్ యలహంక నుంచి ఈనెల 14,24 తేదీలలో మధ్యాహ్నం 01:30 గంటలకు యలహంక నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 02:30 గంటలకు అరకు చేరుకుంటుంది.

అలాగే అరకు నుండి యలహంక వెళ్ళే నంబర్ 08555 మరో సర్వీసు ఈనెల 17,24 తేదీలలో అరకు నుండి మధ్యాహ్నం 12:00 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10:15 గంటలకు యలహంక చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో యలహంక నుంచి అరకు వెళ్ళే నంబర్ 08556 ఎక్స్ ప్రెస్ ఈనెల 18,25 తేదీలలో యలహంక నుండి మధ్యాహ్నం 02:00 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 02:30 గంటలకు అరకు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్ళు బుర్రగుహలు, శృంగావరపు కోట,కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి,తుని,సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నంద్యాల,గుత్తి, ధర్మవరం,సత్యసాయి ప్రశాంతి నిలయం స్టేషన్ లలో నిలుస్తాయి.

2-11P g7exHMNWJQE 11_2-11P g7exHMNWJQE.qxd 02/Nov/25 12:13 AM Page 1



# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యం

## గత ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో మండిపడ్డ మంత్రి నారాయణ



**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నెల్లూరు మూడు, నాలుగో డివిజన్లో పర్యటించిన మంత్రి తుఫాను బాధితులకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ 69 మందికి రూ.62.88 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మేనిఫెస్టోలో చెప్పినవన్నీ పూర్తి చేస్తాం సీఎం చంద్రబాబు నాయుడు ముందస్తు వ్యూహంతో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధూ.10 లక్షల కోట్లు అప్పు చేసి వెళ్లిందంటూ మంత్రి ఆగ్రహం నెల్లూరు నగరంలోని కాలువలపై ఆక్రమణదారులు సహకరించాలి ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేసిన మంత్రి నారాయణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు 4 వ డివిజన్ కిసాన్ నగర్ ,3వ డివిజన్ సింహపురి కాలనీలో మంత్రి నారాయణ టిడిపి శ్రేణులు కలిసి పర్యటించారు. డివిజన్ కి ఇచ్చేసిన మంత్రికి స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో మంత్రి నారాయణ డివిజన్లోని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్ దారుల బాగోగులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. తమ ఇళ్ల వద్దకు వచ్చి తమతో మాట్లాడుతున్న మంత్రికి లబ్ధిదారులు సంతోషంగా సమాధానం ఇచ్చారు. అనంతరం పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన 118 మంది తుఫాన్ బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంత్రికి బాధితులు చేతులెత్తి నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. తదనంతరం ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 69 మందికి 62 లక్షల 886 రూపాయలను మంత్రి పంపిణీ చేశారు. తమను కష్ట కాలంలో ఆదుకున్న కూటమి ప్రభుత్వానికి, మంత్రి నారాయణకు వారు ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ పరిపాలన సాగుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రతీ నెలా ఒకటో తేదీన పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ జరిగుతోందన్నారు. పెన్షన్ దారులు కళ్ళలో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందని తెలిపారు. రూ.34 వేల కోట్లు ఏడాదికి పెన్షన్ లకు ఖర్చు అవుతోందని మంత్రి తెలియజేశారు. భారతదేశంలో ఎక్కడా కూడా అంత మొత్తం చెల్లించట్లేదని స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందని, ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని, పది లక్షల కోట్ల అప్పుల భారం మోపి వెళ్లిందని గత ప్రభుత్వ పాలన పై మంత్రి తీవ్రస్థాయిలో విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా, సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామన్నారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

# సంక్షేమం, అభివృద్ధి కేవలం చంద్రబాబుకే సాధ్యం



## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**కోవూరు (నెల్లూరు), నవంబర్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం చేసుకున్న అదృష్టమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని బండారుమాన్యం ప్రాంతంలో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ హామీలు నిరాటంకంగా కొనసాగిస్తున్నారన్నారు. 1వ తేది సెలవు దినంగా వస్తే ఒక రోజు ముందుగానే అవ్వాతాతలకు పింఛన్ అందిస్తూ సంక్షేమ పాలనకు ఈ ప్రభుత్వం సరికొత్త భాష్యం చెప్పిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 18 నెలల కాల వ్యవధిలో కోవూరు నియోజకవర్గ పరిధిలో 473 మంది అనారోగ్య బాధితులకు 5 కోట్ల 53 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించి వారిని ఆదుకోవడం జరిగిందన్నారు. ఇటీవల వచ్చిన మొంథా తుపాను సందర్భంగా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి నష్ట నివారణ లేకుండా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి పరిపాలనా దక్షత కొనియాడదగినదన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో టీడీపీ నాయకులు ఐక్యంగా ఉండి తుపాను సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. ప్రతి నెలలో ఇక వారం రోజులు స్థానిక నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పెన్నా పొర్లుకట్టల మరమ్మతులకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అంతకుముందు ఈ ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యేకు ఆ ప్రాంత ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు.

# పోలీసు శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి -ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపరుచూరి రాజేంద్ర బాబు



**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య తి.స్త్రీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు డిమాండ్ చేశారు.ఆయన హనుమాన్‌పేట దాసరి నాగభూషణం భవనంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సై నుంచి కానిస్టేబుల్ వరకు 13 కేటగిరీల్లో 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నాయని హోం శాఖ నివేదిక ఇచ్చినా పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని అన్నారు. పోలీసు శాఖలో భారీగా ఖాళీలు ఉన్నాయని అధికారులు, సిబ్బం శాఖను వేధిస్తోందనీ డీజీపీ స్థాయి అధికారులు ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన కొరవడిందని తెలిపారు.ఎస్సై(సివిల్)182రిజర్వ్ ఎస్సై(ఏఆర్)116రిజర్వ్ ఎస్సై (ఎస్ఏఆర్ సీపీఎల్)18రిజర్వ్ ఎస్సై (ఏపీఎస్పీ)53ఎస్సై (కమ్యూనికేషన్)61ఎస్సై (పీటీవో)14పోలీస్ కానిస్టేబుల్ (సివిల్)3.622పోలీస్ కానిస్టేబుల్ (ఏఆర్)2,000పోలీస్ కానిస్టేబుల్ (ఏపీఎస్పీ)పోలీస్ కానిస్టేబుల్4,587(ఎస్ఏఆర్ సీపీఎల్) లతో సుమారుగా 11.639 పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని హోం శాఖ ప్రభుత్వానికి ఇటీ వల నివేదిక సమర్పించిందనీ ఎస్సై నుంచి కానిస్టే బుల్ వరకు 13 కేటగిరీల్లో ఖాళీగా ఉన్న పోస్టు లను భర్తీ చేయాల్సి ఉందని అన్నారు. కాగా దీనిపై ప్రభుత్వం ఇంకా స్పందించ లేదు. గత ప్రభుత్వం 411 ఎస్సై పోస్టులకు 2022లో నోటిఫికేషన్ జారీ చేసి రాత పరీక్షలు నిర్వహించి భర్తీ చేసిందనీ. 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ జారీ చేసి రాత పరీక్ష నిర్వ హించినా పలు న్యాయపరమైన వివాదాలతో పోస్టుల భర్తీకి ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్, రాత పరీక్ష ఆధారంగానే కానిస్టేబుల్ పోస్టులకు ప్రభుత్వం నియామక ఉత్తర్వులుఇచ్చినది అని అన్నారు. ఎన్నికల సమయంలో యువగళం పాదయాత్ర లో మంత్రి నారా లోకేష్ కాలి పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేస్తానని హామీ ఇచ్చి ఏడాదిన్నర అవుతున్నా పోలీసు శాఖలో ఖాళీల భర్తీపై ఇంకా దృష్టి సారించకపోవడంతో లక్షలాదిమంది అభ్యర్థులు కోచింగ్ సెంటర్లలో మగ్గిపోతున్నారని నోటిఫికేషన్ల కోసం పుస్తెలను తాకట్టు పెట్టి శిక్షణ పొందుతూన్నారని అన్నారు. అభ్యర్థుల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషను విడుదల చేయాలని కోరారు.

# నవంబరు 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు - పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నవంబరు 3వ తేదీన ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. ధాన్యం విక్రయించాలనుకునే రైతులు సులభంగా తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఈసారి వాట్సాప్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ ఫోన్ నుంచి 7337359375 అనే వాట్సాప్ నంబర్‌కు"బీ" అని సందేశం పంపడం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని సూచించారు.

ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 3,013 రైతు సేవా కేంద్రాలు, 2,061 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో సుమారు 10,700 మంది సిబ్బంది పాల్గొంటారన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్షధారణలు ప్రారంభం



సుప్రీంకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 1, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ భవానీ దీక్ష ధారణలు శనివారం ప్రారంభమయ్యాయి. ముందుగా శ్రీ అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకీలో తీసుకొచ్చి వేంచేపు చేసిన అనంతరం దీక్షాధారణ కార్యక్రమం ప్రారంభించారు. జై భవానీ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో చైర్మన్ , ఎఇఓ బి వెంకటరెడ్డి పాల్గొని పల్లకీ మోశారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:**

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన కె రామారావు దంపతులు రు.1,00,116ల విరాళాన్ని శనివారం అందించారు. అలాగే విజయవాడకు చెందిన బండి మౌనిక కుటుంబసభ్యులు రు.1,03, 000ల విరాళాన్ని అందించారు. దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:**

దుర్గమ్మవారి ఆలయంలో శనివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

సాయంసంధ్యా కాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

**- దుర్గమ్మ సేవలో వివిపిలు:**

దుర్గమ్మవారిని శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరి, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే లు దర్శించుకున్నారు.

ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు.

వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# అనకాపల్లి ముత్యాలమ్మపాలెం బీచ్‌లో హాస్టల్ విద్యార్థి గల్లంతు : మంత్రి ఎస్.సవిత దిగ్భ్రాంతి

**ఏలూరుచ్రాట్రాయి, నవంబరు 01:** చాట్రాయి మండలం నరసింహారావు పాలెం క్రొత్త అర్జునవాడ, రామాలయం వద్ద రూ 20 లక్షలతో రెండు సిసిరోడ్డులు ప్రారంభోత్సవాలు, నరసింహారావు పాలెం రైతుసేవాకేంద్రంలో 19 మంది నిరుపేదలకు రూ 7 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు అందజేసి, పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పిట్టలవారి పాలెం గ్రామంలో చెరువును పరిశీలించి, చెరువు సమస్యలు పరిష్కరించి రైతులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. 003పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన నిర్వాసితులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా వేలేరుపాడులో శనివారం పండుగ వాతావరణం లో జరిగిన నిర్వాసితుల సభలో రూ. 1000 కోట్లు పంపిణీ చేశారు. మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన హోం మంత్రి వంగలపూడి అనిత పనితీరును ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కదిరి నియోజకవర్గం, పెద్దన్నగారిపల్లెలో ప్రజా వేదిక బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు శ్రీసత్యసాయి జిల్లా, కదిరి నియోజకవర్గంలో పర్యటించారు. పెద్దన్నవారిపల్లె గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకముందు గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు. గ్రామంలో మేడం రెడ్యమ్మకు వితంతు పింఛను, మరో కుటుంబంలోని మేడా మల్లయ్యకు వృద్ధాప్య పింఛను అందించారు. గ్రామస్తుల నుంచి వినతులు అందుకున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.



# తుఫానుకు నష్టపోయిన ఉద్యానవన పంటలను కాపాడుకోండి

## - సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రామయ్య

**వెంకటగిరి, నవంబర్ 1 ప్రభాతవార్త:** తుఫాను కారణంగా నష్టపోయిన ఉద్యానవన పంటలను రైతులు తక్షణమే కాపాడుకోవాలని పెట్రోల్ నిమ్మ చీని పరిశోధన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎం రామయ్య తెలిపారు. తుఫాను కారణంగా నెల్లూరు తిరుపతి జిల్లాల్లో అరటి బొప్పాయి వంటి తోటలు ధ్వంసం అయినట్లు తెలిపారు. పడిపోయిన బొప్పాయి చెట్లను లేపి నాటుకోవాలని తెలిపారు. ఇనుమడు గ్రామంలో అరటి తోటలో నష్టమైనట్లు తెలిపారు. తోటల్లో ఉన్న నీటిని వెంటనే తొలగించి చెట్లను ఎత్తినాటాలని తెలిపారు. అరటి, తమల పాకులు, బొప్పాయి తదితరు పంటలు తుఫాను దాటికి ధ్వంసం అయినట్లు తెలిపారు. వీటిని రక్షించుకోవాలని చెప్పారు. చీడ, పిడల నివారణకు శాస్త్రవేత్తలు సూచించిన మందులను పిచికారి చేయాలని. రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

# రూ.35కోట్లతో క్రీడామైదానాలు: శాప్ చైర్మన్ రవినాయుడు

**శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం క్రీడలకు,క్రీడాకారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ నేపథ్యంలో శాప్‌కు రూ.100కోట్లు బడ్జెట్ కేటాయించిందని ఇందులో రూ.35కోట్లుతో క్రీడా మైదానాలు,ఇన్‌డోర్ స్టేడియాలను చేపట్టినట్లు శాప్ చైర్మెన్ అనిమిని రవి నాయుడు వివరించారు.శనివారం శ్రీకాళహస్తిలో ఆంధ్ర ప్రదేశ్ 69వ స్కూల్ గేమ్స్ ఇంటర్ డిస్ట్రిక్ లాన్ టెన్నిస్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా స్కూల్ గేమ్స్ పోటీలను నిర్వహించటం అభినందనీయం అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ క్రీడాకారులను ప్రోత్సహించుటకు ఎంతో చొరవ చూపుతుందన్నారు.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కేటాయించిన రూ.100కోట్లులో రూ.35కోట్లు క్రీడా మైదానాల అభివృద్ధికి కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన రూ.65 కోట్లు సిబ్బంది జీతాలు నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని చైర్మెన్ వివరించారు. తిరుపతి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శాప్ శాఖపై దృష్టి ఎపెట్టిందన్నారు. యువ నాయకుడైన ఉన్నత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో యువకులకు ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి రూరల్‌లో ఎక్కడ పాఠశాల లేదా జూనియర్ కళాశాలకు పెద్ద గ్రౌండ్లు,క్రీడాకారులున్నారో అక్కడ మిని స్టేడియం నిర్మాణానికి పరిశీలిస్తున్నట్లు వివరించారు. అలాగే రేణిగుంటలో స్టేడియం నిర్మాణానికి మంజూరు చేసామని తెలిపారు. తాము అధికారం చేపట్టిన తరువాత శ్రీకాళహస్తిలోని విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవరణలోని స్టేడియంను అభివృద్ధి పరచుటకు ప్రత్యేన నిధులు కేటాయించామని తెలిపారు.శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి క్రీడాకారులకుసదుపాయాలు కల్పించుటకు ఆసక్తి చూపుతున్నారన్నారు.మల్టిపరపస్ స్టేడియం సదుపాయాలను కోరారన్నారు. శ్రీకాళహస్తిలో క్రికెట్,ఫుట్‌బాల్, వాలిబాల్, స్విమింగ్,ఆర్చరీలకు సంబందించి కోరారన్నారు. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామని రవినాయుడు వివరించారు. గూడూరులో క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించామని సత్యవేడులో పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. తిరుపతిలో ఖేల్ ఇండియా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికే చంద్రగిరిలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. కిట్లు పంపిణికి సిద్దం: రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు,కళాశాలల్లో ప్రముఖ క్రీడాకారుల అధారంగా కిట్టును సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో క్రీడలను,క్రీడాకారులను నిర్లక్ష్యం చేసారన్నారు. క్రీడల అభివృద్ధితో విద్యార్థుల్లో జోష్ నింపటానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయుటకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, డెప్యూటి ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, యువ మంత్రి నారాలోకేష్ బాబులు కొత్త క్రీడా విధానాలకు శ్రీకారం చుడుతున్నారని రవి నాయుడు వివరించారు.ఈ విలేకరుల సమావేశంలో రవి నాయుడుతో పాటు శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌ నాయుడు, మాజీ శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్ ర ఇగినేని చెంచయ్యనాయుడు స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్‌లు పాల్గొన్నారు.

# సిఎం చేతుల మీదుగా కమిషనర్ కు ఉత్తమ సేవ అవార్డు




**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొంథా తుఫాను సమయంలో అందించిన ఉత్తమ సేవలను గుర్తించి నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ను ప్రత్యేకంగా అభినందించారు. అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో "సైక్లోన్ మొంథా ఫైటర్" గా కమిషనర్ ను ముఖ్యమంత్రి గౌరవిస్తూ సర్టిఫికెట్, జ్ఞాపికను అందజేశారు.

# అంబేద్కర్ స్మృతివనం విజయవాడకు మణిహారం

## -రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం (సామాజిక న్యాయ మహా శిల్పం) విజయవాడ నగర పర్యాటకానికి మణిహారమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందన్నారు.ఈ క్రమంలో పర్యాటకులకు మరింత మధురానుభూతులు మిగిల్చేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ శుక్రవారం కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.లావణ్య వేణి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ళ మల్లికార్జునరావు తదితరులతో కలిసి విజయవాడ నగరపాలక సంస్థ, ఏపీఐఐసీ, సాంస్కృతిక, సాంఘిక సంక్షేమ సమన్వయ శాఖల అధికారుల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం స్మృతివనాన్ని సందర్శిస్తున్న పర్యాటకులు, వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వనరుల సమర్థ వినియోగం తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అజయ్ జైన్ మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం నగర పర్యాటక ప్రాంతాల జాబితాలో ముందు వరుసలో ఉండాలని, నగరాన్ని సందర్శించే ప్రతిఒక్కరూ స్మృతి వనాన్ని సందర్శించేలా, మహనీయుని ఆశయాల స్ఫూర్తిని, విజ్ఞాన వీచికలను భావితరాలకు అందించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

# బిసి 34 రిజర్వేషన్ సాధనకు గుంటూరులో రాష్ట్రస్థాయి సమావేశం

**విజయవాడ, ప్రభాతవార్త ,నవంబర్ 1 :** రాష్ట్ర ప్రభుత్వం టిడిపి సంకీర్ణ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు 34 రిజర్వేషన్లు అమలు చేసేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని దీనికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు కు అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు శనివారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో వరప్రసాద్ యాదవ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఏపనగండ్ల శ్రీనివాస్ యాదవ్రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నూతనంగా నియమితుల చత్రపతి బోసు బాబు బీసీ మహిళా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పెరుమాల పద్మజ యాదవ్ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మనపర్తి లలితతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కుల జనమునకు నిర్ణయం తీసుకోవడం పట్ల అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం వర్షం వ్యక్తం చేస్తుందని దీనికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం బీసీల సమగ్ర అభ్యున్నతి సాధికారత కొరకు ప్రత్యేక బీసీ అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించాలని బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మరియు బిసి సామాజిక రక్షణ చట్టం అమలు చేసేందుకు అసెంబ్లీలో బీసీ బిల్లులను ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అదేవిధంగా బీసీ సబ్ ప్లాన్ నిధులు కింద బీసీ కుల వృత్తిదారులకు బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు జాతీయ బీసీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 375 కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పద్మజ యాదవ్, ఓబిసి మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లలిత, ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు వరప్రసాద్ యాదవ్ ఈ శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర నాయకులు మహిళా నేతలు ఓబీసీ సంక్షేమ సంఘం విజయవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్ని చిన్ని ఉడతా సైలజ యాదవ్ తదితరులు పాల్గొన్నారు , నియామకాలు అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా చాటపర్తి పోసి బాబు నియమిస్తూ నియామక ఉత్తర్వులు వరప్రసాద్ యాదవ్ అందజేశారు .అలాగే రాష్ట్ర ఓబిసి మహిళా సంఘం డి .ప్రధాన కార్యదర్శిగా రమాదేవి కృష్ణా జిల్లా ఓబీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా పి దుర్గాప్రసాద్ , రాష్ట్ర ఓబిసి సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా టివి బ్రహ్మేశ్వర రావు , నెల్లూరు జిల్లా ఓబీసీ మహిళా సంఘం అధ్యక్షురాలిగా సిహెచ్ అరుణ్ కుమారి నెల్లూరు జిల్లా ఓబిసి యువజన సంఘం అధ్యక్షుడిగా నాగిశెట్టి అక్షిత్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి భాస్కరరావు లను నియమిస్తూ వరప్రసాద్ యాదవ్ నియామక ఉత్తర్వులు అందజేశారు.

# రాష్ట్రస్థాయి ఈతల పోటీలకు జగ్గయ్యపేట విద్యార్థిని కీర్తిక ఎంపిక



**జగ్గయ్యపేట, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణానికి చెందిన ఆదిత్య బిర్లా పబ్లిక్ స్కూలు (బూదవాడ) విద్యార్థిని సామినేని కీర్తిక రాష్ట్రస్థాయి ఈతల పోటీలకు ఎంపికైనట్లు కోచ్ పొట్టాబత్తిన సందీప్ శనివారం మీడియాకు తెలిపారు. విజయవాడలో కృష్ణా-ఎన్టిఆర్ జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఈతల పోటీల్లో 17 సంవత్సరాల వయసులోపు కేటగిరిలో కీర్తిక ఎంపికైనట్లు చెప్పారు. బటర్‌ఫ్లై -50మీటర్లలో ప్రథమస్థానం, బటర్‌ఫ్లై -100మీటర్లలో ద్వితీయస్థానం, బ్యాక్‌స్ట్రోక్-50మీటర్లలో ద్వితీయస్థానం సాధించి స్టేట్ పోటీలకు మూడు విభాగాల నుండి అర్హత సాధించినట్లు వివరించారు. ఈసందర్భంగా కోచ్ సందీప్, విద్యార్థిని కీర్తికాలను డ్రీమర్ స్విమ్మర్స్, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు, ఆదిత్య బిర్లా పబ్లిక్ స్కూలు యాజమాన్యం అభినందించారు

# పెరమన బాధితులను పరామర్శించిన మంత్రి నారాయణ

## అండగా ఉంటామని హామీ

**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం :** సంఘం మండలం పెరమన జాతీయ రహదారిపై గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరులోని గుర్రాల మడుగు సంఘానికి చెందిన శేషం షరమ్మ, శేషం బాల వెంగయ్యలు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ నేతలు వెళ్లి వారిని పరామర్శించారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడి. మృతుల కుటుంబాలకు మంత్రి నారాయణ 5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ నేపధ్యంలో ఇవాళ మృతుల కుటుంబాలను మంత్రి నారాయణ పరామర్శించారు. వారి కన్నీరు తుడిచారూ. అధైర్య పడొద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.. ప్రభుత్వం నుంచి ఇంకా ఏమైనా లబ్ధి చేకూరేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కారును ఇసుక టిప్పర్ ఢీ కొట్టిన ఘటనలో గుర్రాల మడుగుకి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు..

# ఎర్రంపాలెంలో యువకుడి దారుణహత్య

**గండేపల్లి నవంబర్ 1 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం ఎర్రంపాలెంలో బొంగ బాబ్జి (17) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు.పోలీసులకథనం ప్రకారం ఇద్దరు యువకులు ఒక ఇంటి వద్ద పబ్జి గేమ్ ఆడుచుండగా కాకాడ చిన్ని అనే వ్యక్తి వీరిని ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలంటూ ఘర్షణ పడ్డాడు.అయినా సరే వాళ్ళు వెళ్ళకపోవడంతో కోపోద్రేకుడైన చిన్ని ఘర్షణ అనంతరం ఆగ్రహంతో ఇంటికి వెళ్లి చిన్న పదునైన కత్తితో బయటికి వచ్చి బాబ్జి మెడపై తీవ్రంగా పొడవడంతో అక్కడికి అక్కడే కుప్పకూలిపోయాడు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బాబ్జి వద్దకు వచ్చి చూసేసరికి తీవ్రంగా రక్తస్రావం అయి రక్తపుమడుగులో పడి ఉండటం చూసి ఆసుపత్రి తీసుకుని వెళ్లారు.అయితే అప్పటికే ఆ యువకుడు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు, ప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు,గండేపల్లి ఎస్సై శివ నాగబాబు లు సంఘటన వివరాలను సేకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు.

02-11pg10 12 VJA_02-11pg10.qxd 01/Nov/25 10:27 PM Page 1



# నేడే బిగ్ ఫైట్

## దక్షిణాఫ్రికా, భారత్ మధ్య హోరాహోరీ



మహిళల వరల్డ్ కప్..



**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్-2025 ఫైనల్లో టీమిండియాకు దక్షిణాఫ్రికాకు మధ్య తుది పోరు జరగనుంది. ఈ నెల 2వ తేదీన జరిగే ఈ ఫైనల్ పోరులో ట్రోఫీ దక్కించుకుని టీమిండియా చరిత్ర సృష్టిస్తుందని యావత్ భారత్ ఉత్కంఠతతో ఎదురు చూస్తోంది. ఇదే సమయంలో లారా వాల్వార్ట్, కాప్ వంటి సఫారీ స్టార్‌లను నిలువరించడమే భారత్ ముందున్న అతి పెద్ద సవాల్.

అయితే భారత్‌తో తలపడనున్న సఫారీ సేన కూడా ఇప్పటి వరకు ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌ను ఒక్కసారి కూడా అందుకోలేదు. సౌతాఫ్రికా జట్టు ప్రధాన బలం కెప్టెన్ లారా వాల్వార్ట్. ఈ వన్డే ప్రపంచ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో అగ్రస్థానం ఆమెదే. సెమీస్‌లో ఇంగ్లండ్‌పై ఏకంగా 169 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడింది. మొత్తంగా 8 మ్యాచ్‌లు ఆడిన లారా 470 పరుగులు చేసింది. ఆమెను కట్టడి చేయగలిగితే మిగతా వారిని అడ్డుకోవడం సులువు అవుతుంది. అలాగే ఆ జట్టు ప్రధాన పేసర్ కాప్ చురకత్తుల్లాంటి బంతులను సంధిస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తుంది. అత్యంత బలమైన ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్ కకావికలం చేయడంలో కాప్‌దే కీలక పాత్ర. ఆమెతో పాటు ఖాఖా కూడా చాలా డేంజర్. వీరిద్దరితో టీమిండియా కాస్త చూసుకుని జాగ్రత్తగా ఆడాల్సిందే. నదినె డి క్లార్క్, ట్రైయన్ కూడా డేంజరేస్ బ్యాటర్లే. అందుకే రేణుకా ఠాకూర్, క్రాంతి గౌడ్ టాప్ ఆర్డర్ పని పడితే, స్పిన్నర్లు శ్రీ చరణి, దీప్తి శర్మ, రాధ యాదవ్ మిగతా బ్యాటర్లను ఔట్ చేసే పనిలో ఉండాలి. స్మృతి మంధాన, జెమీమా, హర్మన్, రిచా, దీప్తి శర్మ టీమిండియా బ్యాటింగ్ లైనప్, షెఫాలీ వర్మ దూకుడు అద్భుతం.

కాప్, ఖాఖా బౌలింగ్‌ను స్మృతితో కలిసి షెఫాలీ ఎలా ఎదుర్కొంటునేదే ప్రశ్న. ఆఖర్లో రిచా ఘోష్ మెరిస్తే తిరుగుండదు. సఫారీల బౌలింగ్ ఎటాక్‌ను భారత బ్యాటర్లు పంచుకుంటే ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయం సాధించొచ్చు.



### ఇంగ్లండ్‌పై 3-0తో వన్డే సిరీస్

## కివీస్ క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** వన్డేలో ఇంగ్లండ్‌కు ఘోర పరాభవం ఎదురైంది. న్యూజిలాండ్ చేతిలో చిత్తయింది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో 2 వికెట్లు తేడాతో న్యూజిలాండ్ విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో కివీస్ క్లీన్ స్వీప్ చేసింది. వెల్లింగ్టన్ వేదికగా శనివారం జరిగిన చివరి వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో కేవలం 222 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లిష్ జట్టు టాపార్డర్ విఫలమైనప్పటికీ ఆల్‌రౌండర్ జెమీ ఓవర్టన్ అద్భుత ప్రదర్శన కనపరిచాడు. అతడు 62 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68 పరుగులు చేశాడు. అతడితో పాటు, జోస్ బట్లర్ (38), బ్రైడన్ కార్స్ (36) ఫర్వాలేదనిపించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బ్లెయిర్ టిక్నర్ 4 వికెట్లు, జాకబ్ డఫీ 3, జకారీ ఫౌల్క్స 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ కూడా కాస్త తడబడింది. ఓపెనర్లు రచిన్ రవీంద్ర (46), డెవాన్ కాన్వే (34) తొలి వికెట్‌కు 78 పరుగులు జోడించారు. దీంతో బ్లాక్ క్యాప్స్ ఈజీగా గెలుస్తుందని అంతా భావించారు. కానీ న్యూజిలాండ్ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కివీస్ 118 పరుగుల వ్యవధిలో 8 వికెట్లు కోల్పోయింది. అయితే టెయిలెండర్లు జాకరీ ఫోల్క్స్ (14 నాటౌట్), బ్లెయిర్ టిక్నర్ (18 నాటౌట్) ఆచితూచి ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చారు. ఫలితంగా ఈ లక్ష్యాన్ని న్యూజిలాండ్ 44.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

### ఆసీస్‌తో మూడో టి20..

## సిరీస్ రేస్‌కై ఇద్దరిపై వేటు

### నేటి మ్యాచ్ టీమిండియాకు కీలకం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లోనూ వెనుకంజలో నిలిచిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. హోబర్ట్ వేదికగా ఈ నెల 2న జరిగే మూడో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుండటంతో ఇది కీలకమైంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 వర్షార్పణం కాగా, రెండో టీ20లో ఆసీస్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. చెత్త బ్యాటింగ్‌తో భారత్ 125 పరుగులే చేయగా, ఆసీస్ మరో 40 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. పరిస్థితులు అంచనా వేయకుండా దూకుడుగా ఆడటం టీమిండియాకు నష్టం చేసింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసు కెళ్లింది. ఈ క్రమంలోనే మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. దీంతో ఈ సారి కాంబినేషన్‌లో మార్పులు జరుగుతున్నాయి. ముఖ్యంగా టాప్ బౌలర్ అర్షదీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాను తొలి 2టీ20లు ఆడించారు. బ్యాటింగ్ డెప్త్ కోసం రాణాను బరిలోకి దించితే బ్యాట్‌తో రాణించినా బౌలింగ్‌లో తేలిపోయి కరెక్ట్ రిజల్ట్ రాలేదు. ఈసారి అతడిని తప్పించి ఆ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. అలాగే రెండో టీ20లో ధారళంగా పరుగులిచ్చిన కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అర్షదీప్ సింగ్‌ను ఆడించవచ్చు. పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉండటంతో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు అవసరం లేదనేది ఉంది. ఇక మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సత్తా చాటుతుండటంతో కుల్దీప్‌ను బెంచ్‌కు పరిమితం చేయనుంది. ఒకవేళ కుల్దీప్‌ను కంటిన్యూ చేస్తే రాణా స్థానంలో అర్షదీప్ బరిలోకి దిగుతాడు. ఇక బ్యాటింగ్‌లో విఫలమైనా పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బరిలోకి దిగనున్నారు. రెండో టీ20లో బ్యాటర్లంతా విఫలమైన వేళ అభిషేక్ ఒంటరి పోరాటం చేశాడు. శుభ్‌మన్ కూడా చెలరేగాల్సి ఉంది. ఈ ఇద్దరూ పవర్ ప్లే పూర్తయ్యే వరకు క్రీజులో ఉంటే భారత్‌కు తిరుగుండదు. మూడో స్థానంలో బరిలోకి దిగిన సంజూ శాంసన్, తొలి టీ20లో చెలరేగి, రెండో టీ20లో మాత్రం రాణించలేని సూర్యకుమార్ సత్తా చాటాల్సి ఉంది. తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్ చెలరేగాల్సి ఉంది. స్పెషలిస్ట్ పేసర్‌గా బుమ్రాకు అర్షదీప్ అండగా నిలవనున్నాడు.



### పారిస్ మాస్టర్స్..

## టైటిల్ పోరుకు సిన్నర్

**న్యూఢిల్లీ:** పారిస్ మాస్టర్స్-2025లో జానిక్ సిన్నర్ దూసుకుపోతున్నాడు. ఇటాలియన్ ఆటగాడు జానిక్ సిన్నర్ 6-3, 6-3 తేడాతో తన ఐదవ సీడ్ ప్రత్యర్థి బెన్ షెల్టన్‌పై విజయం సాధించాడు. తదుపరి అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో తలపడనున్నాడు. పారిస్ మాస్టర్స్‌లో భాగంగా శనివారం జరిగిన సెమీఫైనల్లో రెండు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని డేనియల్ మెద్వెదేవ్‌ను 2-6, 6-3, 7-6 (5) తేడాతో ఓడించాడు. అంతకు ముందు జరిగిన పారిస్ మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో బెన్ షెల్టన్‌పై సునాయాస విజయంతో జానిక్ సిన్నర్ ప్రపంచ నంబర్ వన్ ర్యాంకింగ్‌ను తిరిగి పొందడానికి ఒక అడుగు దగ్గరగా వేశాడు. ప్రస్తుత ఛాంపియన్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో ఘర్షణకు సిద్ధమయ్యాడు. ప్రత్యర్థి కార్లోస్ అల్కరాజ్ రెండవ రౌండ్‌లో కామెరాన్ నోరీ చేతిలో జరిగిన షాక్ ఓటమిని సద్వినియోగం చేసుకోవాలని చూస్తున్న సిన్నర్, ఇండోర్ హార్డ్ కోర్టులలో తన విజయ పరంపరను వరుసగా 24 మ్యాచ్‌లకు విస్తరించాడు. లా డిఫెన్స్ అరీనాలో టైటిల్ గెలుచుకోవడం ద్వారా సిన్నర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న అల్కరాజ్‌ను అధిగమించేందుకు పట్టుదలతో ఉన్నాడు.

### రెండో టి20లో

## పాకిస్థాన్ గెలుపు

### దక్షిణాఫ్రికా 9 వికెట్ల తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** రెండో టీ20 ఇంటర్నేషనల్‌లో పాకిస్థాన్ దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించిన పాకిస్థాన్, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. శనివారం జరిగిన మూడవ మరియు చివరి మ్యాచ్‌కు ముందు ఆతిథ్య జట్టు 41 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని సాధించింది. బాబర్ అజామ్ 18 బంతుల్లో 11 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో



4,234 పరుగులు చేసి భారత రోహిత్ శర్మను అధిగమించి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఓపెనర్ సైమ్ అయూబ్ 38 బంతుల్లో 71 పరుగులు చేయగా, సీమర్ ఫహీమ్ అష్రఫ్ 423 వికెట్లు పడగొట్టాడు. టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంపిక పాకిస్తాన్, దక్షిణాఫ్రికా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చింది. దీంతో 19.2 ఓవర్లలో 110 పరుగులకు ఆలౌట్ అయింది. పాకిస్తాన్ వికెట్ వెలుపల అద్భుతమైన సీమ్‌ను కనుగొన్నందున దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్లలో ఆరుగురు బౌలింగ్‌లో ఉన్నారు. అయితే డెవాల్డ్ బ్రెవిస్ మాత్రమే 16 బంతుల్లో 25 పరుగులు చేసి ముఖ్యమైన ఇన్నింగ్స్‌ను నిర్వహించాడు.

ఫాస్ట్ బౌలర్ సల్మాన్ మీర్జా తన నాలుగు ఓవర్లలో 314 పరుగులు సాధించాడు. ఇదే సమయంలో దక్షిణాఫ్రికా వికెట్ నుండి అదే సహాయాన్ని పొందలేకపోయింది. దీనికి తగినట్లు సైమ్ చక్కటి ఆటతీరుతో పాకిస్తాన్ విజయం వైపు దూసుకుపోయింది. 23 బంతుల్లో 28 పరుగులు చేసిన సాహిబ్‌జాదా ఫర్హాన్ మాత్రమే కార్బిన్ బాష్ బౌలింగ్‌లో లెగ్ బిఫోర్ వికెట్‌గా వెనుదిరిగి ఔటయ్యాడు.

## రూ.5 తగ్గిన వాణిజ్య సిలిండర్‌ధర!

**ముంబయి, నవంబరు 1:** హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు చమురు మార్కెటింగ్ కంపెనీలు స్వల్ప ఊరట కల్పించాయి. 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను 5 రూపాయల మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి.



సవరించిన ఈ కొత్త ధరలు ఈనెల 1వ తేదీ నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ప్రతి నెల మొదటి తేదీన చమురు సంస్థలు గ్యాస్ సిలిండర్ల ధరలను సమీక్షిస్తుంటాయి. ఈ ప్రక్రియలో భాగంగా ఈరోజు వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించాయి. తాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.1,595.50 నుంచి రూ.1,590.50కి చేరింది. ఇతర ప్రధాన నగరాల్లో ధరలను పరిశీలిస్తే కోల్‌కతాలో రూ.1,694, ముంబైలో రూ.1,542, చెన్నైలో రూ.1,750గా ఉంది. ఇక మన హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ కొత్త ధర రూ.1,812.50గా నమోదైంది. ఇళ్లలో వంట కోసం ఉపయోగించే 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం దేశంలోని ప్రధాన నగరాల్లో డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.850 నుంచి రూ.960 మధ్య స్థిరంగా కొనసాగుతోంది.




### పదోనెలలోనూ రికార్డు స్థాయికి

## జిఎస్టీ వసూళ్లు!

### అక్టోబరులో 1.96 లక్షలకోట్ల రాబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో పండగ సీజన్ వేళ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో వసూలయ్యాయి. అక్టోబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 1.96 లక్షల కోట్ల ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇది 4.6 శాతం అధికమని శనివారం విడుదలైన అధికారిక గణాంకాలు వెల్లడించాయి.వరుసగా పదో నెలలో కూడా జీఎస్టీ వసూళ్లు రూ. 1.8 లక్షల కోట్ల మార్కును దాటడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్అక్టోబరు మధ్య కాలంలో జీఎస్టీ వసూళ్లు 9 శాతం పెరిగి రూ. 13.89 లక్షల కోట్లకు చేరాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఈ మొత్తం రూ. 12.74 లక్షల కోట్లుగా ఉంది. రీఫండ్‌లను మినహాయించిన తర్వాత, అక్టోబరులో నికర పన్ను వసూళ్లు రూ. 1.69 లక్షల కోట్లుగా నిలిచాయి. సెప్టెంబరు 22న చేపట్టిన రేట్ల హేతుబద్ధీకరణ తర్వాత పండగ సీజన్‌లో వినియోగదారుల నుంచి బలమైన డిమాండ్ కనిపించిందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు అందించడం వల్లే ఇది సాధ్యమైందని ప్రభుత్వం పేర్కొంది. ఈ ఏడాది వినియోగం 10 శాతానికి పైగా పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల అదనంగా రూ. 20 లక్షల కోట్ల మేర కొనుగోళ్లు జరగవచ్చని అంచనా వేస్తున్నారు. పండగ సీజన్‌లో బలమైన డిమాండ్, మెరుగైన పన్ను విధానం, పెరుగుతున్న వినియోగం, సమ్మతి వంటివి అధిక జీఎస్టీ వసూళ్లకు కారణం. వినియోగం, పన్ను చెల్లింపులు సరైన దిశలో పయనిస్తున్నాయనడానికి ఇది ఒక సానుకూల సూచిక అని కేపీఎంజీ ఇండియా భాగస్వామి అభిషేక్ జైన్ అన్నారు. మరోవైపు, ప్రత్యక్ష పన్నుల వసూళ్లలోనూ ఇదే తరహా వృద్ధి కనిపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు 12 నాటికి నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 6.33 శాతం పెరిగి రూ. 11.89 లక్షల కోట్లకు చేరాయి. కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ. 5.02 లక్షల కోట్లకు, వ్యక్తిగత పన్ను వసూళ్లు రూ. 6.56 లక్షల కోట్లకు పెరిగినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది.

## నవంబరులో రూ.70వేల కోట్ల ఐపిఒలు!

**ముంబయి, నవంబరు 1:** భారత స్టాక్ మార్కెట్‌లో ఐపీఓల సందడి పెరుగుతోంది. నవంబర్ నెలలోనూ పెద్ద పెద్ద కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. రూ.76వేల కోట్ల విలువైన ఐపీఓలు వస్తున్నట్లు అంచనా. టెక్నాలజీ, రెన్యూవబుల్స్, కన్స్యూమర్ గూడ్స్ సహా అనేక కీలక పెద్ద కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తుండటంతో ఇన్వెస్టర్లలో ఉత్సాహాన్ని నింపుతోంది. అలాగే సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఈ అక్టోబర్ నెలలో 5 శాతంపైగా పెరగడంతో ఇన్వెస్టర్లు మొగ్గు




చూపుతున్నారు. ఈ క్రమంలోనే దిగ్గజ కంపెనీలు తమ షేర్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. దేశంలోని అతిపెద్ద మ్యూచువల్ ఫండ్ కంపెనీగా ఉన్న ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ రూ.10వేల కోట్ల భారీ ఐపీవోకు సన్నద్ధమవుతోంది. నవంబర్ నెలలోనే ఈ ఐపీఓ వస్తోంది. ఈ కంపెనీలు ఐసీఐసీఐ బ్యాంకుకు 51 శాతం వాటా ఉండగా ప్రుడెన్షియల్ పిఎల్‌సీ సంస్థకు 49 శాతం వాటా ఉంది. ఈ కంపెనీకి ప్రస్తుతం 1.46 కోట్ల కస్టమర్లు ఉన్నారు. 80 శాతాపైగా రిటర్న్ ఆన్ ఈక్విటీ కలిగి ఉంది. ఈ ఐపీఓ క్యాష్ మేనేజ్మెంట్ రంగంలో అతి పెద్ద మైలురాయిగా భావిస్తున్నారు. ఫిన్‌టెక్ సంస్థ గ్రో నవంబర్ నెలలో రూ.6,000- రూ. 8300 కోట్ల పబ్లిక్ ఇష్యూకు వస్తోంది.ఈ కంపెనీ విలువ 7 నుంచి 9 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని అంచనా. ప్రస్తుతం ఈ కంపెనీ 5 కోట్లకు పైగా రిజిస్టర్డ్ యూజర్లు కలిగి ఉన్నారు. ఈ కంపెనీ రూ.1,819 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. పేమెంట్ సొల్యూషన్ కంపెనీ పైన్ లాబ్స్ రూ.6,667 కోట్లు విలువైన పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఫ్రెష్ షేర్ల జారీతో పాటు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా పీక్ ఎక్స్వీ పార్ట్‌నర్స్, టెమాసెక్, మాస్టర్‌కార్డ్ వంటి ప్రమోటర్లు తమ షేర్లను విక్రయిస్తున్నారు. భారత ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ 'బోట్' నవంబర్‌లో ఐపీఓకు వస్తోంది. సెప్టెంబర్‌లోనే సెబీ అనుమతి పొందింది. కంపెనీకి ఆడియో మార్కెట్లో 33 శాతం, స్మార్ట్‌వాచ్ మార్కెట్లో 15 శాతం వాటా కలిగి ఉంది. రూ.1,200 కోట్లు విలువైన కొత్త షేర్లను జారీ చేస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ ద్వారానూ షేర్లు విక్రయిస్తోంది. ఎడ్ టెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా నవంబర్ నెలలో రూ.35,000-40,000 కోట్లు విలువైన పబ్లిక్ ఇష్యూకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కంపెనీకి 6.4 కోట్ల యాప్ డౌన్ లోడ్స్ ఉన్నాయి. 100కి పైగా నగరాల్లో ఆఫ్‌లైన్ సెంటర్లు నిర్వహిస్తోంది. గతేడాది రూ.2,886 కోట్ల ఆదాయం అందుకుంది. అలాగే రెండు రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థలు కలిపి రూ.8,200 కోట్ల వరకు పబ్లిక్ ఇష్యూలకు వస్తున్నాయి. వీటితో పాటుగా పార్క్ మెడి వరల్డ్, నెఫ్రోప్లస్, ఇన్నోవాటివ్యూ ఇండియా, వీడా క్లినికల్ రీసెర్చ్, కాసాగ్రాండ్ ప్రీమియర్ బిల్డర్ లిమిటెడ్ వంటి మధ్య స్థాయి కంపెనీలు సైతం ఐపీఓలకు వస్తున్నాయి.

### ఒక్కనెలలో 2070 కోట్ల

## యుపిఐ లావాదేవీలు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వినియోగం మరింతగా పెరుగుతోంది. అక్టోబర్ నెలలో యూపీఐ లావాదేవీలు మరోసారి సరికొత్త రికార్డు స్థాయికి చేరాయి. ఈ నెలలో మొత్తం 20.70 బిలియన్ (2070 కోట్లు) లావాదేవీలు జరిగాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐ) శనివారం ప్రకటించింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 25 శాతం వృద్ధి నమోదైంది. ఇక లావాదేవీల విలువ పరంగా చూస్తే, అక్టోబర్‌లో రూ.27.28 లక్షల కోట్లుగా నమోదైంది. ఇది గతేడాదితో పోలిస్తే 16 శాతం అధికం. సెప్టెంబర్ నెలలో నమోదైన రూ.24.90 లక్షల కోట్ల విలువ కంటే కూడాఇది ఎక్కువ కావడం గమనార్హం. ఎన్పీసీఐ డేటా ప్రకారం,అక్టోబర్‌లో రోజువారీ లావా దేవీల విలువ సగటున రూ.87,993 కోట్లుగా ఉంది. సెప్టెంబర్‌లో ఈ సంఖ్య రూ.82,991 కోట్లుగా ఉండేది. అలాగే, రోజువారీ లావాదేవీల సంఖ్య కూడా సెప్టెంబర్‌లోని 654 మిలియన్ల నుంచి అక్టోబర్‌లో 668 మిలియన్లకు పెరిగింది. యూపీఐతో పాటు ఇన్‌స్టంట్ మనీ ట్రాన్స్‌ఫర్ (ఐఎంటి) లావాదేవీలు కూడా అక్టోబర్‌లో రూ.6.42 లక్షల కోట్లకు పెరిగాయి. దేశ డిజిటల్ చెల్లింపుల రంగంలో యూపీఐ తన ఆధిపత్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ఈ వారం విడుదలైన 'వరల్డ్‌లైన్ ఇండియా డిజిటల్ పేమెంట్స్ రిపోర్ట్' ప్రకారం, 2025 ప్రథమార్థంలో (జనవరి-జూన్) యూపీఐ లావాదేవీలు 35 శాతం వృద్ధితో 106.36 బిలియన్లకు చేరుకున్నాయి. ఈ లావాదేవీల మొత్తం విలువ రూ.143.34 లక్షల కోట్లు. ఇది భారతీయుల దైనందిన జీవితంలో డిజిటల్ చెల్లింపులు ఎంతగా భాగమయ్యాయో స్పష్టం చేస్తోంది. ముఖ్యంగా వ్యక్తి నుంచి వ్యాపారికి (పి2బి) జరిగే లావాదేవీలు 37 శాతం పెరిగాయి. దేశవ్యాప్తంగా కిరాణా దుకాణాలు, చిన్న వ్యాపారాలు డిజిటల్ చెల్లింపులను ఎక్కువగా స్వీకరించడమే ఇందుకు ప్రధాన కారణమని నివేదిక పేర్కొంది. దీనినే "కిరాణా ఎఫెక్ట్"గా అభివర్ణించింది. అదేవిధంగా క్యూఆర్ కోడ్ ఆధారిత చెల్లింపుల నెట్‌వర్క్ కూడా 2025 జూన్ నాటికి 678 మిలియన్లకు చేరి, జనవరి 2024తో పోలిస్తే 111 శాతం వృద్ధిని నమోదు చేసింది.




వాణిజ్యం




### లేఆఫ్ భయాలతో అమెజాన్

## ఉద్యోగులకు నిద్రకరవు!

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ సుమారు 14,000 నుంచి 30,000 కార్పొరేట్ ఉద్యోగాలను తొలగించాలని యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. సీఈఓ ఆండీ జాస్సీ సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఆటోమేషన్‌ను ఎక్కువగా ఉపయోగించుకోవడంలో భాగంగా ఈ కోతలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈలేఆఫ్స్ వార్తల నేపథ్యంలో, ఓ ఉద్యోగి పడుతున్న మానసిక వేదనకు సంబంధించిన రెడిట్ పోస్ట్ సోషల్ మీడియాలో తీవ్రంగా వైరల్ అవుతోంది. ఉద్యోగం పోతుందనే భయంతో తన స్నేహితుడు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడని, నిరంతరం ఆందోళనతో జీవిస్తున్నాడని ఓ యూజర్ పంచుకున్న అనుభవం టెక్కీలలో నెలకొన్న అనిశ్చితికి అద్దం పడుతోంది. ఉద్యోగంలో ఎంతో నైపుణ్యం ఉన్న వ్యక్తిపై లేఆఫ్స్ ఆందోళన ఎలాంటి ప్రభావం చూపుతుంది?" అనే శీర్షికతో అనే రెడిట్ గ్రూప్‌లో ఈ పోస్ట్ పెట్టారు. "నా స్నేహితుడు అమెజాన్‌లో పనిచేస్తున్నాడు. అతను ఎంతో ప్రతిభావంతుడు. ఇతరులు కనీసం అర్థం చేసుకోలేని టెక్నికల్ సమస్యలను కూడా సులభంగా పరిష్కరించగలడు. కానీ, కంపెనీలో లేఆఫ్స్ వార్తలు మొదలైనప్పటి నుంచి నిత్యం భయంతో బతుకుతున్నాడు" అని ఆ యూజర్ రాశారు. తన స్నేహితుడి పరిస్థితిని వివరిస్తూ, "రాత్రిపూట సరిగ్గా నిద్రపోవడం లేదు. కేవలం రెండుమూడు గంటలు మాత్రమే పడుకుంటున్నాడు. గతంలో ఉద్యోగం కోల్పోయిన వారికి అర్ధరాత్రి లేదా తెల్లవారుజామున ఈమెయిల్స్ వచ్చాయని, అందుకే ఆ నోటిఫికేషన్ కోసం భయంతో మేల్కొని ఉంటున్నాడు. ఒక ఈమెయిల్ కోసం ఇంతగా భయపడటాన్ని ఊహించుకోండి. అతని ఫోనే అతనికి ఒక ఆందోళన కలిగించే వస్తువుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం పోతుందనే భయం, అసలు ఉద్యోగం పోకముందే మనిషిని మానసికంగా విచ్ఛిన్నం చేస్తుంది. కార్పొరేట్ కంపెనీలు దీని గురించి అస్సలు మాట్లాడవని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో, చాలా మంది నెటిజన్లు తాము కూడా ఇలాంటి అనుభవాలనే ఎదుర్కొన్నామని కామెంట్లు పెడుతున్నారు. ప్రతిభ ఉన్న వ్యక్తి భయపడాల్సిన అవసరం లేదని, సులభంగా మరో ఉద్యోగం సంపాదించగలడని సలహా ఇచ్చారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14